# భారత్ శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 291 | హైదరాబాద్ | బుధవారం 13-05-2026 | పేజీలు : 12 | వెల : 1.00




11లో

**కోర్టుకు హాజరు కావాలంటూ కవితకు నోటీసులు**

నీట్ పేపర్ లీకేజీ, రద్దు..

## కేంద్రంపై కేటీఆర్ తీవ్ర విమర్శలు

- విద్యార్థుల జీవితాలతో కేంద్రం చెలగాటమాడుతోందని ఆగ్రహం
- పరీక్ష రద్దు కేంద్రం వైఫల్యమన్న కేటీఆర్
- 2024లో కూడా ప్రశ్నాపత్రం లీకైందన్న కేటీఆర్ 11లో





మిషన్ మోడ్‌లో 11లో

# ధాన్యం సేకరించండి : సీఎం

- కొనుగోళ్ల విషయంలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు
- రైతులకు ఇబ్బంది కలగొద్దు
- కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో ప్రత్యక్షంగా పర్యవేక్షించాలి
- నిర్లక్ష్యం చేస్తే చర్యలకు వెనుకాడం
- కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశం

## పోక్సో కేసు

బండి భగీరథ్‌కు సిట్ నోటీసులు



- మైనర్ బాలికపై లైంగిక దాడి ఆరోపణల కేసు
- రేపు మధ్యాహ్నం విచారణకు హాజరు కావాలని నోటీసులు
- కేసును సీరియస్‌గా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం 11లో




11లో

పాక్‌కు చైనా సాయం..

## భారత్‌కు ముందే తెలుసు!

- పాకిస్థాన్‌కు క్షేత్రస్థాయిలో సాంకేతిక సాయం అందించినట్లు చైనా అంగీకారం
- చైనాకు చెందిన ఇంజినీర్ ఈ విషయాన్ని వెల్లడించినట్లు కథనాలు
- బాధ్యతాయుతంగా ఉన్నామని చెప్పే దేశాలు ఉగ్రవాద దేశాలకు అండగా నిలుస్తున్నాయని భారత్ చురక

నీట్ పరీక్ష లీక్ వ్యవహారం..

## రంగంలోకి దిగిన సీబీఐ




- లిఖితపూర్వక ఫిర్యాదు చేసిన కేంద్ర విద్యాశాఖ
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న సీబీఐ
- నేరపూరిత కుట్ర, మోసం సహా వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు 11లో

డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీకి


## స్పెషల్ డ్రైవ్: మంత్రి పొంగులేటి



- హైదరాబాద్‌లో ఇళ్ళ స్థలాలు ఉంటే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్న మంత్రి
- జూన్ 2న ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత పంపిణీ ప్రారంభిస్తామని వెల్లడి
- విధివిధానాలను ఈ నెల 21న ఖరారు చేస్తామన్న మంత్రి 11లో

రాయదుర్గంలో ప్రభుత్వ భూముల వేలం..

## ఎకరాకు కనీస ధర రూ.139 కోట్లు!



11లో

- రాయదుర్గం నాలెడ్జ్ సిటీలో 11.38 ఎకరాల ప్రభుత్వ భూముల వేలానికి నోటిఫికేషన్
- ఎకరాకు కనీస ధర రికార్డు స్థాయిలో రూ.139 కోట్లుగా నిర్ధారణ
- రెండు ప్లాట్లుగా విభజించి మే 28, జూన్ 1 తేదీల్లో ఈవేలం నిర్వహణ
- గతంలో ఇదే ప్రాంతంలో గరిష్ఠంగా రూ.177 కోట్లు పలికిన ఎకరా భూమి

## ప్రారంభమైన 'ఔషధి ఎక్స్‌ప్రెస్'..

## దేశంలోనే తొలి ఫార్మసీ రైలు!

- ఔషధి ఎక్స్‌ప్రెస్ పేరుతో దేశంలోనే తొలి ఫార్మసీ రైలు ప్రారంభం
- హైదరాబాద్ నుంచి ముంబై పోర్టుకు ఔషధాల సురక్షిత రవాణా 11లో
- అత్యాధునిక కోల్డ్ స్టోరేజీతో మందుల నాణ్యతకు పూర్తి భరోసా
- తెలంగాణ ఫార్మా రంగానికి ఇదొక లైఫ్ లైన్ అని తెలిపిన కిషన్ రెడ్డి



భారతశక్తి

# బంగారం కొనొద్దని ప్రధాని మోదీ ఎందుకు...

దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉంది.. మనం దేశభక్తిని నిరూపించుకోవాల్సిన సమయం వచ్చింది.. అయితే అందుకోసం పెద్దపెద్ద త్యాగాలు చేయాల్సిన పని లేదు.. కానీ మన రోజువారీ పనుల్లో కొన్ని మార్పులు చేసుకుంటే సరిపోతుందని సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన బిజెపి బహిరంగ సభలో ప్రధాని మోదీ అన్నారు. దేశ ప్రయోజనాల దృష్ట్యా మళ్లీ కోవిడ్ కాలం నాటి పని సంస్కృతిని ప్రజలందరూ అలవాటు చేసుకోవాలని సూచించారు. భారతదేశంలో బంగారం కేవలం ఒక లోహం మాత్రమే కాదు.. దీనిని సంప్రదాయానికి, సంపదకు, సామాజిక హోదాకు చిహ్నంగా భావిస్తారు. ముఖ్యంగా వివాహాలు, దీపావళి, అక్షయ తృతీయ వంటి పండుగల సమయాల్లో బంగారం కొనుగోళ్లు గరిష్ట స్థాయికి చేరుకుంటాయి. కొన్ని గణాంకాల ప్రకారం.. భారతీయులు ఏటా సగటున 700 నుండి 800 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేస్తున్నారని తెలుపుతున్నాయి. ప్రపంచంలోనే అత్యధికంగా బంగారాన్ని వినియోగించే దేశాల్లో భారత్ ఒకటిగా నిలవడానికి ఇక్కడి ప్రజలకు ఈ పసిడిపై ఉన్న మక్కువనే ప్రధాన కారణం. అయితే ఇటీవల మోదీ బంగారం ఎక్కువగా కొనుగోలు చేయొద్దని ప్రకటన చేశారు. అలా ఎందుకు చేయాల్సి వచ్చిందిదేశంలో బంగారానికి భారీ డిమాండ్ ఉంది. కానీ ఇందుకు విరుద్ధంగా మన దేశీయ ఉత్పత్తి అత్యంత స్వల్పంగా ఉంది. ఏటా కేవలం 1 నుండి 2 టన్నుల బంగారం మాత్రమే మన గనుల నుండి లభిస్తోంది. దీనివల్ల దాదాపు 90 శాతం కంటే ఎక్కువ డిమాండ్‌ను విదేశీ దిగుమతుల ద్వారానే తీర్చుకోవాల్సి వస్తోంది. ముడిచమురు తర్వాత భారత్ అత్యధికంగా విదేశీ మారక ద్రవ్యాన్ని ఖర్చు చేస్తున్నది బంగారం దిగుమతుల కోసమే. దీనివల్ల దేశ కరెంట్ అకౌంట్ లోటు పెరిగి, రూపాయి విలువపై, విదేశీ మారక నిల్వలపై తీవ్ర ఒత్తిడి పడుతోంది. ఆర్థిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని బంగారం కొనుగోళ్లను తగ్గించుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల తెలంగాణలో పర్యటించినప్పుడు తెలిపారు. కనీసం ఏడాది పాటు కొత్త బంగారం కొనకుండా ఉండటం వల్ల దేశం నుంచి బయటకు వెళ్లే విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేయవచ్చని, ఆ నిధులను దేశాభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు ఉపయోగించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. పసిడిపై పెట్టుబడి పెట్టడం వల్ల అది వ్యక్తిగతంగా లాభదాయకంగా అనిపించినప్పటికీ, దేశ ఆర్థిక వ్యవస్థ పరంగా అది 'డెడ్ ఇన్వెస్ట్‌మెంట్' గానే మిగిలిపోతుందనేది నిపుణుల వాదన. బంగారం కొనుగోళ్లను తగ్గించడానికి ప్రభుత్వం 'సావరిన్ గోల్డ్ బాండ్' పథకాన్ని ప్రవేశపెట్టింది. భౌతికంగా బంగారాన్ని కొని లాకర్లలో దాచుకోవడం కంటే, బాండ్ల రూపంలో పెట్టుబడి పెట్టడం వల్ల విదేశీ దిగుమతుల భారం తగ్గుతుంది. దీనివల్ల వినియోగదారులకు భద్రతతో పాటు అదనపు వడ్డీ కూడా లభిస్తుంది. ప్రజలు తమ పెట్టుబడి దృక్పథాన్ని మార్చుకుని, భౌతిక బంగారం నుంచి డిజిటల్ , బాండ్ల వైపు మళ్ళినప్పుడే దేశ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుంది అని ఆర్థిక నిపుణులు అంటున్నరు. స్టాక్ మార్కెట్‌లో బ్లడ్ బాత్ చూడగానే అర్థమైంది అందరికి. మోదీ ఇచ్చింది స్టేట్‌మెంట్ కాదు అదొక వార్నింగ్ సిగ్నల్ అని. పొలిటికల్‌గా, ఒక పొలిటీషియన్‌గా నరేంద్ర మోదీ ఎంత అగ్రెసివ్‌గానైనా మాట్లాడొచ్చు. కాని, దేశ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన మ్యాటర్ అయితే మాత్రం.. ప్రతి అక్షరాన్ని, ప్రతి పొల్లును కొలతకొలిచినట్టు మరీ మాట్లాడతారు. అంతా సుభిక్షం, అంతా ప్రశాంతం అనాల్సిన మూమెంట్‌లో... 'జాగ్రత్తగా ఉండండి' అని అన్నారంటే, కచ్చితంగా 'దేశం క్లిష్ట పరిస్థితి'లో ఉందనే అర్థం. భయపెట్టాలని కాదు గానీ.. దేశ ప్రజలను ముందస్తుగా ప్రిపేర్ చేస్తున్నట్టు కనిపిస్తోంది ఆ మాటల్లో. సేవింగ్స్ మొత్తం ఖర్చైపోవచ్చు. ఏదైనా జరగొచ్చు. మోదీ మాటలను డీకోడ్ చేస్తే వచ్చే అర్థం ఇదే. భారతదేశం ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బంగారు వినియోగదారు. ఏటా సగటున 700 నుండి 900 టన్నుల బంగారాన్ని మనం దిగుమతి చేసుకుంటున్నాం. ఇక్కడే అసలు సమస్య మొదలవుతోంది. మనం దిగుమతి చేసుకునే ప్రతి గ్రాము బంగారానికి అమెరికన్ డాలర్లలో చెల్లించాల్సి ఉంటుంది. సాధారణంగా ఏటా 35-45 బిలియన్ డాలర్లు బంగారం దిగుమతులకే ఖర్చవుతాయి. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధర ట్రాయ్ ఔన్సుకు 3,000 డాలర్లు దాటడంతో ఈ బిల్లు తడిసి మోపెడవుతోంది. ఒకవైపు పసిడి ధరలు భగ్గుమంటుంటే, మరోవైపు మధ్యప్రాచ్యంలో యుద్ధ మేఘాల వల్ల ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 126 డాలర్లకు చేరుకున్నాయి. దేశం నడవాలంటే చమురు తప్పనిసరి. మనం మన అవసరాల్లో 85శాతం దిగుమతి చేసుకుంటున్నాం. చమురుతో పోలిస్తే బంగారం కొనుగోలు అనేది ఒక ఆప్షన్ మాత్రమే.. ముఖ్యంగా పెళ్లిళ్ల కోసం కొనే బంగారాన్ని వాయిదా వేయడం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థకు భారీ ఊరట లభిస్తుంది. దేశం యొక్క ఆర్థిక స్కోర్‌కార్డ్‌నే కరెంట్ ఖాతా అంటారు. మనం ఎగుమతుల ద్వారా సంపాదించే దానికంటే, దిగుమతుల కోసం ఖర్చు చేసేది ఎక్కువైతే లోటు ఏర్పడుతుంది. ఈ లోటు పెరిగితే రూపాయి విలువ పడిపోయి, ఆర్థిక వ్యవస్థ అస్థిరంగా మారుతుంది. భారతదేశంలో ఏటా సుమారు 10-12 మిలియన్ల వివాహాలు జరుగుతాయి. అక్టోబర్ నుండి ఫిబ్రవరి వరకు ఉండే పెళ్లిళ్ల సీజన్‌లోనే దేశంలో అత్యధికంగా బంగారం అమ్ముడవుతుంది. "ఇది నిషేధం కాదు, కేవలం ఒక నైతిక విజ్ఞప్తి మాత్రమే. దేశం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పుడు పౌరులు స్వచ్ఛందంగా తమ కొనుగోళ్లను వాయిదా వేసుకుంటే, అది దేశ విదేశీ మారక నిల్వలను కాపాడుతుంది" అని ఆర్థిక విశ్లేషకుల అభిప్రాయపడుతున్నారు. క్లుప్తంగా చెప్పాలంటే, మళ్లీ లాక్‌డౌన్ పరిస్థితులు రాకుండా ఉండాలన్నా, రాబోయే ప్రపంచ ఆర్థిక సంక్షోభ పరిస్థితుల నుండి సామాన్యులను, దేశ ఆర్థిక వ్యవస్థను రక్షించడానికి, ప్రజల్లో క్రమశిక్షణ, పొదుపు అనే ముందస్తు జాగ్రత్తలను అలవాటు చేసేందుకుకే ఆయన ఈ వ్యాఖ్యలు చేసినట్టు తెలుస్తోంది

==================

# మురిగిపోతున్న కేంద్రనిధులు

విజయవాడ, మే 12,

కేంద్ర నిధులను సకాలంలో వినియోగించకపోవటంతో ఏపీ భారీగా నష్టపోయింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రాయోజిక పథకాల ద్వారా కేంద్రం ఏపీకీ రూ.15031 కోట్లు కేటాయించింది. అయితే ఇందులో కేవలం 9980 కోట్లు మాత్రమే వినియోగించుకున్నారు. సకాలంలో సక్రమంగా వినియోగించుకోకపోవటంతో రూ.5000 కోట్లకుపైగా నిధులు మురిగిపోయాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ శాఖలు కేంద్ర నిధులను సకాలంలో వినియోగించుకోవాలని ప్రభుత్వం అధికారులకు స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వ నిధులను సక్రమంగా వినియోగించుకోకపోవటంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భారీగా నష్టపోయింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్ర ప్రాయోజిక పథకాలు (సీఎస్ఎస్) కింద అందిన నిధులలో సక్రమంగా వినియోగించని కారణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రూ.5000 కోట్లకు పైగా కోల్పోయింది. ఈ నేపథ్యంలో కేంద్ర నిధులను సకాలంలో వినియోగించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ శాఖలు, జిల్లా యంత్రాంగాలను ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను సమర్థవంతంగా వినియోగించటంపై దృష్టి పెట్టాలని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ప్రిన్సిపల్ సెక్రటరీలను ఆదేశించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం 79 పథకాల కింద రాష్ట్రానికి రూ.15,031 కోట్లు కేటాయించింది. అయితే ఇందులో కేవలం రూ. 9980 కోట్లను మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం వినియోగించుకుంది. 2025 - 26 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం ఏపీకి రూ.15,031 కోట్లు కేటాయించిందన్న ఏపీ ఆర్థికశాఖ కార్యదర్శి రొనాల్డ్ రాస్.. ఇందులో రూ. 11,465 కోట్లు విడుదల చేసిందన్నారు. కేంద్రం చేసిన మొత్తం కేటాయింపులో దాదాపు 76 శాతానికి సమానంగా వెల్లడించారు. కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా నిధులు సకాలంలో విడుదలైనప్పటికీ, రాష్ట్రం కేవలం రూ. 9,980 కోట్లను మాత్రమే వినియోగించుకోగలిగిందని.. పలు పరిపాలనా, సాంకేతిక కారణాల వల్ల నిధుల గడువు ముగిసిందని వివరించారు. బడ్జెట్ అంచనాల్లో మార్పులు, నాలుగో త్రైమాసికంలో నిధులు విడుదల కాకపోవటం, కొన్ని శాఖలలో తక్కువగా నిధుల వినియోగం, కేంద్రానికి పంపించిన బిల్లుల తిరస్కరణ వంటి కారణాలతోనే నిధులు కోల్పోయినట్లు వెల్లడించారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉందని.. ఇలాంటి లోపాలు జరగకూడదని అధికారులను హెచ్చరించారు. అలాగే, ఖర్చులను నిశితంగా పర్యవేక్షించడం, బిల్లులను సకాలంలో సమర్పించడం తప్పనిసరని స్పష్టం చేశారు. ఇక నిధుల వినియోగంలో న్యాయ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖలు, ఉన్నత విద్య విభాగం ముందున్నాయి. జిల్లాల సంగతికి వస్తే అంబేద్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి జిల్లాలు 99 శాతం నిధుల వినియోగంతో అన్నింటి కంటే ముందున్నాయి. ఇక అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, ఏలూరు జిల్లాలు నిధుల వినియోగంలో వెనుకబడ్డాయి. పెండింగ్‌లో ఉన్న నిధులలో అధిక భాగం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, ప్రధాన మంత్రి పోషణ, అంగన్‌వాడీ సంబంధిత పథకాలకు చెందినవేనని ఏపీ ఆర్థికశాఖ కార్యదర్శి రొనాల్డ్ రాస్ తెలిపారు. మార్చి 2026 చివరి వారంలో సమర్పించిన రూ. 828 కోట్ల విలువైన బిల్లులు సాంకేతిక లోపాల కారణంగా, కేంద్ర మంత్రిత్వ శాఖలలో నిధుల కొరత వల్ల తిరస్కరించారని వివరించారు.

# విజయ్ టీమ్ లో ఎవరీ విష్ణురెడ్డి...

తిరుపతి, మే 12

తమిళనాడు రాజకీయాల్లో తెలుగు వ్యక్తుల గురించి ఇటీవల సోషల్ మీడియాలో విస్తృతంగా చర్చ జరుగుతోంది. తమిళనాడు సీఎం విజయ్ మంత్రివర్గంలో శివకాశి ఎమ్మెల్యే కీర్తనకు అవకాశం దక్కటంపై పెద్దఎత్తున చర్చ జరుగుతోంది. అలాగే ప్రమాణ స్వీకారానికి ముందు టీవీకే చీఫ్ విజయ్.. తమిళనాడు గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్‌ను కలిసిన ఫోటో కూడా సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అవుతోంది. ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలంటూ విజయ్ గవర్నర్‌ను కోరేందుకు వెళ్లిన సమయంలో పలువురు విజయ్ వెంట ఉన్నారు. ఈ క్రమంలోనే అందులో ఉన్న విష్ణు రెడ్డి అనే వ్యక్తి ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారారు. ఎవరీ విష్ణు రెడ్డి.. సోషల్ మీడియాలో ఈ వ్యక్తిపై ఇటీవల విపరీతంగా చర్చ జరుగుతోంది. ప్రభుత్వ ఏర్పాటు కోసం ఆహ్వానించాలంటూ టీవీకే అధినేత విజయ్.. గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్‌ను కలిసిన సమయంలో విష్ణు రెడ్డి అక్కడే ఉన్నారు. ఈ ఫోటో సోషల్ మీడియాలో వైరల్ కావటంతో.. ఎవరీ విష్ణు రెడ్డి అనే చర్చ మొదలైంది. ఈ క్రమంలోనే ఈయన ఏపీకి చెందినవారని.. ఏపీ మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డికి సమీప బంధువు అవుతారని.. బావమరిది అవుతారంటూ వార్తలు వస్తున్నాయి. టీవీకే అధినేత విజయ్‌కు అత్యంత నమ్మకస్తుడు, సన్నిహితుడిగా పేరొందిన విష్ణువర్ధన్ రెడ్డి గురించి తమిళ మీడియాతో పాటు తెలుగు మీడియాలోనూ చర్చ జరుగుతోంది. ఈయన పేరు ఎర్రదొడ్డి విష్ణువర్ధన్ రెడ్డి. గ్రానైట్ క్వారీల వ్యాపారం చేస్తుంటారు. ఈయన స్వస్థలం ఆంధ్రప్రదేశ్‌లోని అన్నమయ్య జిల్లా కలికిరి మండలం ఎర్రదొడ్డిపల్లె. పదిహేనేళ్లుగా గ్రానైట్ వ్యాపారం చేస్తున్న విష్ణు రెడ్డి.. చెన్నైలోనే స్థిరపడ్డారు. విష్ణువర్ధన్ రెడ్డి కుటుంబానికి పొలిటికల్ బ్యాక్ గ్రౌండ్ ఉంది. ఈయన తండ్రి రామనారాయణరెడ్డి వైఎస్ ఎంపీపీగా గతంలో పనిచేశారు. అద్దవారిపల్లె సర్పంచ్, మహల్ ఎంపీటీసీ, కలికిరి మండలానికి వైస్ ఎంపీపీగానూ వ్యవహరించారు. మరోవైపు విష్ణు రెడ్డి.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి సమీప బంధువు కావటం విశేషం. విష్ణు రెడ్డి తల్లి, రామనారాయణ రెడ్డి భార్య.. కలికిరి మాజీ ఎంపీపీగా పనిచేసిన నల్లారి ఆనంద రెడ్డికి సోదరి అవుతారు. అలాగే నల్లారి ఆనంద రెడ్డికి, కిరణ్ కుమార్ రెడ్డి కుటుంబానికి బంధుత్వం ఉంది. కిరణ్ కుమార్ రెడ్డి సోదరిని ఆ కుటుంబంలోని వారికే ఇచ్చి పెళ్లి చేశారు. దీంతో కిరణ్ కుమార్ రెడ్డికి విష్ణువర్ధన్ రెడ్డికి బంధుత్వం ఏర్పడింది. కిరణ్ కుమార్ రెడ్డికి విష్ణు రెడ్డి వరుసగా బావమరిది అవుతారు. మరోవైపు టీవీకే చీఫ్ విజయ్‌కు విష్ణు రెడ్డి అత్యంత సన్నిహితుడని సమాచారం. టీవీకేకు వ్యూహకర్త ఆయనేనని.. సోషల్ మీడియా నిర్వహణ, ఆర్థిక వ్యవహారాల్లోనూ విజయ్ పార్టీకి అండగా ఉన్నారని తమిళ మీడియాలో చర్చ జరుగుతోంది. విజయ్ సినిమాల పర్యవేక్షణలోనూ విష్ణు రెడ్డి పాత్ర ఉంటుందంటూ ప్రచారం జరుగుతోంది.

# పెరిగిన చికెన్, మటన్ ధరలు

కాకినాడ, మే 12,

మటన్ తో పోలిస్తే నాన్ వెజ్ ప్రియులు ఎక్కువగా చికెన్ ను తింటారు. డిమాండ్ కూడా ఎక్కువగానే ఉంటుంది. ఎందుకంటే.. ధరలు అందుబాటులో ఉంటాయన్న కారణంతో సామాన్యులు ఎక్కువగా చికెన్ ను కొనుగోలు చేసి తింటారు. అయితే.. ప్రస్తుత కాలంలో తెలుగు రాష్ట్రాల్లో చికెన్ ధరలు ఆకాశన్నంటుతున్నాయి. ఎండలు.. పెళ్లిళ్ల సీజన్.. సరఫరా తగ్గదల.. వెరసి చికెన్ ధరలు భారీగా పెరిగాయి. రోజురోజుకూ చికెన్, మటన్ ధరలు పెరుగుతుండటంతో సామాన్యులు కొనాలా వద్దా అన్న పరిస్థితి నెలకొంది. వారం రోజుల నుంచి పరిశీలిస్తే చికెన్ (కోడి మాంసం) ధరలు అమాంతం 80 రూపాయల వరకు పెరిగింది. గతవారం కేజీ చికెన్ రూ.260 వరకు ఉండగా.. ప్రస్తుతం కిలో చికెన్ ధర రూ.360 పలుకుతోంది.

తాజా చికెన్ రేట్ల ప్రకారం.. ఫామ్ రేట్ లైవ్ బర్డ్ (కోడి కిలో) 170 నుంచి 180 ఉంది. డ్రెస్డ్ చికెన్ రూ.320 -330 వరకు అమ్ముతున్నారు. స్కిన్ లెస్ రూ.350 నుంచి రూ.360 వరకు విక్రయిస్తున్నారు. గుడ్లు డజన్ రూ.72 నుంచి 75 వరకు విక్రయిస్తున్నారు. చికెన్ రేట్లు భారీగా పెరగడంతో మాంసం ప్రియులు కోడి మాంసం కొనాలంటే జంకుతున్నారు. ప్రస్తుతం ధరలు మరింత పెరగడంతోపాటు జూన్ నెలాఖరు వరకు ఇలానే ఉంటాయని వ్యాపారులు చెబుతున్నారు. వేసవి తీవ్రత కారణంగా కోళ్ల మరణాలు పెరగడం, ఫారాల్లో ఉత్పత్తి తగ్గడం వల్ల మార్కెట్‌లో సరఫరా తగ్గిందని వ్యాపారులు చెబుతున్నారు. మరోవైపు పెళ్లిళ్లు, ఫంక్షన్లు, హోటళ్ల నుంచి డిమాండ్ పెరగడంతో ధరలు ఒక్కసారిగా పెరిగాయని చెబుతున్నారు.


మటన్ రేట్లు..

ఇదిలా ఉంటే.. మటన్ రేట్లు సైతం భారీగా పెరిగాయి.. మార్కెట్లలో కేజీ మటన్ 1100లకి పెరగగా.. బోన్ లెస్ మటన్ రూ.1300 ల వరకు చేరింది.

అయితే.. మార్కెట్‌లలో మటన్, చికెన్ రేట్లు ప్రాంతానికోలా మారుతున్నప్పటికీ.. రాబోయే రోజుల్లో ధరలు మరింత పెరిగే అవకాశముందని వ్యాపార వర్గాలు అంచనా వేస్తున్నారు.

# పరుగులు పెడుతున్న అమరావతి

విజయవాడ, మే 12



అమరావతి రాజధాని నిర్మాణ పనులు చాలా వేగంగా జరుగుతున్నాయి. 2028 నాటికి తొలి దశ పనులు పూర్తి చేయాలన్న లక్ష్యంతో ఉంది ప్రభుత్వం. ఒక రూపం తీసుకువచ్చి ఎన్నికలకు వెళ్లాలన్నది ప్రభుత్వ ఆలోచనగా తెలుస్తోంది. ఓటమి వచ్చిన తర్వాత అమరావతి పునర్నిర్మాణంపై ఫుల్ ఫోకస్ పెట్టింది. అమరావతిని ప్రపంచ నగరాల్లో ఒకటిగా నిలపాలన్నది చంద్రబాబు ఆలోచన. ఆ వ్యూహానికి తగ్గట్టు పనులు జరుగుతున్నాయి. అయితే ఇప్పటివరకు రాష్ట్రస్థాయిలోనే అమరావతిపై చర్చ జరిగేది. కానీ ఇప్పుడు జాతీయ స్థాయిలో సైతం అమరావతిపై చర్చ జరుగుతోంది. దేశంలోని ప్రముఖ సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు, జర్నలిస్టులు ప్రత్యేక దృష్టి సారించారు. దీంతో జాతీయస్థాయిలో విస్తృత ప్రచారం జరుగుతోంది అమరావతి నిర్మాణంలో సాంకేతిక అంశాలను జోడిస్తోంది ప్రభుత్వం. ప్రధానంగా గ్రిడ్ తరహా డిజైన్, కృష్ణానది తీరాన అభివృద్ధి చెందుతున్న జోనల్ సిస్టం ఇప్పుడు ప్రచారంలోకి వస్తోంది. ప్రముఖ యూట్యూబర్ రాజన్ సింగ్ అమరావతి పనులపై రూపొందించిన వీడియో విపరీతంగా వైరల్ అవుతోంది. దేశ ప్రజలను ఆకర్షిస్తోంది. కేవలం సంక్షేమ పథకాలు కాదు.. శాశ్వతమైన మౌలిక సదుపాయాల కల్పన ప్రాధాన్యతను అమరావతి నిరూపిస్తోందని ఈ వీడియో చూసిన వారు అభిప్రాయపడుతున్నారు. ఒకవైపు ఏపీలో సంక్షేమ పథకాలు కొనసాగిస్తూనే.. సెల్ఫ్ ఫైనాన్స్ సిటీగా అమరావతిని రూపుదిద్దుతున్నారు. ఇప్పటికే ప్రతిష్టాత్మక యూనివర్సిటీలు, ప్రపంచ స్థాయి విద్యాసంస్థల క్యాంపస్లు అమరావతిలో నెలకొల్పుతున్నారు. ఇదే విషయాన్ని చెబుతున్నారు యూట్యూబర్లు, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు. ప్రస్తుతం ఎండలకు తీవ్రత అధికంగా ఉంది. అమరావతి చుట్టుపక్కల ప్రాంతాల్లో తీవ్ర స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. అయితే ఈ ఎండల్లో సైతం అమరావతి నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. మరోవైపు ఎండలను కూడా లెక్క చేయకుండా జాతీయస్థాయి ఇన్ఫ్లుయెన్సర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి.. అక్కడ జరుగుతున్న అద్భుతమైన మౌలిక వసతుల కల్పనను రికార్డ్ చేస్తున్నారు. అత్యాధునిక రవాణా సౌకర్యాలు, విశాలమైన రహదారులు, పక్కాగా విభజించిన నివాస, వాణిజ్య జోన్లను చూసి ఇండియాలోనే అద్భుత నగరం అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. రాబోయే తరాలకు ఒక ఆదర్శప్రాయమైన మోడల్ అవుతుందని ఎక్కువమంది కామెంట్స్ చేస్తున్నారు. జాతీయ మీడియాలో సైతం ప్రత్యేక కథనాలు వస్తున్నాయి. తద్వారా అమరావతిలో పెట్టుబడులు పెడుతున్న ప్రైవేటు సంస్థలు సైతం ఆనందం వ్యక్తం చేస్తున్నాయి.

# బాలుడిపై కుక్కల దాడి..తీవ్ర గాయాలు

హైదరాబాద్

-మీర్ పేట్ టీచర్స్ కాలనీలో దారుణం చోటు చేసుకుంది. వీధి బయట ఆడుకుంటున్న బాలుడిపై ఒక్కసారిగా 10 కుక్కలు దాడి చేశాయి. ఈ దాడిలో చిన్నారికి తీవ్ర గాయాలు అయ్యాయి పరిస్థితి విషమంగా ఉంది. సమ్మర్ హాలిడేస్ కోసం సిద్దిపేట నుండి తన పిన్ని ఇంటికి వచ్చిన అద్విక్ అనే చిన్నారిపై సుమారు 10 కుక్కలు ఒక్కసారిగా దాడి చేశాయి. రాత్రి 7:30 నుండి 8:00 గంటల మధ్య ఇంటి సెల్లార్ ప్రాంతంలో చిన్నారి అద్విక్ ఇంటి సెల్లార్లో ఆడుకుంటున్న సమయంలో ఈ దారుణం జరిగింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే బాబును చికిత్స నిమిత్తం కామినేని ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో బాబుకు అవసరమైన మందులు అందుబాటులో లేకపోవడంతో, అత్యవసరంగా నారాయణగూడ నుండి మందులను తెప్పించారు. ప్రస్తుతం బాబు ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు ఇంకా స్పష్టత ఇవ్వలేదు. వేసవి సెలవుల్లో సరదాగా గడుపుదామని వచ్చిన చిన్నారి ఇలా కుక్కల దాడికి గురవ్వడంతో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది.



# నిషేధిత బీటీ-3 పత్తి విత్తనాల అక్రమ రవాణా భగ్నం

## షామీర్‌పేట్‌లో 100 కిలోల విత్తనాల స్వాధీనం.. ఒకరు అరెస్ట్

మేడ్చల్ జిల్లా.. శామీర్ పేట...

నిషేధిత బీటీ-3 (బీజీ-ఎఎఎ హెచ్‌పీ వెరైటీ) పత్తి విత్తనాల అక్రమ రవాణా, విక్రయ యత్నాన్ని ఎస్వోటీ కంటోన్మెంట్ బృందం భగ్నం చేసింది. విశ్వసనీయ సమాచారం మేరకు వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి షామీర్‌పేట్ పోలీసుల సహకారంతో శనివారం సాయంత్రం ఓఆర్ఆర్ ఎగ్జిట్ నెం.7 సమీపంలో తనిఖీలు నిర్వహించగా, నిషేధిత విత్తనాలను విక్రయించేందుకు తీసుకెళ్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా చెబ్రోలు గ్రామానికి చెందిన దాసరి శ్రీనివాసరావు (58) వద్ద రెండు సంచుల్లో మొత్తం 100 కిలోల బీటీ-3 పత్తి విత్తనాలు లభ్యమయ్యాయి. ఒక్కో సంచిలో 50 కిలోల చొప్పున విత్తనాలు ఉన్నట్లు అధికారులు నిర్ధారించారు. విచారణలో భాగంగా నిందితుడు, తన సహచరుడు దాసరి సూరిబాబుతో కలిసి అన్నమయ్య జిల్లా మదనపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసరావు వద్ద తక్కువ ధరకే విత్తనాలు కొనుగోలు చేసి, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో రైతులు, ఎరువుల దుకాణాలకు అధిక ధరలకు విక్రయించాలని యత్నించినట్లు వెల్లడించినట్టు పోలీసులు తెలిపారు.

# వైద్యఆరోగ్యశాఖ ప్రక్షాళన...

## 51 మంది డిస్మిస్, 33 మందికి మెమోలు

విజయవాడ, మే 12,

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖలో పారదర్శకతకు పెద్దపీట వేస్తూ మంత్రి సత్యకుమార్ యాదవ్ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన వైద్య పరికరాల కొనుగోళ్లలో భారీగా అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు రావడంతో, వీటిపై సమగ్ర విచారణకు ఆయన ఆదేశించారు. ప్రజారోగ్యంతో ముడిపడి ఉన్న శాఖలో అక్రమాలకు తావులేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వైద్య పరికరాల సేకరణలో ఇకపై ఎటువంటి అవకతవకలకు ఆస్కారం ఉండకూడదని మంత్రి హెచ్చరించారు.

కొనుగోళ్ల ప్రక్రియలో సమగ్ర సంస్కరణలు తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. టెండర్ల దగ్గర నుండి డెలివరీ వరకు ప్రతి దశలోనూ పారదర్శకత ఉండాలని, దీని కోసం అత్యాధునిక విధానాలను అమలు చేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వ నిధులు దుర్వినియోగం కాకుండా చూడడమే లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. శాఖలోని క్షేత్రస్థాయి సిబ్బంది పడుతున్న ఇబ్బందులపై మంత్రి ప్రత్యేక శ్రద్ధ చూపారు. వైద్య సిబ్బందికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న సర్వీసు పరమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కార్యదర్శి సౌరభ్ గౌరవ్‌కు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఉద్యోగులు ఆందోళన చెందకుండా, వారి సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని, దీనివల్ల ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. త్వరలో చేపట్టబోయే సాధారణ బదిలీల ప్రక్రియపై మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. బదిలీలు ఎటువంటి పైరవీలకు తావులేకుండా, అత్యంత సజావుగా సాగాలని స్పష్టం చేశారు. అర్హత కలిగిన ప్రతి ఉద్యోగికి న్యాయం జరిగేలా బదిలీల షెడ్యూల్ రూపొందించాలని, ఈ ప్రక్రియలో ఎక్కడా చిన్నపాటి అవాంతరాలు కూడా ఎదురుకాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

సొంత వ్యాపకాలతో డ్యూటీలకు గైర్హాజరు

మరో వైపు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) పరిధిలోని ప్రభుత్వ వైద్య కళాశాలలు, బోధనాసుపత్రుల్లో పనిచేస్తున్న 51 మంది వైద్యులను విధుల నుంచి తొలగించినట్లు మంత్రి తెలిపారు. వీరిలో 8 మంది అసోసియేట్ ప్రొఫెసర్లు, 41 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ఇద్దరు ట్యూటర్లు ఉన్నారని పేర్కొన్నారు. ఏపీ సివిల్ సర్వీసెస్ కండక్ట్ రూల్స్ ప్రకారం ఏడాదికిపైగా విధులకు గైర్హాజరవుతున్న వారిని ఉద్యోగానికి రాజీనామా చేసినట్లుగా పరిగణించి చర్యలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉందని మంత్రి సత్యకుమార్ తెలిపారు. అయితే నేరుగా చర్యలు తీసుకోకుండా ముందుగా సంజాయిషీ నోటీసులు ఇచ్చి సమయం కూడా ఇచ్చామని వివరించారు. అయినప్పటికీ స్పందించకపోవడంతో చివరకు తొలగింపు చర్యలు తీసుకున్నామన్నారు. విధుల నుంచి తొలగించిన వారిలో కొందరు చాలా కాలంగా ఆస్పత్రులకు రాకపోవడం బయటపడింది. ఆంధ్ర వైద్య కళాశాలకు చెందిన ఓ అసోసియేట్ ప్రొఫెసర్ 2020 ఫిబ్రవరి నుంచి విధులకు హాజరుకావడం లేదని అధికారులు గుర్తించారు. మరికొందరు 2022 నుంచి కూడా విధులకు దూరంగా ఉన్నట్లు తేలింది. ట్యూటర్లలో ఒకరు ఏకంగా ఏడేళ్లుగా విధులకు రాకపోవడం సంచలనంగా మారింది. కడప, అనంతపురం, ఒంగోలు, తిరుపతి, విజయవాడ, కాకినాడ, విశాఖపట్నం, విజయనగరం, రాజమహేంద్రవరం, ఏలూరు, నెల్లూరు, మార్కాపురం ప్రభుత్వ వైద్య కళాశాలలకు చెందిన వైద్యులు ఈ జాబితాలో ఎక్కువగా ఉన్నారు. ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం.. కొందరు వైద్యులు సొంత వ్యాపకాలు, ప్రైవేట్ ప్రాక్టీసులు చూసుకుంటూ ప్రభుత్వ విధులకు దూరంగా ఉన్నట్లు గుర్తించారు. గత ప్రభుత్వ హయాంలో ఇలాంటి పరిస్థితులు ఎక్కువగా ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. రెగ్యులర్ నియామకాల ద్వారా ప్రభుత్వ సేవల్లో చేరినప్పటికీ.. కొందరు ఆస్పత్రులకు రాకుండా వేతనాలు పొందుతున్నారన్న ఫిర్యాదులు చాలా కాలంగా వస్తున్నాయి. దీనివల్ల బోధనాసుపత్రుల్లో వైద్య సేవలు దెబ్బతింటున్నాయని ప్రభుత్వం భావించింది. ప్రత్యేకంగా మెడికల్ కాలేజీల్లో అధ్యాపకుల కొరత కారణంగా విద్యార్థులు, రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నివేదికలు రావడంతో ప్రభుత్వం కఠిన చర్యలకు దిగింది. వైద్యులు విధులకు హాజరుకాకపోవడంపై మంత్రి సీరియస్ కావడంతో డీఎంఈ అధికారులు పూర్తి స్థాయి తనిఖీలు చేపట్టారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ వైద్య కళాశాలల నుంచి హాజరు వివరాలు తెప్పించారు. ఎవరు ఎంతకాలంగా విధులకు దూరంగా ఉన్నారు? ఎవరికి నోటీసులు ఇచ్చారు? ఎవరెవరు స్పందించారు? అనే అంశాలపై ప్రత్యేక జాబితా సిద్ధం చేశారు. తర్వాత నిబంధనల ప్రకారం తొలగింపు ప్రక్రియ చేపట్టారు. మరో ముగ్గురు ప్రొఫెసర్లపై కూడా చర్యలు ప్రస్తుతం తొలగించిన 51 మందిలో ప్రొఫెసర్లు లేరు. అయితే దీర్ఘకాలంగా విధులకు దూరంగా ఉన్న ముగ్గురు ప్రొఫెసర్లపై కూడా త్వరలో చర్యలు తీసుకునే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. మొత్తం ఐదుగురు ప్రొఫెసర్లు దీర్ఘకాలంగా గైర్హాజరైనట్లు గుర్తించగా.. నోటీసుల తర్వాత ఇద్దరు తిరిగి విధుల్లో చేరినట్లు సమాచారం. మిగిలిన ముగ్గురిపై చర్యలకు రంగం సిద్ధమవుతోందిఇంకా ఏడాది పూర్తి కాకపోయినా దీర్ఘకాలంగా విధులకు రాని మరో 33 మంది వైద్యులకు ఛార్జిమెమోలు జారీ చేశారు. వీరిలో ఇద్దరు అసోసియేట్ ప్రొఫెసర్లు, 31 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఉన్నారు. ఇప్పటికే 11 మంది వైద్యులు నోటీసుల తర్వాత తిరిగి విధుల్లో చేరినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన వారు కూడా వెంటనే హాజరుకాకపోతే.. ఏడాది గడువు దాటిన తర్వాత వారిపైనా ఉద్వాసన చర్యలు తప్పవని స్పష్టం చేస్తున్నారు. ''బాధ్యతారాహిత్యాన్ని ఉపేక్షించం'' విధుల నిర్వహణలో అలక్ష్యం, నిర్లక్ష్యం సహించబోమని మంత్రి సత్యకుమార్ యాదవ్ హెచ్చరించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేసే వైద్యులు ప్రజల ఆరోగ్యంతో ముడిపడి ఉంటారని.. ఇష్టానుసారంగా విధులకు దూరంగా ఉండటం తీవ్రమైన విషయం అని పేర్కొన్నారు. ''ప్రభుత్వ సేవలో ఉంటూ విధులకు హాజరుకాకపోవడం అనేది చిన్న విషయం కాదు. రోగులకు నష్టం జరిగితే దానికి బాధ్యత ఎవరు వహిస్తారు? బాధ్యతారాహిత్యాన్ని ప్రభుత్వం ఉపేక్షించే పరిస్థితి లేదు'' అని మంత్రి స్పష్టం చేశారు. ఒకవైపు గైర్హాజరు వైద్యులపై చర్యలు తీసుకుంటూనే.. మరోవైపు ఖాళీల భర్తీపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టింది. జీరో వేకెన్సీ పాలసీ కింద వెంటనే నియామకాలు చేపట్టే దిశగా చర్యలు తీసుకుంటోంది. బోధనాసుపత్రుల్లో వైద్యులు, అధ్యాపకుల కొరత లేకుండా చూడాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే పలు పోస్టుల భర్తీ ప్రక్రియ వేగవంతం చేసినట్లు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వ తాజా చర్యలతో బోధనాసుపత్రుల్లో డ్యూటీలకు గైర్హాజరు అయ్యే వైద్యుల్లో ఆందోళన మొదలైనట్లు తెలుస్తోంది. ఇకపై విధులకు దుమ్మా కొడితే కఠిన చర్యలు తప్పవన్న సంకేతాన్ని ప్రభుత్వం స్పష్టంగా ఇచ్చిందని వైద్య వర్గాలు భావిస్తున్నాయి.

## వ్యూహం మారిన కమలం...

# కేవలం విజయమే మంత్రం

న్యూఢిల్లీ, మే 12,

బీజేపీ ఎప్పటికప్పుడు తన వ్యూహాలను మార్చుకుంటోంది. గతంలో లాగా రాజకీయాలను చేయడం లేదు. మరీ ముఖ్యంగా మోదీ, అమిత్ షా ద్వయం వచ్చిన తర్వాత ఈ ట్రెండ్ పెరిగిపోయింది. గతంలో అత్యంత కీలకమైన ముఖ్యమంత్రి పీఠాన్ని కేవలం బీజేపీ నేపథ్యం వున్న వారికి మాత్రమే చాలా జాగ్రత్తగా ఇచ్చేవారు. కానీ.. ఇప్పుడు మాత్రం "కేవలం విజయ సూత్రం" పైనే ఆధారపడి, ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలకు కూడా సీఎం పీఠం ఇచ్చేస్తున్నారు. బెంగాల్ లో సువేందు అధికారి ప్రమాణ స్వీకారం ఈ తాజా వ్యూహానికి తాజా ఉదాహరణ. తృణమూల్ నుంచి వచ్చినా.. సువేందు బీజేపీ క్రియాశీలక నేతల్లో ఒగరుగా మారిపోయారు. ఇలా ఇతర పార్టీల నుంచి వచ్చి, బీజేపీలో సీఎంలు.

1. సువేందు అధికారి :

సువేందు అధికారి గతంలో తృణమూల్ లో కీలక నేత. మమతా బెనర్జీకి నమ్మిన బంటు. కానీ.. 2002 లో ఆ పార్టీకి గుడ్ బై చెప్పేసి, బీజేపీలో చేరిపోయారు. ఇప్పుడు.. ఏకంగా బెంగాల్ లో బీజేపీ మొదటి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసి చరిత్ర సృష్టించారు.

2. హిమంత బిస్వ శర్మ:

ఈ నేత కూడా గతంలో కాంగ్రెస్ లో వుండేవారు. అసోం కాంగ్రెస్ లో అత్యంత కీలక నేతగా వుండేవారు. కానీ.. రాహుల్ గాంధీతో వచ్చిన పొరపొచ్చాల కారణంగా 2015 లో పార్టీని వీడి, బీజేపీలో చేరిపోయారు. ఆ తర్వాత ఈశాన్య రాష్ట్రాల బీజేపీ వ్యవహారాల్లో అత్యంత కీలక నేతగా మారిపోయారు. బీజేపీ కూడా ఈయన తెలివి తేటలను గ్రహించి, ముఖ్యమంత్రిగా చేసింది.

3. పేమా ఖాండు :

అరుణాచల్ ప్రదేశ్ లో అత్యంత కీలక నేత. 2016 వరకూ కాంగ్రెస్ లో వుండేవారు. కానీ.. ఆ తర్వాత 43 మంది ఎమ్మెల్యేలతో కలిసి ఖఖం పార్టీలో చేరారు. రెండు నెలల తర్వాత, ఆయన ఖఖం నుండి కూడా విడిపోయి, 32 మంది ఎమ్మెల్యేలతో సహా :ఏఖలో చేరారు.ఆ తర్వాత బీజేపీ నుంచి సీఎం అయ్యారు.

4. బీరెన్ సింగ్ :

మణిపూర్ లో ఈయన ఒకప్పుడు కాంగ్రెస్ సర్కార్ లో మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత 2016 లో బీజేపీలో చేరారు. 2017 లో మణిపూర్ లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సమయంలో ఆయననే బీజేపీ ముఖ్యమంత్రిగా చేసింది.

5. మాణిక్ షాహ :

ఈయన త్రిపురలో కీలక నేత. కాంగ్రెస్ లో కీలకంగా వుండేవారు. 2016 లో కాంగ్రెస్ కి గుడ్ బై చెప్పేసి, బీజేపీలో చేరిపోయారు. 2020 నుంచి 2022 వరకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షునిగా పనిచేశారు. ఆ తర్వాత 2022 లో బీజేపీ ఈయనను ముఖ్యమంత్రిగా చేసింది.

6. సామ్రాట్ చౌదరి :

సామ్రాట్ చౌదరి ఆర్జేడీ, జేడీయూలో కీలక నేతగా వుండేవారు. నితీశ్ కి, లాలూకి అత్యంత సన్నిహితుడు. అయితే 2017 లో బీజేపీలో చేరిపోయారు. తాజాగా బీజేపీ ఆయన్ను బిహార్ ముఖ్యమంత్రిని చేసింది.

# మత కల్లోలాల వ్యూహం

న్యూఢిల్లీ, మే 12,

దేశవ్యాప్తంగా ఒకే రకమైన చిత్రం కనిపిస్తోంది.. ఉత్తరప్రదేశ్‌లోని హాపూర్ నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని కడప వరకు, మత కల్లోలాల వెనుక దాగి ఉంది ఒక వ్యూహాత్మక రాజకీయం. ఇది కేవలం సంఘటనల పాట కాదు, దేశ సమగ్రతపై చేయబడే దాడి. ఉత్తరప్రదేశ్‌లోని హాపూర్‌లో రాణాప్రతాప్ జయంతి సందర్భంగా అల్లర్లు, ఆంధ్రప్రదేశ్‌లో టిప్పు సుల్తాన్ జయంతి పేరుతో పార్టీల పోటీ పడుతున్నాయి. కశ్మీర్, మణిపూర్‌లలో అల్లర్లు పెద్ద ప్రాధాన్యత పొందకపోవడం వల్ల, రాజకీయ నేతలు ఇప్పుడు ఉత్తర, దక్షిణ భారతదేశంలోని ప్రాంతాలపై దృష్టి సారించారు. ఉద్రిక్తతలను పెంచేందుకు కొందరు ప్రయత్నాలు చేస్తున్నారు, మరియు ఒక వర్గం ఈ ప్రయత్నాలకు మద్దతు ఇస్తోంది. హాపూర్‌లో ధౌలానా ఏరియాలో రాణాప్రతాప్ జయంతి ర్యాలీని భగ్నం చేయడానికి ప్రయత్నం జరిగింది. అక్బర్ సైనికాధికారితో యుద్ధం చేసిన రాణాప్రతాప్ జయంతిని కొందరు వ్యతిరేకించారు. యోగి ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవడం గమనించదగినది ? రాళ్లు రువ్వినవారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో చిత్రం మరింత స్పష్టంగా కనిపిస్తోంది. వైసీపీ, టీడీపీ టిప్పు సుల్తాన్ జయంతి విషయమై పోటీ పడుతున్నాయి. ప్రొద్దుటూరులో వైసీపీ ఎమ్మెల్యే టిప్పు సుల్తాన్ సర్కిల్ ఏర్పాటు చేశాడు, కడపలో గత వైసీపీ మేయర్ టిప్పు సుల్తాన్ విగ్రహం ఏర్పాటుకు తీర్మానం చేశారు. చంద్రబాబు ఎన్నికల సమయంలో విగ్రహం ఏర్పాటు చేయిస్తానని వాగ్దానం చేశారు. అల్మాస్‌గూడ ఏరియాకు టిప్పు సర్కిల్ అని పేరుపెట్టడానికి ప్రయత్నించినప్పుడు, హిందువులు దానిని హనుమాన్ సర్కిల్‌గా మార్చారు. దీంతో ముస్లింలు రోడ్లపైకి వచ్చి దాడి చేశారు, పోలీసులు గాయపడ్డారు, లాఠీచార్జి జరిగింది. జిల్లా యంత్రాంగం రాష్ట్ర ప్రభుత్వానికి అనుకూలంగా నిర్ణయం తీసుకుంది, శాంతి కమిటీ మీటింగ్‌లో గొడవ ఆపే ప్రయత్నం చేశారు, కానీ సమస్య పరిష్కరించలేదు. గుంటూరులో మహ్మద్ జిన్నా టవర్ విషంలో గొడవ జరిగింది. హిందువులు ఆగ్రహించడంతో టవర్‌కు జాతీయ జెండా రంగులు వేశారు. జాతీయ జెండా ఎగురవేయడం మొదలైంది. హిందువులు తలుచుకుంటే ఇలా మార్పు వస్తుంది. ఇది కేవలం మాట కాదు, నిజం. కానీ ప్రశ్న ఎక్కువ ముఖ్యమైనది: హిందువుల్లో పెరుగుతున్న అసంతృప్తి, కోపాన్ని రాజకీయ నేతలు గుర్తించకపోతే ఇబ్బందులు తప్పవు. టీడీపీ, వైసీపీ బెంగాల్ అస్సాంల నుంచి గుణపాఠం నేర్చుకోవాలి. ఈ రాష్ట్రాల్లో మత కల్లోలాల ఫలితాలు ఏమిటో చరిత్ర చెబుతోంది. మత రాజకీయాల్లో లాభం లేదు, కేవలం దేశ విభజనే ఉంది. మత కల్లోలాల వెనుక ఉన్నది కేవలం ముస్లిం ఓట్ల కోసం రాజకీయం మాత్రమే. ఇది నైతికంగా తప్పు, దేశసమగ్రతకు హానికరం. హిందువుల అసంతప్తిని గుర్తించి, బాధ్యతాయుతమైన రాజకీయాలు చేయాలి. జాతీయత్వం ముఖ్యం, మతం కాదు.

## కేరళలో కొనసాగుతున్న గందరగోళం

తిరువనంతపురం, మే 12

ఇటీవల ఎన్నికలు జరిగిన పశ్చిమ్ బెంగాల్, తమిళనాడు, కేరళలో ప్రభుత్వాలు మారగా. అసోం, పుదుచ్చేరిలో అధికారంలో ఉన్న పార్టీలు విజయం సాధించాయి. అయితే, పదేళ్ల తర్వాత కేరళలో కాంగ్రెస్ కూటమి మళ్లీ అధికారంలోకి వచ్చింది. కానీ, అక్కడ సీఎం అభ్యర్థి ఎవరు? అనేది మాత్రం ఎటూ తేల్చుకోలేని పరిస్థితి నెలకుంది. సీఎం పదవి కోసం ముగ్గురు నాయకులు పోటీ పడుతున్నారు. వీరిలో ఎవరివైపు కాంగ్రెస్ హైకమాండ్ మొగ్గుచూపుతుందనేది ఆసక్తికరంగా మారింది. కేరళం ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకత్వంలోని యూడీఎఫ్ కూటమి ఘన విజయం సాధించినా.. ముఖ్యమంత్రి ఎంపిక విషయంలో హస్తం పార్టీ మల్లగుల్లాలు పడుతోంది. కేరళంతో పాటు ఎన్నికలు జరిగిన పశ్చిమ్ బెంగాల్, తమిళనాడులో ప్రభుత్వాలు కొలువుదీరగా.. అసోం, పుదుచ్చేరిలో ప్రస్తుతం సీఎంలే కొనసాగనున్నారు. కానీ, కేరళం విషయంలో కాంగ్రెస్ తమ సీఎం ఎవరు? అనేది ఇంకా నిర్ణయం తీసుకోలేదు. సీఎం పదవి రేసులో వీడీ సతీషన్ , కేసీ వేణుగోపాల్, రమేష్ చెన్నితాల పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. అయితే, సీఎం పదవి ఆశిస్తున్న సతీషన్.. తాను మరో పదవిని స్వీకరించడానికి సిద్ధంగా లేనని స్పష్టంగా చెప్పినట్టు ఆయన సన్నిహిత వర్గాలు తెలిపాయి. అంతేకాదు, అధిష్ఠానం మనసులోనూ ఆయనకు సీఎం పదవి ఇవ్వాలనే ఆలోచన లేన్నట్టు తెలుస్తోంది. వారంగా కొనసాగుతున్న ఈ ప్రతిష్టంభన 2023 నాటి కర్ణాటక పంచాయతీని గుర్తుకుతెస్తోంది. ముఖ్యమంత్రి పదవి కోసం సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌ల మధ్య అప్పట్లో యుద్ధమే నడిచింది. రాహుల్ గాంధీతో పాటు కేసీ వేణుగోపాల్ నేతృత్వంలోని ఏర్పడే ప్రభుత్వంలో సతీసన్‌కు కీలక బాధ్యతలు అప్పగించాలనే కాంగ్రెస్ కేంద్ర నాయకత్వం భావిస్తున్నట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అలాగే, రమేష్ చెన్నితాలను శాసనసభ స్పీకర్‌గా నియమించే అవకాశం ఉంది. అయితే, ప్రజలతో పాటు యూడీఎఫ్ భాగస్వామ్య పక్షమైన ఐయూఎంఎల్ మద్దతు ఉన్న సతీషన్ ఆ పాత్రను అంగీకరించడానికి సిద్ధంగా లేరు. ఇది కాంగ్రెస్‌ను ఇరకాటంలో పడేసింది. శాసనసభ పక్షంలోని మెజారిటీ అభిప్రాయాన్ని తోసిపుచ్చడం, అలాగే మిత్రపక్షాల అభిప్రాయాలను విస్మరించడం కూడా తేలిక కాదు. ఈ ప్రతిష్టంభనకు పరిష్కారం కోసం కేరళ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్లతో రాహుల్ గాంధీ మంగళవారం ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశారని వర్గాలు తెలిపాయి.


దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
ద.మ రైల్వేలోని టెండరు ప్రకటన వివరాలను మా వెబ్‌సైట్
website : www.scr.indianrailways.gov.in

**Open e-Tender Notice No. DRM/Works/BZA/20/2026 Dt.: 11.05.2026**

PUB/220

భారత రాష్ట్రపతి తరపున, కింద సంతకం చేసిన నేను, ప్రతి పనికి ఎదురుగా పేర్కొన్న తేదీ మరియు 15-00 గంటల వరకు చేయవలసిన క్రింది పనుల కోసం ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నాను.

1. టెండర్ నెం: E-ZONE-S1-NLR-2026 పని పేరు: వార్షిక జోనల్ ఒప్పందం : ADEN/NLR అధికార పరిధిలో, 1.7.2026 నుండి 30.6.2027 వరకు శ్రీవెంకటేశ్వరపాలెం (కలిపి) నుండి గూడూరు (కలిపి) వరకు మరియు KAPT రన్నింగ్ రూమ్ యొక్క మరమ్మతులు మరియు నిర్వహణ పనులు. పూర్తి చేయవలసిన కాలపరిమితి: 12 (పన్నెండు నెలలు) టెండర్ విలువ (రూ): 1,26,29,340/- E.M.D. (రూ): 2,52,600/- చివరి తేదీ : 28/05/2026

2. టెండర్ నెం: E-ZONE-S2-OGL-2026 పని పేరు: వార్షిక జోనల్ ఒప్పందం : ADEN/OGL అధికార పరిధిలో 1.7.2026 నుండి 30.6.2027 వరకు కావలి (కలిపి) నుండి చిన్నగంజం (కలిపి) వరకు మరమ్మతులు మరియు నిర్వహణ పనులు. పూర్తి చేయవలసిన కాలపరిమితి: 12 (పన్నెండు నెలలు) టెండర్ విలువ (రూ): 72,89,484/- E.M.D. (రూ): 1,45,800/- చివరి తేదీ: 28/05/2026

3. టెండర్ నెం: E-జోన్-తూర్పు-10-2026 పని పేరు: SW-I) "వార్షిక జోనల్ కాంట్రాక్ట్ - కృష్ణ బ్రిడ్జ్ నుండి (అనగా,) వెస్ట్ లైన్ కోసం కి.మీ.425/27-A మరియు ఈస్ట్ లైన్ కోసం కి.మీ.425/27-A నుండి విశాఖపట్నం వైపు స్లో & ఫాస్ట్ లైన్ల కోసం కి.మీ.431/6&7 వరకు మరియు సికింద్రాబాద్ వైపు కి.మీ.569/0-1 వరకు రైల్వే ట్రాక్ యార్డ్ వెంబడి, ట్రాక్ వెంబడి ఉన్న అన్ని సర్వీస్ భవనాలు, సిబ్బంది క్వార్టర్లు మరియు రాయనపాడుతో సహా, వెస్ట్ బుకింగ్ ఆఫీస్, సూపర్‌వైజర్లు మరియు ఆఫీసర్ల విశ్రాంతి గృహాలు, RRI క్యాబిన్, యార్డ్‌లోని అన్ని క్యాబిన్‌లు మరియు గూడ్స్ షెడ్, మినరల్ సైడింగ్ మరియు మినరల్ సైడింగ్ నుండి ELS కు దారితీసే రోడ్డు మరియు ADEN/BZA అధికార పరిధిలో కి.మీ.569/0-1 వరకు ఉన్న అన్ని ట్రాక్ పనులు 01.07.2026 నుండి 30.6.2027 కాలానికి. SW-II) వార్షిక జోనల్ కాంట్రాక్ట్ - 01.07.2026 నుండి 30.06.2027 కాలానికి, ADEN/Buildings/BZA మరియు ADEN/BZA ఉప-విభాగాలలో, SSE/Works/WA/BZA సెక్షన్ క్రింద ఉన్న అన్ని స్టాఫ్ క్వార్టర్లు, సర్వీస్ భవనాలతో పాటు రాయనపాడు మరియు కొండపల్లి స్టేషన్ల వద్ద ఉన్న స్టాఫ్ క్వార్టర్లు మరియు సర్వీస్ భవనాల నీటి సరఫరా వ్యవస్థ మరమ్మతులు మరియు నిర్వహణ. పూర్తి చేయవలసిన కాలం: 12 (పన్నెండు నెలలు) టెండర్ విలువ (రూ): 1,64,78,436/- అంచనా వేయబడిన సగటు మొత్తం (రూ): 3,29,600/- చివరి తేదీ: 29/05/2026

4. టెండర్ నెం: E-జోన్-తూర్పు-12-2026 పని పేరు: వార్షిక జోనల్ కాంట్రాక్ట్ - 1.7.2025 నుండి 30.6.2026 వరకు ADEN/BVRM అధికార పరిధిలో మచిలీపట్నం, నిడదవోలు (ప్రత్యేకంగా) నుండి నరసపూర్ మరియు భీమవరం టౌన్ నుండి గుడివాడకు రామవరప్పాడు (కలిపి). పూర్తి చేసిన కాలం: 12 (పన్నెండు నెలలు) టెండర్ విలువ (రూ): 1,21,73,781/- E.M.D. (రూ): 2,43,500/- ముగింపు తేదీ : 29/05/2026

5. టెండర్ నెం: ఇ-జోన్-తూర్పు-09-2026 పని పేరు: వార్షిక జోనల్ కాంట్రాక్ట్ - ADEN/ Bldgs/ BZA అధికార పరిధిలోని SSE/Works/G.Pet/ BZA/BZA & SSE/Works/STPM సెక్షన్లలో సత్యనారాయణపురం రైల్వే కాలనీ, గవర్నర్‌పేట్ రైల్వే కాలనీ మరియు ఆల్ ఇండియా రేడియో కాలనీ రోడ్లు మరియు భవనాలు, కాలానికి 1.7.2026 నుండి 30.6.2027 వరకు. పూర్తిచేయవలసిన కాలపరిమితి: 12 (పన్నెండు నెలలు) టెండర్ విలువ (రూ): 1,60,99,998/- E.M.D. (రూ): 3,22,000/- చివరి తేదీ: 29/05/2026

6. టెండర్ నెం: ఇ-జోన్-ఈస్ట్-08-2026 పని పేరు: వార్షిక జోనల్ కాంట్రాక్ట్ ADEN/ Bldgs/ BZA అధికార పరిధిలోని SSE/వర్క్స్/ఈస్ట్/BZA & SSE/వర్క్స్/వెస్ట్/BZA లో, ప్రకాశం విగ్రహం నుండి లెవెల్ క్రాసింగ్ నెం.1 వరకు ఉన్న రోడ్డుకు తూర్పున ఉన్న అన్ని స్టాఫ్ క్వార్టర్లు మరియు సర్వీస్ భవనాలు, వించిపేట్ కాలనీ, అప్ యార్డ్ కాలనీ, మినరల్ సైడింగ్, కృష్ణా నది పంప్ హౌస్ మరియు వాటికి అనుబంధంగా ఉన్న స్టాఫ్ క్వార్టర్లు మరియు సర్వీస్ భవనాలతో సహా, మరియు ప్రకాశం విగ్రహం నుండి లెవెల్ క్రాసింగ్ నెం.1 వరకు ఉన్న రోడ్డుకు పశ్చిమాన ఉన్న అన్ని పనులు. పూర్తి చేయవలసిన కాలం: 12 (పన్నెండు నెలలు) టెండర్ విలువ( రూ): 1,49,23,356/- E.M.D. (రూ): 2,98,500/- చివరి తేదీ: 29/05/2026

7. టెండర్ నంబర్: E-ZONE-N5-RJY-2026 పని పేరు: ADEN/RJY అధికార పరిధిలో 1.7.2026 నుండి 30.6.2027 వరకు పుల్లా (ప్రత్యేకం) నుండి కడియం (ప్రత్యేకం) వరకు వార్షిక జోనల్ కాంట్రాక్ట్ మరమ్మతులు మరియు నిర్వహణ పనులు. పూర్తి చేయవలసిన కాలం: 12 (పన్నెండు నెలలు) టెండర్ విలువ (రూ): 1,03,37,200/- E.M.D. (రూ): 2,06,800/- ముగింపు తేదీ: 01/06/2026

8. టెండర్ నంబర్: E-ZONE-N7-TUNI-2026 పని పేరు: ADEN/TUNI అధికార పరిధిలో, హంసవరం (ప్రత్యేకంగా) నుండి దువ్వాడ (ప్రత్యేకంగా) వరకు మరియు విశాఖపట్నంలోని ఎస్.సి. రైల్వే ఆస్తులకు 1.7.2026 నుండి 30.6.2027 వరకు వార్షిక జోనల్ కాంట్రాక్ట్ మరమ్మతులు మరియు నిర్వహణ పనులు. పూర్తి చేయవలసిన కాలపరిమితి 12 (పన్నెండు నెలలు) టెండర్ విలువ (రూ): 53,30,504/- జు.వీ.ఐ. (రూ): 1,06,600/- చివరి తేదీ: 01/06/2026

9. టెండర్ సంఖ్య: E-ZONE-N6-SLO-2026 పని పేరు: వార్షిక జోనల్ ఒప్పందం ADEN/ SLO అధికార పరిధిలో, 1.7.2026 నుండి 30.6.2027 వరకు కడియం (కలిపి) నుండి హంసవరం (కలిపి) వరకు మరియు సామల్కోట్ (కలిపి) నుండి కాకినాడ పోర్ట్ (కలిపి) వరకు & కాకినాడ టౌన్ (కలిపి) నుండి కోటిపల్లి (కలిపి) వరకు ఉన్న బ్రాంచ్ లైన్ల మరమ్మతులు మరియు నిర్వహణ పనులు. పూర్తి చేయవలసిన కాలం: 12 (పన్నెండు నెలలు) టెండర్ విలువ (రూ): 71,74,215/-E.M.D. (రూ): 1,43,500/- చివరి తేదీ: 01/06/2026

10. టెండర్ సంఖ్య: E-ZONE-3-4-BPP-EE-2026 పని పేరు: SW-I: వార్షిక జోనల్ కాంట్రాక్ట్: ADEN/BPP అధికార పరిధిలో 1.7.2026 నుండి 30.6.2027 వరకు చిన్నగంజం (ప్రత్యేకం) నుండి కృష్ణా బ్రిడ్జ్ (ప్రత్యేకం) వరకు మరమ్మతులు మరియు నిర్వహణ పనులు. SW-II: వార్షిక జోనల్ కాంట్రాక్ట్: పనుల మరమ్మతులు మరియు నిర్వహణ విజయవాడ (ప్రత్యేకం) నుండి పుల్లా (కలిపి) ADEN/EE అధికార పరిధిలో 1.7.2026 నుండి 30.6.2027 వరకు గల కాలానికి. పూర్తిచేయవలసిన కాలపరిమితి: 12 (పన్నెండు నెలలు) టెండర్ విలువ(రూ): 1,74,23,307/- E.M.D. (రూ): 3,48,500/- ముగింపు తేదీ: 01/06/2026

11. టెండర్ నెం: E-18-నార్త్-BZA-2026 పని పేరు: SW-I: విజయవాడ-విశాఖపట్నం సెక్షన్: Sr.DEN/నార్త్/BZA అధికార పరిధిలోని పుల్లా దువ్వాడ స్టేషన్ల మధ్య UP & DN లైన్లలో వివిధ ప్రదేశాలలో, మొత్తం 2.752 కి.మీ. పొడవున, PSC6 స్లీపర్లు మరియు 1660 డెన్సిటీ గల వెడల్పాటి PSC స్లీపర్లతో పాటు కొత్త 60Kg-R260 గ్రేడ్ రైళ్ల (LWR)పై, ప్రస్తుత 60kg/90UTS రైళ్ల TRR(P) నిర్మాణం. SW-II విజయవాడ డివిజన్ - విజయవాడ విశాఖపట్నం (UP): ప్రస్తుత 60kg/90UTS రైళ్లపై PQRS & TRT నిర్మాణంతో 36.122 కి.మీ. TSR(P) నిర్మాణం. Sr.DEN/North/BZA/North/BZA అధికార పరిధిలోని పుల్ల-దువ్వాడ స్టేషన్ల మధ్య UP లైన్‌లో, కిలోమీటరుకు 1660 స్లీపర్ల సాంద్రతతో కూడిన PSC6 పట్టాలపై 60kg/90UTS పట్టాలు, రీకూప్‌మెంట్, బ్యాలస్ట్ కుషన్‌ను 35 సెం.మీ.కు పెంచడం మరియు వివిధ ప్రదేశాలలో బ్యాలస్ట్‌ను డీప్ స్క్రీనింగ్ చేయడంతో సహా కొత్తగా వెడల్పుగా ఉండే PSC స్లీపర్లు 1660 నెం./కి.మీ.తో. SW-III : విజయవాడ డివిజన్ - విజయవాడ - విశాఖపట్నం (UP): Sr.DEN/North/BZA/North/BZA అధికార పరిధిలోని పుల్ల-దువ్వాడ స్టేషన్ల మధ్య UP లైన్‌లో, కిలోమీటరుకు 1660 స్లీపర్ల సాంద్రతతో కూడిన PSC6 పట్టాలపై 60kg/90UTS పట్టాలపై 60kg/90UTS పట్టాలు, రీకూప్‌మెంట్, బ్యాలస్ట్ కుషన్‌ను 35 సెం.మీ.కు పెంచడం మరియు వివిధ ప్రదేశాలలో బ్యాలస్ట్‌ను డీప్ స్క్రీనింగ్ చేయడంతో సహా కొత్తగా వెడల్పుగా ఉండే PSC స్లీపర్లు 1660 నెం./కి.మీ.తో TSR(P) 35.240కి.మీ. SW-IV : (i) TBR: మొత్తం 31.065 కి.మీ. పొడవున దీజవీ ద్వారా డీప్ స్క్రీనింగ్‌తో పాటు ట్రాక్‌పై త్రూ బ్యాలస్ట్ రీకూపింగ్ (ii) TFR(A/F): 3.464 కి.మీ. పొడవున PSC స్లీపర్ ట్రాక్‌పై త్రూ ఫిట్టింగ్స్ పునరుద్ధరణ (iii) TFR (ప్యాడ్): 41.535 కి.మీ. పొడవున PSC స్లీపర్ ట్రాక్‌పై త్రూ రబ్బర్ ప్యాడ్ పునరుద్ధరణ (iv) TWSEJ-24 సెట్లు, (v) Sr.DEN/North/BZA/H•sYï/BZA అధికార పరిధిలోని పుల్లా దువ్వాడ స్టేషన్ల మధ్య వివిధ ప్రదేశాలలో గ్లూడ్ జాయింట్లు-84. పూర్తి చేయడానికి కాలపరిమితి: 12 (పన్నెండు నెలలు) టెండర్ విలువ(రూ): 9,62,44,105/- E.M.D. (రూ): 19,24,900/- ముగింపు తేదీ: 03/06/2026

12. టెండర్ నెం: E-19-నార్త్-BZA-2026 పని పేరు: SW-I: విజయవాడ-విశాఖపట్నం సెక్షన్: ఆర్‌జెవై -గోదావరి పుష్కరాలు - 27: గోదావరి పుష్కరాల సమయంలో జనసమూహ నిర్వహణ కోసం ఆర్‌జెవై స్టేషన్‌లో హోల్డింగ్ ఏరియా అభివృద్ధి నిమిత్తం, ప్రస్తుతం ఉన్న యుటిలిటీలను ఆర్‌జెవై నుండి కెవిఆర్‌కు తరలించడం. SW-II: బిజెడ్ఎ డివిజన్: బిజెడ్ఎ-విఎస్‌కెపి సెక్షన్: Sr.DEN/North/BZA అధికార పరిధిలోని SSE/P.Way/AKP/SLO సెక్షన్‌లోని APT UP లూప్ లైన్‌లో, కి.మీ.601.062-602.134 నుండి TRR(P) 1.072 కి.మీ. SW-III: BZA డివిజన్: BZA-VSKP సెక్షన్: TRR(P)-Sr.DEN/North/BZA అధికార పరిధిలోని SSE/P.Way/AKP/AKP సెక్షన్ యొక్క DN లైన్‌పై Km.748.005-749.620 నుండి 1.615 కిమీ. SW-IV: BZA డివిజన్: BZA-VSKP సెక్షన్: TRR(P) Sr.DEN/North/BZA/North/BZA అధికార పరిధిలోని SSE/P.Way/RJY/AKP సెక్షన్ యొక్క DN లైన్‌పై Km.749.620-751.240 నుండి 1.620కిమీ. SW-V: BZA డివిజన్: BZA-VSKP సెక్షన్: Sr.DEN/North/BZA/North/BZA అధికార పరిధిలోని SSE/P.Way/RJY/RJY సెక్షన్ యొక్క UP లైన్‌లో Km.563.698565.000 నుండి TSR(P) 1.302కిమీ. SW-VI: BZA డివిజన్: BZA-VSKP విభాగం TSR(P) - 1.584km నుండి Km.571.530-572.061 & 586.809-587.862 UP లైన్‌లో SSE/P.Way/TUNI/RJY సెక్షన్: Sr.DEN/North/BZA సెక్షన్‌లో Sr.VI-DBEN.BZA డివిజన్: BZA-VSKP విభాగం: Sr.DEN/నార్త్/BZA అధికార పరిధిలో SSE/P.Way/TUNI/TUNI విభాగం యొక్క DN లైన్‌లో Km.681.067-682.037 నుండి CTR(P) -0.970km. SW-VIII: BZA డివిజన్: BZA-VSKP విభాగం TRR(P) - UP లైన్‌లో Km.674.806-675.318 నుండి 0.512km & Km.674.806-676.006లో DNLICON/S. Sr.DEN/North/BZA/నార్త్/BZA అధికార పరిధి. SW-IX: BZA డివిజన్: BZA-VSKP విభాగం: TRR(P) కిమీ నుండి 1.428కి.మీ. Sr.DEN/North/BZA/North/BZA అధికార పరిధిలో SSE/P.Way/TDD/TDD విభాగం యొక్క DN లైన్‌పై 515.000-516.428. SW-X:) BZA డివిజన్: BZA-VSKP విభాగం: TRR(P) కిమీ నుండి 1.428కి.మీ. Sr.DEN/North/BZA అధికార పరిధిలోని SSE/P.Way/TDD/TDD సెక్షన్ యొక్క DN లైన్‌లో 516.428-517.856. పూర్తి చేయడానికి కాలపరిమితి: 12 (పన్నెండు నెలలు) టెండర్ విలువ(రూ): 8,01,42035/- E.M.D. (రూ): 16,02,900/- ముగింపు తేదీ: 03/06/2026

1) పని పూర్తి పేరు, పైన పేర్కొన్న పనుల సారూప్య స్వభావం, అర్హత ప్రమాణాలు మొదలైన టెండర్ షరతులు/ఇతర వివరాలు "www.ireps.gov.in" వెబ్‌సైట్‌లో ప్రచురించబడిన టెండర్ పత్రాలలో అందుబాటులో ఉన్నాయి.

2) టెండర్ల గడువు ముగిసే తేదీకి ముందే, ఏవైనా టెండర్లకు సంబంధించిన మార్పులు/సవరణలను గమనించడానికి, కాబోయే టెండరర్లు ''www.ireps.gov.in'' వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించడమైనది.

3) ఈ టెండర్ నోటీసు, విజయవాడలోని ఎస్.సి.రైల్వే, డివిజనల్ రైల్వే మేనేజర్ (వర్క్స్) కార్యాలయంలో మరియు విజయవాడ డివిజన్‌లోని ఏడీఈఎన్ (ADEN) సబ్-డివిజనల్ కార్యాలయాలలో ఉన్న నోటీసు బోర్డులో కూడా ప్రదర్శించబడింది, దీనిని చూడవచ్చు.

4) ఎటువంటి ముందస్తు నోటీసు ఇవ్వకుండానే టెండర్‌ను రద్దు చేసే హక్కు రైల్వేకు ప్రత్యేకంగా ఉంటుంది.

**డివిజనల్ రైల్వే మేనేజర్ (వర్క్స్),**
**విజయవాడ**

**A 261**

మరిన్ని టెండర్ నిబంధనలు / వివరాల కోసం మరియు టెండర్ పత్రాలను డౌన్‌లోడ్ చేసుకోవడానికి,
**https://www.ireps.gov.in**
లేదా
**www.scr.indianrailways.gov.in**
వెబ్‌సైట్‌ను సందర్శించండి

# నేపాలి కల్పన మామూలు లేడీ కాదు..

హైదరాబాద్, మే 12,

తెలంగాణ రాష్ట్రంలో జూబ్లీహిల్స్ ప్రాంతంలో ప్రశాసన్ నగర్ అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉంటుంది. ఇంతటి భద్రత ఉండే ప్రాంతంలో విశ్రాంత ఐపీఎస్ అధికారి వినయ్ రంజన్ రే భార్య తనూజ (60) ఇటీవల ప్రాణాలు కోల్పోయారు. ఆమెను దారుణంగా అంతం చేశారు. ఈ ఘటనలో నిందితుల కోసం పోలీసులు విపరీతంగా శ్రమిస్తున్నారు. ఈ ఘటన గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత దాన్ని పోలీసులు ఇప్పటికే ఒక అంచనాకొచ్చారు. ఆమె అత్యంత కఠినమైన పరిస్థితుల్లో ప్రాణం కోల్పోయారని పోలీసులు పేర్కొన్నారు. పోస్ట్ మార్టం నివేదికలో కూడా ఇదే తేలింది.ప్రశాసన్ నగర్ లో భద్రత చాలా కట్టుదిట్టంగా ఉంటుంది. పోలీసులు కూడా నిత్యం గస్తీ కాస్తూనే ఉంటారు. అయినప్పటికీ ఈ ఘటన ఎందుకు జరిగిందనేది అర్థం కావడం లేదు. ఈ ఘటన జరిగిన తర్వాత పోలీసులు దాదాపు 200కు పైగా సిసి టీవీల కేమెరాల ఫుటేజీ పరిశీలించారు. అంతేకాదు కొంతమంది పోలీసులు శుక్రవారం సాయంత్రం నేపాల్ వెళ్లినట్టు తెలుస్తోంది.ఈ ఘటనలో ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న కల్పన, మరో ఇద్దరు జూబ్లీహిల్స్ ప్రాంతంలో ఆటోలో ఎక్కారని.. వారు నాంపల్లి ప్రాంతంలో దిగినట్టు ఆధారాలు లభించాయి.. వారు నాగ్ పూర్ ప్రాంతానికి వెళ్లి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఆ ప్రాంతానికి వెళ్లడానికి వారు తెలంగాణ ఎక్స్ ప్రెస్ ఎక్కినట్టు తెలుస్తోంది. వి నేపథ్యంలో పోలీసులు ముందుగానే అక్కడికి వెళ్లారు. రైలు భోగిలలో విస్తృతంగా తనిఖీలు చేశారు. అయినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది. పోలీసులను తప్పు దోవ పట్టించేందుకు ఈ ఘటనకు పాల్పడిన వారు మధ్యలోనే దిగి ఉంటారని తెలుస్తోంది.కల్పన నేపాల్ దేశానికి చెందిన యువతి. ఈమెకు డబ్బు పిచ్చి చాలా ఎక్కువ. పైగా విశ్రాంత ఐపీఎస్ అధికారి ఇంట్లో డబ్బు బాగా ఉంటుందని ఒక అంచనాకొచ్చింది. పైగా ఈమె వెనుక ఒక ముఠా కూడా ఉంది. కొద్దిరోజుల క్రితం విశ్రాంత ఐపీఎస్ అధికారి వినయ్ ఇంట్లో పని మనుషులు కావాలని తెలిసింది. దీంతో ఆ ముఠా మనుషులు రంగంలోకి దిగారు. విశ్రాంత ఐపీఎస్ అధికారితో మాట్లాడారు. కల్పన మీ ఇంట్లో పని చేసేందుకు వస్తుందని చెప్పారు. దానికి ఆయన ఒప్పుకున్నారు. అప్పటినుంచి కల్పన వినయ్ ఇంట్లో పని చేస్తోంది. వినయ్ ఈమెను ఇంట్లో మనిషి లాగా నమ్మారు. పైగా ఆయన భార్యకు ఆరోగ్యం అంతంత మాత్రమే. పిల్లలు వేరే ప్రాంతాలలో స్థిరపడ్డారు.. ఇటీవల వినయ్ ఆరోగ్యం సరిగా లేకపోతే బెంగళూరు వెళ్లారు. దానికంటే ముందు కల్పన ఇంట్లో మనిషిలాగా మెదిలిపోయింది. వినయ్ డబ్బులు పెట్టేది.. బంగారం దాచేది చూసింది. వినయ్ బెంగళూరు వెళ్ళిపోగానే ఆ ముఠా సభ్యులు ప్రణాళికను కల్పన చెప్పారు. కల్పన వారు చెప్పినట్టుగానే రంగంలోకి దిగింది. కొంతమంది వ్యక్తులతో కలిసి వినయ్ భార్యను అంతం చేసింది. ఇంతటి దారుణానికి పాల్పడేందుకు ప్రధాన కారణం డబ్బు, బంగారమే.. ఈ కేసులో ఇప్పటికే పోలీసులు చాలా వరకు ఆధారాలు సేకరించారు. త్వరలోనే కల్పన, ఆమె వెనుక ఉన్న ముఠా సభ్యులను పట్టుకుంటామని చెబుతున్నారు.కల్పనతో అత్యంత చనువుగా ఉన్న మహిళలను పోలీసులు విచారించారు.. వినయ్ కి ఆరోగ్యం సరిగా లేకపోవడంతో చికిత్స కోసం బెంగళూరు వెళ్లారు. ఆయన వెళ్లిన తర్వాత కల్పన ఈ దారుణానికి పాల్పడింది. దానికంటే ముందు ఫోన్లో ఎక్కువసేపు మాట్లాడింది. సిసి కెమెరాలు మొత్తం రికార్డు అయ్యాయి. ఈ ఘటన జరిగిన ప్రాంతంలో పోలీసులకు ఒక ఫోన్ లభించింది. అందులో ఉన్న నంబర్ల ఆధారంగా పోలీసులు వివరాలను సేకరిస్తున్నారు. ఈ దారుణానికి పాల్పడింది ముగ్గురా లేదా నలుగురా అనేది తెలసి ఉంది. కల్పన మామూలు లేడీ కాదని.. ముందుగానే ఒక పథకం ప్రకారం ఇంట్లో పనిమనిషిగా చేరిందని.. ఆ తర్వాత మొత్తం దోచుకుని పోయిందని పోలీసులు చెబుతున్నారు. అయితే ఆమెకు ఈ ఆదేశాలు మొత్తం బయట నుంచి వచ్చాయని.. ఆమె వెనుక ఉన్న ఆ వ్యక్తులు ఎవరో త్వరలోనే బయట పెడతామని తెలంగాణ పోలీసులు చెబుతున్నారు.

# బండి విషయంలో సీఎం ఎంట్రీ...

కరీంనగర్, మే 12,

కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసు తెలంగాణ రాజకీయాల్లో పెను దుమారం రేపుతోంది. ఒక మైనర్ బాలిక పట్ల అసభ్య ప్రవర్తనకు పాల్పడ్డారన్న ఆరోపణలు, దానిపై నమోదైన కేసులు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. ఈ ఉదంతాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. బాధితులకు న్యాయం చేయడంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని, రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిష్పక్షపాతంగా విచారణ జరపాలని పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించారు.ఈ కేసు నమోదులో జరిగిన జాప్యంపై సీఎం రేవంత్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఫిర్యాదు అందిన వెంటనే ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. దీనిపై డీజీపీ సీవీ ఆనంద్‌ను స్వయంగా పిలిపించి వివరణ కోరారు. ఈ నెల 8నే బాధితులు ఫిర్యాదు చేసినప్పటికీ, నిందితులపై చర్యలు తీసుకోవడంలో ఆలస్యం జరగడంపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన నేపథ్యంలో పోలీసు యంత్రాంగం భద్రతా ఏర్పాట్లలో నిమగ్నమైందని, అందుకే జాప్యం జరిగిందని డీజీపీ సీవీ ఆనంద్ వివరణ ఇచ్చారు.కేసు పూర్వాపరాలను నిశితంగా పరిశీలించిన ముఖ్యమంత్రి, తక్షణమే సమగ్ర విచారణ జరపాలని ఆదేశించారు. ఇందుకోసం ప్రత్యేక పోలీసు బృందాలను రంగంలోకి దింపాలని, ఎక్కడా సాక్ష్యాలు తారుమారు కాకుండా పారదర్శకమైన నివేదికను సమర్పించాలని స్పష్టం చేశారు. “న్యాయం చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని” అధికారులను హెచ్చరించారు.తన 17 ఏళ్ల కుమార్తెను భగీరథ్ వేధిస్తున్నాడంటూ ఓ తల్లి ఇచ్చిన ఫిర్యాదుతో పేట్‌బషీరాబాద్ పోలీసులు రంగంలోకి దిగారు. బాధితురాలు మైనర్ కావడంతో నిందితుడిపై కఠినమైన సెక్షన్లను ప్రయోగించారు. బాలికపై లైంగిక వేధింపులు, అనుచిత ప్రవర్తన వంటి అంశాల ఆధారంగా ఈ అభియోగాలు మోపారు.కేసు విచారణ సాగుతుండగానే ఈ ఉదంతం మరో మలుపు తిరిగింది. సదరు బాలిక తల్లిదండ్రులు తనను డబ్బుల కోసం బెదిరిస్తున్నారంటూ భగీరథ్ కరీంనగర్ పోలీసులను ఆశ్రయించారు. తన ప్రతిష్ఠను భంగం కలిగించేలా బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడుతున్నారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కరీంనగర్ టూటౌన్ పోలీసులు ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. దీంతో ఈ కేసు ఇరుపక్షాల ఫిర్యాదులతో క్లిష్టంగా మారింది.రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఈ వ్యవహారాన్ని సుమోటోగా స్వీకరించినట్లు తెలుస్తోంది. కమిషన్ చైర్‌పర్సన్ సీతాదయాకర్ రెడ్డి ఇప్పటికే సైబరాబాద్ సీపీ నుంచి పూర్తి స్థాయి నివేదికను తెప్పించుకున్నారు. దీనిపై లోతైన విచారణ జరిపేందుకు కమిషన్ ఒక ప్రత్యేక బెంచ్ ను ఏర్పాటు చేసింది. బాలిక భద్రత, మానసిక స్థితిని దృష్టిలో ఉంచుకుని కమిషన్ విచారణను వేగవంతం చేయనుందిముఖ్యమంత్రి నేరుగా జోక్యం చేసుకోవడంతో పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. రాబోయే 24 గంటల్లో ప్రత్యేక బృందాలు బాధితులు, సాక్షుల నుంచి వాంగ్మూలాలను సేకరించనున్నాయి. బాధితురాలి స్టేట్‌మెంట్ ఆధారంగా ఈ కేసులో తదుపరి అరెస్టులు లేదా ఇతర చర్యలు ఉండవచ్చు. రాజకీయంగా కూడా ఈ అంశం కాక రేపుతోంది. విచారణ పారదర్శకంగా జరగాలని అధికార పక్షం అంటుంటే, రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే తమ కుమారుడిని ఇరికించారని బీజేపీ శ్రేణులు భావిస్తున్నాయి. ఏది ఏమైనా, చట్టం తన పని తాను చేసుకుపోతుందని, శాంతిభద్రతల విషయంలో ఎవరికీ మినహాయింపు ఉండదని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# మోదీ ‘ఓపెన్ ఆఫర్ లెక్కంటీ...

హైదరాబాద్, మే 12,

తెలంగాణ గడ్డపై ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ఒక ప్రకటన ఇప్పుడు రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏది కోరితే అది చేయడానికి సిద్ధం.. ఆయన అడిగిన అంశాలన్నింటికీ నా ఆమోదం ఉంది.. ఆయన నాతో కలిస్తే మరింత బాగుంటుంది.. అంటూ మోదీ ‘ఓపెన్ ఆఫర్‘ ఇచ్చారు. దీనిపైన సీఎం రేవంత్ రెడ్డి సమాధానం ఇచ్చారు.సాధారణంగా ప్రతిపక్ష పార్టీల ముఖ్యమంత్రులపై విమర్శలు గుప్పించే మోదీ, రేవంత్ రెడ్డి విషయంలో సానుకూలంగా స్పందించడం వెనుక పెద్ద రాజకీయ సమీకరణమే కనిపిస్తోంది. ఇది కేవలం అభివృద్ధికి ఇచ్చిన హామీ మాత్రమే కాదు, రాష్ట్రంలో కాంగ్రెస్ ? బీజేపీల మధ్య ఉన్న దూరాన్ని తగ్గించి, ప్రధాన ప్రత్యర్థి అయిన బీఆర్ఎస్‌ను మరింతగా దెబ్బతీయాలన్నది బీజేపీ ఎత్తుగడగా విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లతో మోదీ భేటీ అయిన తరుణంలోనే, రేవంత్ రెడ్డికి ఈ తరహా ఆఫర్ ఇవ్వడం ద్వారా తెలంగాణలో కాంగ్రెస్‌ను డిఫెన్స్‌లో పడేసే ప్రయత్నం చేశారా అన్న చర్చ మొదలైంది.అయితే.., ప్రధాని వేసిన ఈ రాజకీయ పాచికను రేవంత్ రెడ్డి అంతే చాకచక్యంగా ఎదుర్కొన్నారు. మోదీ ఇచ్చిన ఆఫర్‌ను ఆయన కేవలం రాష్ట్ర ప్రయోజనాల కోణంలోకి మళ్లించారు. “మోదీ మాటలను ఎవరికి వారు అర్థం చేసుకుంటున్నారు. కానీ ప్రధాని రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తానని అన్నారు.. నన్ను కాదు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం సహకరించడం రాజ్యాంగబద్ధమైన హక్కు.. దాన్ని సాధించుకుంటాం.” అని రేవంత్ రెడ్డి వివరణ ఇచ్చారు.ఈ ఒక్క మాటతో మోదీ ఇచ్చిన ఆఫర్‌ను రేవంత్ రెడ్డి రాజకీయ లబ్ధిగా కాకుండా, రాష్ట్ర హక్కుగా మార్చేశారు. కేసీఆర్ కాలంలో తమకు నిధులు వద్దు.. మీ ప్రేమ చాలు అని మోడీతో అన్నారని, కానీ తమని అభివృద్ధి హక్కు అని రేవంత్ స్పష్టంచేశారు. ఈ తేడాను ప్రజలు గమనించాలని కోరారు. రేవంత్ రెడ్డి కేవలం మాటలకే పరిమితం కాలేదు. 2034 నాటికి తెలంగాణను వన్ ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చాలన్న తన విజన్‌కు మోదీ ఆమోదం తెలిపారని చెప్తూనే, వాస్తవ గణాంకాలను ఎండగట్టారు.ఆర్ఆర్ఆర్, మెగా టెక్స్‌టైల్స్, డిఫెన్స్ ల్యాండ్స్ వంటి పెండింగ్ అంశాలను క్లియర్ చేయించడం తన విజయమని చాటారు. కేంద్రం నుంచి ఆశించిన మేర సహకారం లేదు అని రేవంత్ కుండబద్దలు కొట్టారు. రీజనల్ రింగ్ రోడ్డు సదరన్ పార్ట్, మెట్రో వంటి కీలక అంశాల్లో కేంద్రం ఇంకా మొండిచేయి చూపుతోందని, వాటిని సాధించుకునేందుకు ‘సింగిల్ విండో’ కావాలని ప్రధాని ముందే డిమాండ్ ఉంచారు.రాజకీయంగా మోదీని ఢీకొనే విషయంలో రేవంత్ రెడ్డి మరింత కటువుగా వ్యవహరించారు. బీజేపీని “బ్రిటిష్ జనతా పార్టీ”గా అభివర్ణిస్తూ.. విభజించు–పాలించు సిద్ధాంతంపై దాడి చేశారు. ముస్లింలను, మావోయిస్టులను వేరుగా చూడటాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 818 మంది మావోయిస్టులను లొంగిపోయేలా చేయడం తెలంగాణ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని రేవంత్ స్పష్టం చేశారు. “బుల్లెట్ కాదు బ్యాలెట్” అని తాము నిరూపించామని సవాల్ విసిరారు.ప్రధాని మోదీ ‘ఓపెన్ ఆఫర్’ ద్వారా ఒక స్నేహపూర్వక వాతావరణం సృష్టించి రేవంత్‌ను రాజకీయంగా ఇరుకున పెట్టాలని చూస్తే.. రేవంత్ రెడ్డి ఆ ఆఫర్‌ను ‘రాష్ట్ర అభివృద్ధికి కనీస బాధ్యత’గా మార్చేసి, బీజేపీ విభజన రాజకీయాలపై తన పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ పరిణామాలన్నీ చూస్తుంటే, తెలంగాణలో ఇకపై అభివృద్ధి విషయంలో సామరస్యం.. రాజకీయాల్లో సంఘర్షణ మరింత తీవ్రం కానున్నాయని అర్థమవుతోంది.

# హైదరాబాద్ లో మహిళల సేఫ్టీ ఎక్కడ...

హైదరాబాద్, మే 12, (న్యూస్ పల్స్)

హైదరాబాద్ నగరంలో అర్ధరాత్రి మహిళల భద్రత ఎలా ఉందో తెలుసుకోవాలని భావించిన మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతికి చేదు అనుభవం ఎదురైంది. స్వయంగా ఆమె సాధారణ దుస్తుల్లో రోడ్డుపైకి వెళ్లగా, పలువురు వ్యక్తులు ఆమెను వేధించే ప్రయత్నం చేశారు. ఒక ఐపీఎస్ అధికారిణికే ఇలాంటి పరిస్థితి ఎదురైతే సామాన్య మహిళల పరిస్థితి ఏంటన్నది ఇప్పుడు చర్చనీయాంశమైంది. ఈ సాహసోపేతమైన ఆపరేషన్ మరియు అందులో తేలిన నగ్న సత్యాల గురించి ఈ కథనం..కొత్తగా ఏర్పడిన మల్కాజిగిరి కమిషనరేట్ బాధ్యతలు చేపట్టిన బి. సుమతి , మే 2వ తేదీ అర్ధరాత్రి దిల్‌సుఖ్‌నగర్ వీధుల్లోకి వెళ్లారు. ఆమె వెంట గన్‌మెన్లు కానీ, యూనిఫాం పోలీసులు కానీ లేరు. ఒక సాధారణ మహిళలా బస్సు కోసం ఎదురుచూస్తున్నట్లుగా ఆమె బస్టాప్‌లో నిలబడ్డారు. నగరంలో మహిళలు అర్ధరాత్రి వేళ ఎంత ధైర్యంగా తిరగగలరో ప్రత్యక్షంగా చూడటమే ఆమె ఉద్దేశ్యం. నిమిషాల్లోనే మొదలైన వేధింపులు: ఆమె రోడ్డుపై నిలబడిన కొద్దిసేపటికే అసలు రంగు బయటపడింది. టీనేజర్ల నుండి మధ్యవయస్కుల వరకు చాలా మంది ఆమెను సమీపించి అసభ్యకరమైన కామెంట్స్ చేశారు. కొందరైతే ఏకంగా అసభ్యంగా ప్రవర్తించే ప్రయత్నం చేశారు. ఇక అక్కడ వాహనాలు తిరుగుతున్నా, ఆమె సాధారణ దుస్తుల్లో ఉండటంతో ఎవరూ గుర్తుపట్టలేదు. సుమారు మూడు గంటల పాటు ఆమె అదే ప్రాంతంలో ఉండి అక్కడి పరిస్థితులను గమనించారు చివరికి తెల్లవారుజామున 3:30 గంటల ప్రాంతంలో ఒక కానిస్టేబుల్ ఆమెను గుర్తించి అధికారులకు సమాచారం ఇచ్చారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు, ఆమెను వేధించిన సుమారు 40 మందిని అదుపులోకి తీసుకున్నారు. ఇక వీరిలో ఎక్కువ మంది హాస్టళ్లలో ఉంటూ చదువుకునే విద్యార్థులు కావడం గమనార్హం. పట్టుబడిన వారిలో చాలా మంది మద్యం, గంజాయి మత్తులో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. కౌన్సెలింగ్‌తో బుద్ధి చెప్పిన వైనం:అదుపులోకి తీసుకున్న వారిని కేవలం జైలుకు పంపడమే కాకుండా, వారి తల్లిదండ్రుల సమక్షంలో కమిషనర్ సుమతి గారు స్వయంగా కౌన్సెలింగ్ ఇచ్చారు. ఒక మహిళ ఒంటరిగా కనిపిస్తే గౌరవించాల్సింది పోయి, వేధించడం ఎంతటి నేరమో వారికి అర్థమయ్యేలా చెప్పారు. ఇక ఈ ఆపరేషన్ తర్వాత ఆ ప్రాంతంలో డ్రోన్లతో నిఘా పెంచడమే కాకుండా షీ టీమ్స్ గస్తీని మరింత ముమ్మరం చేశారు. సుమతి చేసిన ఈ ప్రయోగం మన సమాజంలోని లోపాలను ఎత్తిచూపింది. పోలీసులు ఎన్ని చట్టాలు తెచ్చినా, గస్తీ పెంచినా మనుషుల ఆలోచనా ధోరణి మారనంత వరకు మహిళలకు పూర్తి భద్రత లభించదు. ఇక ఒక పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్‌కే ఇలాంటి పరిస్థితి ఎదురైందంటే, సామాన్యులు ఎంత జాగ్రత్తగా ఉండాలో అర్థం చేసుకోవచ్చు.

# మోడీ గ్రేటర్ వ్యూహం...

హైదరాబాద్, మే 12,

తెలంగాణలో పర్యటించారు ప్రధాని నరేంద్ర మోడీ. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో దాదాపు పదివేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. పరేడ్ గ్రౌండ్స్ లో భారీ బహిరంగ సభ జరిగింది. అదే సమయంలో సీఎం రేవంత్ రెడ్డితో సైతం సన్నిహితంగా మెలిగారు ప్రధాని. ఒక విధంగా చెప్పాలంటే పక్క పొలిటికల్ వ్యూహంతోనే సాగింది నరేంద్ర మోడీ పర్యటన. అయితే మరోవైపు హైదరాబాదులో ఉంటున్న ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇళ్లకు వెళ్లి వారి కుటుంబ సభ్యులతో గడిపారు మోదీ. అయితే దీని వెనుక గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ ఎన్నికల వ్యూహం ఉన్నట్టు అర్థం అవుతోంది. ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనలను గమనిస్తే ఒక వ్యూహం ప్రకారమే సాగుతుంటాయి. ఇప్పుడు చంద్రబాబుతో పాటు పవన్ విషయంలో కూడా ప్రధాని ఆలోచన అదేనని ఒక టాక్ నడుస్తోందిమరి కొద్ది రోజుల్లో గ్రేటర్ ఎన్నికలు జరగనున్నాయి. భారతీయ జనతా పార్టీ వీటిని ఒక సెమీఫైనల్స్ గా భావిస్తున్నాయి. అందుకే ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. గత ఎన్నికల్లో సైతం ఇక్కడ మంచి ఫలితాలు సాధించింది.. అందుకే ఈసారి మేయర్ పీఠం సాధించడం ద్వారా తెలంగాణలో తామే ప్రత్యామ్నాయం అన్నట్టు సంకేతాలు పంపాలని చూస్తోంది. ఈ క్రమంలోనే ప్రధాని మోదీ స్వయంగా రంగంలోకి దిగారు. చంద్రబాబుతో పాటు పవన్ కళ్యాణ్ ఇళ్లకు వెళ్లి.. టిడిపి తో పాటు జనసేన మద్దతును పరోక్షంగా పొందినట్టు అర్థం అవుతోంది.గ్రేటర్ పరిధిలో టిడిపికి క్యాడర్ ఉంది. ఒక బలమైన సామాజిక వర్గం దన్ను ఉంది. ఆ రెండింటిని తిప్పుకుంటే బీజేపీకి ఇక్కడ ప్లస్ పాయింట్ అవుతుంది. పైగా పవన్ కళ్యాణ్ ఇమేజ్ కూడా గ్రేటర్ పరిధిలో ఎక్కువ. ఏపీలో ప్రధాన భాగస్వామ్య పక్షాలుగా ఉండడంతో సెటిలర్స్ తప్పకుండా బిజెపి వైపు మొగ్గు చూపుతారని అంచనాలు ఉన్నాయి. అయితే ఆ ఇద్దరు నేతలను కలవడం ద్వారా సరికొత్త సంకేతాలను పంపించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి పోటీకి దూరంగా ఉండిపోయింది. అది అంతిమంగా కాంగ్రెస్ పార్టీకి లాభం చేకూర్చిందని విశ్లేషణలు ఉన్నాయి. ఒకవేళ గ్రేటర్ ఎన్నికల పరిధిలో టిడిపి ఓటు బ్యాంకును బిజెపి వైపు మళ్లించగలిగితే.. భారతీయ జనతా పార్టీ గెలుపు నల్లేరు మీద నడక కానుంది. ఆ ఉద్దేశంతోనే చంద్రబాబు ఇంటికి వెళ్లిన మోడీ గంటా పది నిమిషాల పాటు ఆయన కుటుంబ సభ్యులతో గడిపారు.పవన్ కళ్యాణ్ బిజెపికి సానుకూలంగా ఉంటారు. మొన్నటి మున్సిపల్ ఎన్నికల్లోనే బీజేపీతో కలిసి పోటీ చేశారు కొన్నిచోట్ల. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపితో పొత్తు పెట్టుకున్నారు. తెలంగాణ కంటే గ్రేటర్ పరిధిలో పవన్ కళ్యాణ్ అభిమానులు ఎక్కువ. అందుకే వారిని మచ్చిక చేసుకోవడానికి ప్రధాని నరేంద్ర మోడీ పరామర్శ పేరుతో పవన్ ఇంటికి వెళ్లారు అనేది పొలిటికల్ వర్గాల్లో వినిపిస్తున్న మాట. మొత్తానికి అయితే ప్రధాని టూర్ వెనుక గట్టి వ్యూహమే ఉన్నట్టు స్పష్టమైంది.

==============

# పోలవరం పై అభ్యంతరాలు...

కరీంనగర్, మే 12,

పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ఫేజ్–2 పనులను పునః ప్రారంభించే ప్రయత్నాలపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఫేజ్--2 కింద 45.72 మీటర్ల ఎఫ్ఆర్ఎల్ స్థాయిలో నీటి నిల్వ చేయడానికి ముందు, తెలంగాణలో కలిగే ముంపు, డ్రెయి నేజీ సమస్యలు, బ్యాక్‌వాటర్ ప్రభావంపై పూర్తి స్థాయి సంయుక్త సర్వే చేయాలని స్పష్టం చేసింది. ఈ మేరకు తెలంగాణ ఇరిగేషన్ శాఖ ఇంజనీర్– ఇన్– చీఫ్ (జనరల్) ఓ.వి. రమేష్‌బాబు పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ (పీపీఏ) సీఈఓకు లేఖ రాశారు.ఇప్పటికే సుప్రీంకోర్టులో తెలంగాణ దాఖలు చేసి న ఒరిజినల్ సూట్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల పి టిషన్ల నేపథ్యంలో కేంద్ర జల సంఘం చైర్మన్ ఆ ధ్వర్యంలో జరిగిన నాలుగు సాంకేతిక సమావేశా ల్లో సంయుక్త సర్వేకు అంగీకారం కుదిరిందన్నారు. భద్రాచలం పట్టణం, మణుగూరు హెవీ వాట ర్ ప్లాంట్, కిన్నెరసాని, ముర్రేడు వాగుల పరిసర ప్రాంతాల్లో ముంపు ప్రభావాలను అంచనా వే యాల్సి ఉంది.పోలవరం ప్రాజెక్ట్‌ను రెండు దశ ల్లో అమలు చేస్తున్నట్లు 2025 ఏప్రిల్ 8న జరిగి న ప్రత్యేక సమావేశంలో ఆంధ్రప్రదేశ్ అధికారులు వెల్లడించిన విషయాన్ని గుర్తు చేసింది. మొ దటి దశలో 41.15 మీటర్ల వరకు, రెండోదశలో 4 5.72 మీటర్ల వరకు నిల్వ చేపడతామని అ ప్పట్లో తెలిపారని, రెండోదశ పనులు చేపట్టే ముందు రక్షణ చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని పే ర్కొంది. ఇదే సమయంలో పోలవరం లిఫ్ట్ స్కీ మ్ పనులను ఏపీ ప్రభుత్వం పునః ప్రారంభించేందుకు ఆదేశాలు ఇచ్చినట్లు మీడియాలో వస్తు న్న వార్తలపై తెలంగాణ సర్కార్ ఆందోళన వ్యక్తం చే సింది. కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ, సీడబ్ల్యూసీ, పీపీ ఏ అనుమతి లేకుండానే లిఫ్ట్ స్కీమ్ పనులు చేపడుతున్నారని తెలంగాణ సర్కార్ ఆరోపించింది. ఇప్పటికే 2021--22లో ఈ పనులను నిలిపివేయాలని కేంద్ర సంస్థలు ఆదేశించాయని గుర్తు చేసింది. ముంపు ప్రాంతాలపై పూర్తి స్థాయి సర్వే పూర్తయ్యే వరకు



ఎలాంటి నిర్మాణ పనులు చేపట్టవద్దని స్పష్టం చేసింది. ముఖ్యంగా భద్రాచలం సహా ప్రభావిత ప్రాంతాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.36 వాగుల డ్రైనేజ్ ప్రభావంపై అధ్యయనం చేయాలని తెలంగాణ డిమాండ్ చేసింది. పోలవరం లిఫ్ట్ స్కీమ్ పునఃప్రారంభంపై తెలంగాణ ఆగ్రహం వ్యక్తం చేసింది. కేంద్ర ప్రభుత్వ అనుమతి లేకుండా ఏపీ పనులు చేస్తోందని ఆరోపించింది. పోలవరం లిఫ్ట్ స్కీమ్ వెంటనే ఆపాలని తెలంగాణ కోరింది. ఏపీ పనులను నియంత్రించాలని పీపీఏకి తెలంగాణ విజ్ఞప్తి చేసింది.పోలవరం ప్రాజెక్ట్ సమగ్ర సాంకేతిక, ఆర్థిక, అంతర్రాష్ట్ర అంశాలను పరిగణనలోకి తీసుకొని రూపొందించారని, లిఫ్ట్ స్కీమ్ వంటి మా ర్పులు ఇతర అంశాలపై ప్రభావం చూపుతాయని కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి కూడా అప్పట్లో ఏపీ ప్రభుత్వానికి లేఖ రాసినట్లు పేర్కొం దిపోలవరం లిఫ్ట్ స్కీమ్ పనులను వెంటనే నిలిపివేసి, ఇప్పటికే చేపట్టిన నిర్మాణాలను కూడా సమీక్షించాలని పీపీఏను కోరింది. ఈ అంశాన్ని కేంద్ర జలశక్తి శాఖ దృష్టికి తీసుకెళ్లాలని తెలంగాణ ఇరిగేషన్ శాఖ ప్రభుత్వాన్నికోరగా, గోదా వ రి నది నిర్వహణ బోర్డు(జీఆర్ఎంబీ) కూడా అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది.

# మాన్సూన్ డ్రై సోయింగ్ కిట్ల తయారీ కార్యక్రమం

కడప,భారత శక్తి ప్రతినిధి, మే 12:

రైతు సాధికార సంస్థ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్ ఆధ్వర్యంలో ఖాజీపేట మండలం చెమ్ముళ్లపల్లె గ్రామంలో ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్ సాగు ప్రోత్సాహార్థం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎస్.వి. ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో 15 కిలోల బరువుతో మొత్తం 100 ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్ కిట్లు సిద్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రకృతి వ్యవసాయంలో నేల సారాన్ని పెంపొందించేందుకు మరియు రైతుల ఖర్చులను తగ్గించేందుకు ఎంతో ఉపయోగకరంగా నిలవనుంది.



ఈ సందర్భంగా జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి రైతు పంటలు వేసే ముందు తప్పనిసరిగా ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్ (నవధాన్యాల సాగు) చేపట్టాలని సూచించారు. వివిధ రకాల విత్తనాలతో భూమిలో సాగు చేయడం వల్ల పచ్చిరొట్టగా ఉపయోగపడటమే కాకుండా నేలలో సేంద్రియ కర్బణం పెరిగి భూమి సారవంతం అవుతుందని తెలిపారు. తద్వారా మొక్కలకు అవసరమైన పోషకాలు సమృద్ధిగా లభించి, తదుపరి వేసే పంటలకు అధిక దిగుబడులు సాధించవచ్చని వివరించారు.

అడిషనల్ డిపిఎం వసంత్ కుమారీ మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో మంచి దిగుబడి సాధించాలంటే ఈ విధానం రైతులకు ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెమ్ముళ్లపల్లె మాజీ సర్పంచ్ వెంకట్రామిరెడ్డి , మండల ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ఎంఎటి అన్నపూర్ణ, ఎఫ్ఎంటి రాధ, ఐసిఆర్పీలు మరియు రైతులు పాల్గొన్నారు.

ల

# ధాన్యం తరలింపునకు లారీలను సిద్ధం చేయాలి: గంజాల్ టోల్‌ప్లాజా వద్ద కలెక్టర్ భవేశ్ మిశ్రా తనిఖీ

## -రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 12(భారత శక్తి) జిల్లాలో కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న వరి, మొక్కజొన్న ధాన్యాన్ని సకాలంలో మిల్లులకు తరలించేందుకు అవసరమైన లారీలను సమకూర్చుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం సోన్ మండలం గంజాల్ టోల్‌ప్లాజా వద్ద లారీల సేకరణ ప్రక్రియను ఆయన పరిశీలించారు.



టోల్‌ప్లాజా మీదుగా వెళ్తున్న ఖాళీ లారీలను గుర్తించి, వాటిని ధాన్యం రవాణాకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. లారీ డ్రైవర్లు, యజమానులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి ప్రస్తుత పరిస్థితిని వివరించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు పెరగకుండా వెంటనే వాహనాలను అందుబాటులోకి తేవాలని ఆదేశించారు.

అనంతరం మామడ మండలం న్యూ సాంగ్వి గ్రామ రహదారి వద్ద లారీల సేకరణ తీరును పరిశీలించిన కలెక్టర్, సిబ్బందికి పలు సూచనలు చేశారు. లారీల సేకరణ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగేందుకు షిఫ్టుల వారీగా సిబ్బందిని నియమించాలని తెలిపారు. విధుల్లో ఉన్న సిబ్బందికి టెంట్లు, కుర్చీలు, త్రాగునీరు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.

వాహనాలను ఆపిన వెంటనే సంబంధిత అధికారుల సమన్వయంతో అవసరమున్న కొనుగోలు కేంద్రాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు పండించిన పంటను రక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ధాన్యం రవాణాలో ఎలాంటి జాప్యాన్నీ సహించబోమని కలెక్టర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, తహసీల్దార్లు సంతోష్, సరిత, శ్రీనివాస్, రెవెన్యూ, రవాణా, పోలీసు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఫార్మర్ రిజిస్ట్రీలో 67.65 శాతం నమోదు పూర్తి : జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) మే12:

జిల్లాలో ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం పురోగతిపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సోమవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో సమీక్ష నిర్వహించారు. రైతుల నమోదు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.




జిల్లాలో మొత్తం 3,12,939 పీపీబీలు (పీపీబిఎస్) ఉండగా, ఇప్పటివరకు 2,11,691 మంది రైతుల నమోదులు పూర్తయ్యాయని, దీంతో ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం 67.65 శాతం పూర్తి అయినట్లు తెలిపారు.

మిగిలిన రైతుల నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రతి అర్హత రైతు వివరాలు నమోదు అయ్యేలా క్షేత్రస్థాయిలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నమోదు ప్రక్రియ నిర్వహించాలని, అవసరమైన సహాయం అందించాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు.

అనంతరం జూన్ 2 నాటికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి గృహప్రవేశాలకు సిద్ధంగా ఉండాలి తహసీల్దార్లు, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.

జిల్లాలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనులను వేగవంతం చేసి జూన్ 2వ తేదీ నాటికి పూర్తి చేసి గృహ ప్రవేశాలకు సిద్ధంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.

ఈ మేరకు నిర్వహించిన సమీక్ష సమావేశంలో తహసీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి జాప్యం లేకుండా పనులు నిరంతరం కొనసాగించేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు.

లబ్ధిదారులకు అవసరమైన నిర్మాణ సామగ్రి, సాంకేతిక సహాయం, ఇతర సదుపాయాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ప్రతి ఇంటి పనుల పురోగతిని క్రమం తప్పకుండా పరిశీలించి సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని తెలిపారు.జూన్ 2 నాటికి అన్ని ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులు గృహ ప్రవేశాలు చేసుకునేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# జనగణన ప్రతి పౌరుడి బాధ్యత -- సమగ్రసమాచారం దేశాభివృద్ధికి పునాది - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, మే 12:



జనగణన ప్రతి పౌరుడి బాధ్యత అని, సమగ్ర మరియు ఖచ్చితమైన సమాచారం దేశాభివృద్ధికి పునాదిగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పేర్కొన్నారు.జనగణనపై ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో మంగళవారం జిల్లా కలెక్టరేట్ నుండి ఐబీ వరకు నిర్వహించిన "జనగణన అవగాహన మారథాన్ వాక్" కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జనగణనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అన్నారు.జిల్లాలోజనగణన ప్రక్రియలో భాగంగా మే 10 వరకు స్వీయ గణన నిర్వహించగా, మే 11 నుంచి ఇంటింటి గణన ప్రక్రియ ప్రారంభమైందన్నారు.ఎన్యూమరేటర్లు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తున్నారని తెలిపారు.జనగణన సిబ్బందికి ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేశామని, ప్రజలు వారికి సహకరించాలని కోరారు. జనగణనలో సేకరించే వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని స్పష్టం చేశారు.జనగణన ద్వారా ప్రభుత్వానికి ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితులపై స్పష్టమైన అవగాహన ఏర్పడి, సంక్షేమ పథకాల రూపకల్పన మరియు అమలులో ఉపయోగపడుతుందని తెలిపారు. దేశ అభివృద్ధికి ఖచ్చితమైన గణాంకాలు ఎంతో అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రతి కుటుంబం సరైన వివరాలు అందించి జనగణన విజయవంతానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు సంగీత, పాండు, అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, రెవెన్యూ,పోలీస్ అధికారులు, తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, ఎన్యూమరేటర్లు, ఆశా వర్కర్లు,వివిధ కళాశాలల విద్యార్థులు, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు, యువత,తదితరులు పాల్గొన్నారు.

# చింతన్ శివిర్ భారత క్రీడా భవిష్యత్తుకు దిశానిర్దేశం:పుల్లెల గోపిచంద్, భారత జాతీయ బ్యాడ్మింటన్ జట్టు ప్రధాన కోచ్

రెండు చింతన్ శివిర్లలో భాగస్వామి అయ్యే అవకాశం లభించిన వ్యక్తిగా, భారతీయ క్రీడారంగంలో ఇది అత్యంత సమయానుకూలమైన, ప్రభావవంతమైన చొరవ అని నమ్మకంగా చెప్పగలను. మన దేశ క్రీడా ప్రయాణంలో మనం ఒక ముఖ్య ఘట్టంలో ఉన్నాం---ఇక్కడ సంకల్పం, పెట్టుబడి, ప్రేరణ మునుపెన్నడూ లేని విధంగా ఒకచోట కలిశాయి.



గడిచిన దశాబ్ద కాలంలో, నరేంద్ర మోదీ నాయకత్వంలో, భారతదేశంలో క్రీడలు అట్టడుగు స్థాయి నుంచి ప్రధాన స్రవంతిలోకి వచ్చాయి. క్రీడల ప్రాముఖ్యత గురించి దేశవ్యాప్తంగా స్పష్టమైన అవగాహన ఏర్పడింది--- క్రీడలు కేవలం పోటీల కోసమే కాదు, ఆరోగ్యం, క్రమశిక్షణ, జాతీయ గౌరవానికి చిహ్నాంగా మారాయి. నేడు, మనం ఎంతో విస్తృతమైన, వైవిధ్యమైన వ్యవస్థను చూస్తున్నాం: రాష్ట్ర ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలు, సమాఖ్యలు, క్షేత్రస్థాయి సంస్థలన్నీ క్రీడల అభివృద్ధిలో చురుగ్గా పాల్గొంటున్నాయి.

ఈ భాగస్వాములందరినీ ఒకే వేదికపైకి తీసుకురావడమే చింతన్ శివిర్ను ప్రత్యేకమైనదిగా మారుస్తుంది. క్రీడలు వాటి స్వభావరీత్యా తయారీ, వినోదం, ఫిట్నెస్, మీడియా, విద్య వంటి అనేక రంగాలతో ముడిపడి ఉన్నాయి. దీర్ఘకాలిక విజయానికి అవసరమైన ఉమ్మడి దార్శనికతను రూపొందిస్తూ, వివిధ రంగాలను అనుసంధానించడంలో ఈ శివిర్ సహాయపడుతుంది.

ఇది దేశ సమష్టి దృక్పథాన్ని ముందుకు తీసుకురావడమే కాదు, వివిధ రాష్ట్రాల్లోని ఉత్తమ విధానాలను ప్రదర్శిస్తుంది, తద్వారా వాటిని అనుసరించడానికి, కొత్త ఆవిష్కరణలు చేయడానికి ప్రోత్సహిస్తుంది. చింతన్ శివిర్ కేవలం ఒక సదస్సు మాత్రమే కాదు, అదొక అభ్యాస వ్యవస్థ. ఇది భాగస్వాములు తమ ఆలోచనలను పంచుకోవడానికి, సవాళ్లను అర్థం చేసుకోవడానికి, ఉమ్మడిగా పరిష్కారాలను రూపొందించడానికి అవకాశం కల్పిస్తుంది.

ఇది ఒక శక్తివంతమైన ప్రేరణగా కూడా పనిచేస్తుంది--- విజయగాథలను చాటిచెప్పడమే కాదు, భారత్ లో క్రీడలు కేవలం ఉన్నత స్థాయి పతకాలకే పరిమితం కాదని, అవి భాగస్వామ్యం, సమగ్రత, దేశ నిర్మాణం గురించి కూడా అని చెబుతుంది. ఫిట్ ఇండియా మూవ్మెంట్, అంతర్జాతీయ యోగా దినోత్సవం, సైక్లింగ్ వంటి సామాజిక కార్యక్రమాలు క్రీడలను చూసే విధానాన్ని మార్చడంలో సహాయపడ్డాయి.

ప్రస్తుతం అత్యున్నత స్థాయిలో ప్రతిభ కనబరచడంతో పాటు "అందరికీ క్రీడలు" అనే అంశంపై దృష్టి సారిస్తున్నారు. పతకాల ఆకాంక్ష, ప్రజల భాగస్వామ్యం అనేవి ఇకపై వేర్వేరు అంశాలు కావు---అవి ఒకే ప్రయాణంలో భాగాలు. శ్రీనగర్లో ఈ శివిర్ను నిర్వహించడం దీనికి మరింత ప్రాముఖ్యతను చేకూర్చింది.

ఆ నగర ప్రశాంతమైన అందం కేవలం ఒక అందమైన నేపథ్యాన్ని మాత్రమే కాదు, లోతైన ఆలోచనలకు అవసరమైన ప్రశాంతతను కూడా అందిస్తుంది---ఇది అర్థవంతమైన చర్చలకు చాలా ముఖ్యం. ఈ చింతన్ శివిర్ సాధించిన ఒక ముఖ్యమైన ఫలితం 'శ్రీనగర్ ఖేల్ సంకల్ప్'ను ఆమోదించడం. ఈ సంకల్పం కేవలం ఒక ఉద్దేశమే కాదు---ఇది భారతీయ క్రీడల్లోని భాగస్వాములందరి ఆకాంక్షలను ఏకం చేసే ఒక చట్రం. ఉమ్మడి లక్ష్యాలు, ప్రాధాన్యతలు, బాధ్యతలను స్పష్టంగా వివరించడం ద్వారా, ఇది విడివిడిగా కాకుండా కలిసి పనిచేయడాన్ని ప్రోత్సహించే ఒక ప్రణాళికను సిద్ధం చేస్తుంది.

ప్రభుత్వాలు, సమాఖ్యలు, ప్రైవేట్ రంగాలు, పౌర సమాజం వంటి విభిన్న భాగస్వాములందరినీ ఒకే తాటిపైకి తీసుకురావడమే శ్రీనగర్ ఖేల్ సంకల్ప అసలైన బలం. భారతదేశ క్రీడారంగ అభివృద్ధి అనేది విడివిడి ప్రయత్నాల వల్ల సాధ్యం కాదనే విషయాన్ని ఇది బలపరుస్తుంది. బదులుగా, వనరులు, జ్ఞానం, నైపుణ్యాన్ని ఒకచోట చేర్చి, సమన్వయంతో, సహకారంతో ముందుకు సాగాలి.

2036 ఒలింపిక్ క్రీడల నాటికి ప్రపంచంలోని మొదటి 10 దేశాలలో ఒకటిగా నిలవాలనే భారతదేశ దీర్ఘకాలిక లక్ష్యాన్ని సాధించాలంటే ఈ సమన్వయం చాలా కీలకం. ప్రపంచ స్థాయి అథ్లెట్లను తయారు చేయాలంటే కేవలం ప్రతిభ ఉంటే సరిపోదు; క్షేత్రస్థాయిలో ప్రతిభను గుర్తించడం, శాస్త్రీయ శిక్షణ, మౌలిక సదుపాయాలు, అత్యుత్తమ కోచింగ్, పోటీల అనుభవం, నిరంతర ఆర్థిక, సంస్థాగత మద్దతు వంటి ఒక పరిపూర్ణమైన వ్యవస్థ అవసరం. ఈ సంకల్పం ఈ అంశాలన్నింటినీ ఒక సమగ్ర వ్యవస్థగా అనుసంధానించే వ్యూహాత్మక బంధంగా పనిచేస్తుంది.

ఈ చర్చల నుంచి స్పష్టంగా కనిపిస్తున్న విషయం ఏమిటంటే, ఈ మొత్తం వ్యవస్థలో ఉన్న ఆశావాదం. భారతదేశ క్రీడా భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని, సహకారం ద్వారా మనం ఒక బలమైన, సమగ్రమైన, అత్యుత్తమ ప్రదర్శన కనబరిచే క్రీడా సంస్కృతిని నిర్మించగలమని అందరూ బలంగా నమ్ముతున్నారు.

చింతన్ శివిర్ అనేది అనేక విధాలుగా ఒక వినూత్న ప్రయోగం---కానీ అది ఇప్పటికే విజయవంతమని రుజువు చేసుకుంటోంది. ఇది చర్చలు, సమన్వయం, పరస్పర అవగాహన ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది. భారతదేశం వంటి వైవిధ్యభరితమైన దేశానికి, ఇలాంటి వేదికలు కేవలం ప్రయోజనకరమైనవి మాత్రమే కాదు, అవి అత్యవసరం కూడా.

ప్రపంచ క్రీడా వేదికపై మన ఆశయాలను నిజం చేసుకోవాలంటే, ఈ చర్చలు కొనసాగాలి---వాటికి సమష్టి చర్యల మద్దతు ఉండాలి. శ్రీనగర్ ఖేల్ సంకల్పం మనకు ఆ మార్గాన్ని చూపిస్తుంది. చింతన్ శివిర్ మనకు ఆ వేదికను అందిస్తుంది. ఇవి రెండూ కలిసి, భారతదేశ క్రీడా ఆకాంక్షలను స్థిరమైన ఒలింపిక్ విజయాలుగా మార్చడానికి ఒక బలమైన పునాదిని అందిస్తాయి.

# మొక్కజొన్న, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఇబ్బందులు కలుగకూడదు: రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, మే 12(భారత శక్తి) మొక్కజొన్న, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.





మంగళవారం, సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్రంలో వరి, మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియపై పలువురు మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, తదితర ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాదు నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, మొక్కజొన్న, వరి పంటల కొనుగోలులో రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. ధాన్యం కొనుగోలు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. హమాలీలు, గన్ని సంచులు, ధాన్యం తరలింపునకు లారీలు, ధాన్యం నిల్వ చేయడానికి తగిన స్థలాల కొరత లేకుండా చూడాలన్నారు. ధాన్యం సరఫరాకు అవసరమైతే లారీలతో పాటుగా ట్రాక్టర్లను కూడా వినియోగించుకోవాలన్నారు. ధాన్యం తరలింపుకు సంబంధించి లారీల కాంట్రాక్టర్లు అలసత్వం వహిస్తే వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధాన్యం లోడింగ్, అన్ లోడింగ్ ప్రక్రియకు అవసరమైతే స్థానిక హమాలీలను నియమించుకోవాలని పేర్కొన్నారు. రైతుల నుంచి ధాన్యం సేకరించిన వెంటనే వారికి రశీదులు ఇవ్వాలన్నారు. అకాల వర్షాల వల్ల రైతులు తమ పంటలు నష్టపోకుండా చూడాలన్నారు. వాతావరణ సమాచారం ఎప్పటికప్పుడు రైతులకు చేరవేసేలా తగు చర్యలు చేపట్టాలన్నారు. కలెక్టర్లందరూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను స్వయంగా పర్యవేక్షిస్తూ ఉండాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఇబ్బందులు కలిగితే ఎట్టిపరిస్థితుల్లో సహించేది లేదని స్పష్టం చేశారు.

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నుంచి ఈ వీసీలో పాల్గొన్నారు.

వీసీ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మొక్కజొన్న, వరి పంటల కొనుగోలు సాఫీగా పూర్తి చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో వేగం పెంచాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల నుంచి అన్లోడింగ్ పాయింట్ లు దగ్గర్లో ఉంటే ట్రాక్టర్ల ద్వారా ధాన్యం సంచులు తరలించే విధంగా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సంచులు నిల్వ ఉంచరాదని పేర్కొన్నారు. ధాన్యం తూకం, తరలింపులో ఎట్టి పరిస్థితుల్లో రైతుల నుంచి డబ్బులు వసూలు చేయరాదని హెచ్చరించారు.

ఈ వీసీ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, పౌర సరఫరాల అధికారి, మేనేజర్ లు రాజేందర్, సుధాకర్, డిఎం మార్క్ ఫెడ్ మహేష్, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కోఠి ఉమెన్స్ కళాశాల లో సైన్స్ బ్లాక్ ను ప్రారంభించిన టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

## - పాల్గొన్న కార్పొరేషన్ చైర్మెన్ లు కాల్వ సుజాత, మెట్టు సాయి కుమార్

సంగారెడ్డి,భారతశక్తి ప్రతినిధి, మే 12:

తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ టీజీఐఐసి చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం(కోటి ఉమెన్స్ కళాశాల) లో నూతనంగా నిర్మించిన సైన్స్ బ్లాక్ ను ప్రారంభించారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమం లో నిర్మలా జగ్గారెడ్డి తో పాటు కార్పొరేషన్ చైర్మెన్ లు కాల్వ సుజాత, మెట్టు సాయి కుమార్ లు పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని చారిత్రాత్మక కోటి మహిళా విశ్వవిద్యాలయంలో నూతన సైన్స్ బ్లాక్‌ను చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు.మహిళా విద్యార్థినులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించే లక్ష్యంతో, ఈ నూతన బ్లాక్‌లో ఆధునిక ల్యాబ్ సదుపాయాలు ఏర్పాటు చేశారు.



కోటి ఉమెన్స్ కాలేజీని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంగా పేరు మారుస్తూ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ మార్పులో భాగంగానే కళాశాలలో విద్యా ప్రమాణాలను పెంచడానికి కొత్త భవనాల నిర్మాణాలను చేపడుతున్నారు.ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ విద్యార్థినుల అభివృద్ధికి మరియు మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రాముఖ్యతను వివరించారు.మహిళా విద్యలో కోటి ఉమెన్స్ కళాశాలకున్న విశిష్ట చరిత్రను గుర్తుచేశారు. ప్రభుత్వం మహిళా విశ్వవిద్యాలయంగా దీనిని అప్‌గ్రేడ్ చేయడం ద్వారా మరిన్ని నిధులు, మౌలిక వసతులు సమకూరుస్తోందని తెలిపారు.ఈ సందర్భంగా కార్పొరేషన్ చైర్మెన్ లను వైస్ ఛాన్సలర్ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సూర్య ధనంజయ్, రిజిస్ట్రార్ మరియు ఇతర బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

# జర్మన్ భాషపై పట్టు సాధిస్తే ప్రపంచ స్థాయి అవకాశాలు

## ---- ట్రిపుల్ విన్ ప్రోగ్రామ్‌ను విజయవంతం చేయాలి
## ----- నర్సులకు మంత్రి వివేక్ వెంకటస్వామి పిలుపు

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 12 ( భారత శక్తి ) : టామ్‌కామ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ట్రిపుల్ విన్ ప్రోగ్రామ్‌లో భాగంగా శిక్షణ పొందుతున్న నర్సులతో రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి మంగళవారం టూరిజం ప్లాజాలో ముఖాముఖి నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,జర్మనీలో పని చేయడం ఒక పెద్ద అవకాశం మాత్రమే కాదు ఒక ఛాలెంజ్ కూడా అని అన్నారు.కొత్త భాష, కొత్త వాతావరణం,కొత్త విధానాలకు అలవాటు పడాల్సి ఉంటుందని, అయితే కష్టపడి నేర్చుకుంటే విజయాన్ని సాధించవచ్చని తెలిపారు.“నర్సులు రోగులకు ఇచ్చే ధైర్యం, నమ్మకంతోనే సగం వ్యాధి తగ్గిపోతుంది. మీ పాత్ర ఎంతో గొప్పది” అని మంత్రి పేర్కొన్నారు.టామ్‌కామ్ ద్వారా యువతకు అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలు కల్పిస్తున్నామని, ఇది కేవలం ప్రారంభం మాత్రమే అని అన్నారు.ఈ బ్యాచ్ జర్మనీలో మంచి ప్రతిభ కనబరిస్తే, భవిష్యత్తులో మరింత మంది తెలంగాణ యువతకు అవకాశాలు వస్తాయని తెలిపారు.ఈ సందర్భంగా అంతర్జాతీయ నర్సింగ్ డే శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి, నర్సింగ్ వృత్తి ఎంతో గొప్పదని కొనియాడారు.జర్మన్ భాషపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించిన మంత్రి, డాక్టర్లు సూచించిన మందులను రోగులకు సరిగ్గా అందించేందుకు కమ్యూనికేషన్ చాలా కీలకమని చెప్పారు. ప్రస్తుతం ఆన్‌లైన్ ద్వారా కూడా భాషలను సులభంగా నేర్చుకునే అవకాశాలు ఉన్నాయని వివరించారు.తన వ్యాపార అనుభవాలను గుర్తుచేసుకుంటూ,“నేను కేవలం ఐదు లక్షల రూపాయలతో వ్యాపారం ప్రారంభించాను.మద్రాస్‌లో బ్యాంక్ లోన్ కోసం



వెళ్లినప్పుడు భాష తెలియక ఇబ్బంది పడ్డాను.అప్పుడు భాష ప్రాధాన్యత నాకు అర్థమైంది” అని తెలిపారు.

తమిళనాడులో విజయ్ ఉదాహరణను ప్రస్తావిస్తూ, ఆధునిక టెక్నాలజీ, సోషల్ మీడియా, కమ్యూనికేషన్ నైపుణ్యాలను సమర్థంగా ఉపయోగించుకుంటే గొప్ప విజయాలు సాధించవచ్చని చెప్పారు.ప్రతిరోజూ కనీసం గంట సమయం కేటాయించి తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని, జర్మన్ పుస్తకాలు చదివే స్థాయికి ఎదగాలని నర్సులకు సూచించారు.అంతేకాక టామ్‌కామ్ కార్యక్రమాల కోసం రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించిందని వెల్లడించిన మంత్రి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి రాష్ట్రంలో మరిన్ని నర్సింగ్ కళాశాలలు, సీట్ల పెంపుపై చర్చిస్తానని హామీ ఇచ్చారు.

# ఫిర్యాదులపై తక్షణమే స్పందించి సత్వర న్యాయం జరుగుతుందనే నమ్మకం కల్పించాలి : మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 12 ( భారత శక్తి ) : బాధితులు ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి,సత్వర న్యాయం జరుగుతుందనే నమ్మకం కల్పించాలని మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ పేర్కొన్నారు. మంగళవారం మంచిర్యాల జోన్ పరిధిలోని సీసీసీ నస్పూర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. సీసీసీ నస్పూర్ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న డీసీపీకి అధికారులు మొక్కలను అందజేసి స్వాగతం పలికారు.అనంతరం స్టేషన్ పరిసరాలను పరిశీలించిన డీసీపీ, స్టేషన్ రిసెప్షన్, సీసీటీఎన్ఎస్ సిబ్బంది, ఇతర పోలీస్ సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు.అలాగే స్టేషన్ నిర్వహణకు సంబంధించిన రికార్డులు, రౌడీ షీటర్లు, అనుమానితుల వివరాలు, ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న కేసుల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది సమస్యలను కూడా డీసీపీ అడిగి తెలుసుకున్నారు.డీసీపీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్, వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ విజిబుల్ పోలీసింగ్ చేపట్టాలని సూచించారు.ప్రతి కానిస్టేబుల్‌కు కేటాయించిన కాలనీలు,గ్రామాలను సందర్శించి ప్రజలు,యువతతో మాట్లాడి శాంతిభద్రతలకు సంబంధించిన సమస్యలను తెలుసుకోవాలని



తెలిపారు.అలాగే ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని,ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచి ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించేలా చూడాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలపై నిఘా ఉంచాలని తెలిపారు.కళాశాలలు, పాఠశాలల పరిసరాల్లో పొగాకు ఉత్పత్తుల విక్రయాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని డీసీపీ అధికారులు, సిబ్బందికి ఆదేశించారు. ఈ తనిఖీల్లో మంచిర్యాల రూరల్ సీఐ రవీందర్, ఎస్ఐ ప్రశాంత్ పాల్గొన్నారు.

# విద్యా వారోత్సవాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్


కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) మే12: ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల తొలి రోజు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సోమవారం పాల్వంచ మండలం భవానిపేట్ తాండా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యా వారోత్సవాల సందర్భంగా నిర్వహించనున్న సమ్మర్ క్యాంప్ ఈ నెల 11వ తేదీ నుండి 25వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. కేజీబీవీ విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ప్రతిభ, నైపుణ్యాలను మరింత అభివృద్ధి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం విద్యా రంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నామని పేర్కొన్నారు.విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ ప్రతిభ కనబరచాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్‌కు బలమైన పునాది వేయడంలో కీలక పాత్ర పోషించాలని అన్నారు.విద్యార్థినులు నాణ్యమైన విద్యను అందిపుచ్చుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విద్య కేవలం



పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా వ్యక్తిత్వ వికాసం, క్రమశిక్షణ, నైపుణ్యాభివృద్ధికి దోహదపడాలని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు, నాణ్యమైన బోధన అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు.విద్యా వారోత్సవాల ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రదర్శనలను తిలకించి అభినందించారు.ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ జయరాజ్ పాల్వంచ, తాసిల్దార్ జనార్ధన్, డిఎల్పిఓ శ్రీనివాస్, ఎమ్ఈఓ, ప్రిన్సిపల్ మహిషా, డిఈసీఓ సుకన్య సంబంధిత శాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు: మున్సిపల్ మేయర్ ధరణి మధు

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 12 ( భారత శక్తి ) : మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 23వ డివిజన్లో గల హనుమాన్ దేవాలయంలో హనుమాన్ జయంతి పురస్కరించుకొని మంగళవారం రోజున మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధరణి మధు సుజాత దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలకు విచ్చేసిన మేయర్ దంపతులను డివిజన్ కార్పొరేటర్ కర్రు శంకర్ శాలువాతో సత్కరించడం జరిగింది. అనంతరం మేయర్ ధరణి మధు మాట్లాడుతూ ఆంజనేయుని అనుగ్రహం ప్రతి ఒక్కరి మీద ఉండాలని అలాగే రాష్ట్ర ప్రజలు, మంచిర్యాల నియోజకవర్గ ప్రజలు అందరూ సంతోషంగా ఉండాలని కోరుకుంటూ ముఖ్యంగా స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆరోగ్యం బాగుండాలని కోరడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సూర్యనారాయణ మూర్తి,హనుమాన్ స్వాములు,స్థానిక



కాంగ్రెస్ నాయకులు,భక్తులు పాల్గొన్నారు.హనుమాన్ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని హమాలివాడలో గల శ్రీ భక్తాంజనేయ షిరిడి సాయి దేవాలయంలో మంగళవారం రోజున ఆలయ అర్చకులు సంఘ సంతోష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంజనేయ స్వామి వారికి ధూపదీప నైవేద్యాలతో పాటు ప్రత్యేక అభిషేకాలు, దీపారాధన నిర్వహించారు.హనుమాన్ మాలధారణ స్వాములు హనుమాన్ చాలీసా పారాయణం చేపట్టారు. అనంతరం భజన కార్యక్రమంతో ఆ ప్రాంతమంతా శ్రీరామ స్మరణతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష



జగిత్యాల, మే 12 (భారతశక్తి ప్రతినిధి):

ధర్మపురి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వ్యక్తికి కోర్టు రెండు రోజుల జైలు శిక్ష విధించింది.

ధర్మపురి ఎస్సై జి. మహేష్ తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దపెల్లి జిల్లా గోపాలరావుపేటకు చెందిన శనిగారపు రాకేష్ (28) రెండు రోజుల క్రితం పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడ్డాడు. పరీక్షల్లో అతడు నిర్దేశిత మోతాదుకు మించి 200 మిల్లీగ్రాముల ఆల్కహాల్ సేవించినట్లు గుర్తించారు.

దీంతో పోలీసులు అతడిని ధర్మపురి ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచగా, మెజిస్ట్రేట్ రెండు రోజుల జైలు శిక్ష విధించారు. అనంతరం కోర్టు ఆదేశాల మేరకు అతడిని జగిత్యాల సబ్ జైలుకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

# వేసవి శిబిరాలతో విద్యార్థుల్లో నైపుణ్యాలు పెరుగుతాయి: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.



నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 12(భారత శక్తి) వేసవి శిబిరాలతో విద్యార్థుల్లో నైపుణ్యాలు పెరుగుతాయని జిల్లా కలెక్టర్ కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మంగళవారం, పట్టణంలోని జుమ్మెరాత్ పేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వేసవి శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్, పిల్లలతో ముచ్చటించి వారి వివరాలు, జీవిత లక్ష్యాలు ఏంటో అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు సమ్మర్ క్యాంప్ కి రావాలని చెప్పారు. సమ్మర్ క్యాంపులో ఆటలు, పాటలు, యోగ, డ్యాన్స్, ఇతర అంశాల్లో శిక్షణ ఇస్తారని వివరించారు. పిల్లలంతా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు. వేసవి శిబిరాలతో పిల్లల నైపుణ్యాల పెరుగుదలతో పాటు, వారిలో దాగి ఉన్న ప్రతిభ బయట పడుతుందన్నారు. ఉపాధ్యాయులు, శిక్షకులు, వేసవి శిబిరాలకు వచ్చే విద్యార్థులకు అన్ని విషయాలు చక్కగా నేర్పించాలని వివరించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. పదవ తరగతి పరీక్షల్లో అనుత్తీర్ణులైన విద్యార్థులకు ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాన్ని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడుతూ, అందరూ ఖచ్చితంగా ఉత్తీర్ణత సాధిస్తారని, అధైర్య పడవద్దని ప్రోత్సహించారు. ఆయా సబ్జెక్టులు శ్రద్ధగా చదువుకొని ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఎటువంటి సందేహాలు ఉన్న ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులతో మాట్లాడుతూ, విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని అన్నారు. వారి భయాలు, సందేహాలు తొలగించి, వారిని ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈఓ భోజన్న, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేసిన కామారెడ్డి కాంగ్రెస్ నాయకులు

## -అధికార దుర్వినియోగానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ ఆగ్రహం

కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) మే12: కామారెడ్డి పట్టణంలోని ఇందిరా చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేస్తూ కాంగ్రెస్ నాయకులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.కేంద్రమంత్రి బండి సంజయ్ దిష్టిబొమ్మ దహన కార్యక్రమాన్నీ పోలీసులు అడ్డుకున్నారు. పోలీసుల కాంగ్రెస్ పార్టీ తోపులాటల మధ్యలో బండి సంజయ్ దిష్టిబొమ్మ, దహనం చేశారు.బండి సంజయ్ తన పదవిని అడ్డుపెట్టుకుని కేసులను ప్రభావితం చేయాలని చూస్తున్నారని ఆరోపిస్తూ కాంగ్రెస్ శ్రేణులు ఆగ్రహావేశాలతో నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఐరేనీ సందీప్ మాట్లాడుతూకేంద్ర మంత్రి బండి సంజయ్ వెంటనే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.బండి సంజయ్ కుమారుడు బండి భగీరథపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో వెంటనే అరెస్ట్ చేసి పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కేంద్రంలో ఉన్న అధికారాన్ని ఉపయోగించి పోలీసులపై ఒత్తిడి తీసుకువచ్చి కేసును పక్కదారి పట్టించే ప్రయత్నం జరుగుతోందని ఆయన ఆరోపించారు. హనీట్రాప్ కేసుల పేరుతో అసలు అంశాన్ని మళ్లించే కుట్ర జరుగుతోందని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో అందరికీ ఒకే న్యాయం ఉండాలని, కానీ బీజేపీ పాలనలో అధికారంలో ఉన్నవారికి ఒక న్యాయం, సామాన్య ప్రజలకు మరో న్యాయం జరుగుతోందని తీవ్రంగా విమర్శించారు.కేంద్ర మంత్రిగా ఉండి అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ బాధితులపైనే కేసులు పెట్టించే పరిస్థితి తీసుకురావడం దుర్మార్గమని అన్నారు.బండి సంజయ్ మంత్రి పదవిలో ఉన్నంత వరకు ఈ కేసులో నిష్పక్షపాత దర్యాప్తు జరగదని, వెంటనే ఆయనను పదవి నుండి తొలగించాలని కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోనె శ్రీనివాస్, కామారెడ్డి రూరల్ అధ్యక్షులు రాజా గౌడ్, రామాగౌడ్, గుడుగుల శ్రీనివాస్, రామ్మోహన్, కాళ్ల గణేష్, అజ్మత్, ఆనందరావు, గ్యార సాయిలు, అంజద్, లడ్డు, కళ్లెం సత్యం, భూమణి బాలరాజు, వల్పిశెట్టి శెట్టి భాస్కర్, అన్వర్ అహ్మద్, జావిద్, గీరెడ్డి మహేందర్ రెడ్డి, మీసాల రమేష్, సాయిలు, ప్రభాకర్, హనుమాన్ల రాము, భరత్ టింకు, సుఫియాన్, వడ్ల సురేష్, దువల నరేష్, శేఖర్, పటేల్ కుమార్, ఫణీంద్ర, హనుమాన్ల రవి, శంకర్, ప్రవీణ్, అద్నాన్, అర్ఫాత్, లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయ కార్యదర్శి లక్కపత్తిని గంగాధర్, తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

MOVIE TIME

# రేపిస్టులను సమర్థించడం సిగ్గుచేటు



- బండి సంజయ్ కుమారుడి ఘటనపై సింగర్ చిన్మయి రియాక్ట్

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ కేసు రాజకీయంగా సంచలనంగా మారింది. ఈ కేసుపై తాజాగా సింగర్ శ్రీపాద చిన్మయి రియాక్ట్ అయ్యింది. సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టింది. ఓ పదిహేడేళ్ల బాలిక హనీ ట్రాప్ చేసిందంటూ నిందలు వేయడం దారుణం. బాధితురాలి పేరు, అడ్రస్, ఆమె ఫ్యామిలీ వివరాలు మొత్తం బయటపెట్టడం సిగ్గుచేటు. పోక్సో కేసులోని అన్ని రూల్స్‌ను ఉల్లంఘించడమే అవుతుంది. కెమెరాల సాక్షిగానే నిందితుడు భౌతిక దాడులు, వేధింపులకు పాల్పడినట్లు స్పష్టంగా ఆధారాలు కనిపిస్తున్నాయి. వీటన్నింటిపై ప్రజలు ప్రశ్నించడం పక్కనపెట్టి నిందితుడిని సమర్థిస్తున్నారు. నచ్చిన దుస్తులు ధరించిన మహిళలను వేశ్యలుగా పిలిచే వేధింపుల సంస్కృతి పోవాలి. రాజకీయాల్లో ఉన్న మహిళలు సైతం రేపిస్టులను సమర్థిస్తూ మాట్లాడటం మన దౌర్భాగ్యం" అంటూ సింగర్ చిన్మయి తన పోస్ట్‌లో మండిపడింది. ఈ ట్వీట్‌లో బండి సంజయ్, భగీరథ్ పేర్లను చిన్మయి ప్రస్తావించకపోవడం గమనార్హం.



## త్రిషకు మరో బంపర్ ఆఫర్..

విజయ్ సీఎం అయ్యాక త్రిష మూవీ కరుప్పు విడుదలకు సిద్ధమవగా ఈ చెన్నై క్వీన్ మరో బంపర్ ఆఫర్ అందుకున్నట్లు సమాచారం. కమల్‌హాసన్, రజనీకాంత్ హీరోలుగా నెల్సన్ దర్శకత్వంలో ఓ మల్టీస్టారర్ మూవీ తెరకెక్కుతోంది. ఈ సినిమాలో హీరోయిన్ రోల్ కోసం డైరెక్టర్ నెల్సన్ త్రిషను సంప్రదించాడట. ఇద్దరు సూపర్ స్టార్స్ కలిసి చేస్తోన్న సినిమా కావడంతో త్రిష గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందట. ఏకంగా రూ.12 కోట్ల రెమ్యూనరేషన్ అడిగినట్లు కోలీవుడ్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. కాగా సూర్య కరుప్పు మూవీ కోసం త్రిష రూ.ఐదు కోట్ల వరకు రెమ్యూనరేషన్ అందుకున్నట్లు టాక్ వినిపిస్తోంది. కమల్, రజనీ సినిమా కోసం రెమ్యూనరేషన్‌ను డబుల్ చేయడం హాట్ టాపిక్‌గా మారింది. అనిరుధ్ మ్యూజిక్ అందిస్తుండగా కమల్‌హాసన్ నిర్మాతగా వ్యవహరించబోతున్నాడు.



## భర్తతో మౌనీరాయ్ విడాకులు?

బాలీవుడ్‌తో పాటు దక్షిణాదిలో సినిమాల కంటే స్పెషల్ సాంగ్స్‌తోనే ఎక్కువగా ఫేమస్ అయ్యింది మౌనీరాయ్. కేజీఎఫ్ 2, రన్, లవ్ సెక్స్ ఔర్ దోఖా 2తో పాటు పలు సినిమాల్లోని ప్రత్యేక గీతాల్లో తన గ్లామర్ మెరుపులతో ఆకట్టుకుంది. తాజాగా ఆమె వార్తల్లో నిలిచింది. భర్త సూరజ్ నంబియార్ నుంచి ఈ బ్యూటీ విడాకులు తీసుకోబోతున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ రూమర్ల నడుమ భర్తతో కలిసి దిగిన ఫొటోలన్నింటిని సోషల్ మీడియా నుంచి డిలీట్ చేసింది. సూరజ్‌ను అన్‌ఫాలో కూడా చేసింది. దీంతో విడాకులు తీసుకోవడం కన్ఫామ్ అని నెటిజన్లు పేర్కొంటున్నారు. అయితే ఈ రూమర్లపై మౌనీరాయ్ రియాక్ట్ కాలేదు. సూరజ్ కూడా పెళ్లి ఫొటోలను డిలీట్ చేశాడని టాక్. కాగా చిరంజీవి మూవీ విశ్వంభరతో త్వరలోనే మౌనీరాయ్ టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతుంది.



## ఓటీటీలోకి సిస్టమ్..

సోనాక్షి సిన్హా, జ్యోతిక హీరోయిన్లుగా నటిస్తున్న బాలీవుడ్ మూవీ సిస్టమ్ థియేటర్లను స్కిప్ చేస్తూ నేరుగా ఓటీటీలో రిలీజ్ కాబోతుంది. ఈనెల 22 నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ మూవీ స్ట్రీమింగ్ కాబోతుంది. మంగళవారం మేకర్స్ సిస్టమ్ ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. పలుకుబడి, అధికారానికి.. న్యాయానికి మధ్య నెలకొన్న సంఘర్షణతో ఈ ట్రైలర్ ఆసక్తికరంగా సాగింది. పవర్ ముందు నిజం నిలబడగలదా? న్యాయం గెలుస్తుందా? అనే అంశాలతో మూవీ తెరకెక్కినట్లు తెలుస్తోంది. నేహా అనే యువ లాయర్‌గా సోనాక్షి సిన్హా కనిపించబోతుంది. కోర్టు వ్యవహారాలు తెలిసిన స్టెనోగ్రాఫర్‌గా జ్యోతిక నటిస్తోంది. ఈ మూవీలో బాలీవుడ్ సీనియర్ డైరెక్టర్ అశుతోష్ గోవారికర్ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. కోర్ట్ రూమ్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమాకు అశ్విని అయ్యర్ తివారీ దర్శకత్వం వహించారు.



## సామాన్యుడు థియేటర్లకు వస్తలేడు..

- టాలీవుడ్ తప్పులను గ్రహించాలి.. రాహుల్ రామకృష్ణ ట్వీట్ వైరల్

సమ్మర్ వచ్చినా ప్రేక్షకులు థియేటర్లలో సందడి చేయకపోవడంపై కమెడియన్ రాహుల్ రామకృష్ణ స్పందించారు. ఎండలు, ట్రాఫిక్, పార్కింగ్ కష్టాలు, పెరిగిన పెట్రోల్ ధరలు, థియేటర్లలో ఉండే భారీ స్నాక్స్ రేట్లు వీటన్నింటిని దాటుకొని అలసిపోయిన సామాన్యుడు థియేటర్లకు రావాలంటే మంచి కథలతో సినిమాలు తీయాలి. లేదంటే థియేటర్లను అన్ని ఇలానే ఖాళీగా దర్శనమిస్తాయి. సినిమా క్రాఫ్ట్ టెక్నిక్స్‌ను అర్థం చేసుకునే నాలెడ్జ్ ఆడియెన్స్‌కు లేదనే భ్రమల నుంచి బయటపడాలి. భారీగా పెరిగిన టికెట్ రేట్లపై పునరాలోచించుకోవాలి. అని రాహుల్ రామకృష్ణ పేర్కొన్న ట్వీట్ వైరలవుతోంది.

# 'జైలు' శిక్షకే కాదు.. సంస్కరణకూ వేదిక కావాలి

* చంచల్‌గూడలో 'ఫీల్ ది జైల్', మ్యూజియం ప్రారంభం
* పరివర్తన దిశగా అడుగులు పడాలి: గవర్నర్ శివప్రతాప్ శుక్లా

హైదరాబాద్, మే 12 (భారత శక్తి) : సమాజ అభ్యున్నతిలో శిక్షతో పాటు సంస్కరణ కూడా అంతే ముఖ్యమని రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా అభిప్రాయపడ్డారు. జైళ్లు కేవలం నేరస్థులను బంధించే గదులు కాకుండా.. ఆత్మపరిశీలన, వ్యక్తిత్వ వికాసం, నూతన జీవితానికి నాంది పలికే పునరావాస కేంద్రాలుగా రూపాంతరం చెందాలని ఆయన ఆకాంక్షించారు. మంగళవారం హైదరాబాద్ చంచల్‌గూడలోని రాష్ట్ర కారాగార శిక్షణ సంస్థలో 'ఫీల్ ది జైల్' (జైలు అనుభవం) కార్యక్రమంతో పాటు 'జైలు మ్యూజియం'ను ఆయన ప్రారంభించారు.

**గతాన్ని తలపిస్తూ.. మార్పును చూపిస్తూ..**

ప్రారంభోత్సవం అనంతరం గవర్నర్ మ్యూజియంలోని పలు విభాగాలను సందర్శించారు. నిజాం కాలం నాటి జైలు వ్యవస్థ, నాగార్జున సాగర్ డ్యాం నిర్మాణంలో ఖైదీలు అందించిన శ్రమశక్తి, చారిత్రక నేపథ్యం ఉన్న దాశరథి, రామదాసులను బంధించిన జైలు గదుల నమూనాలను ఆయన ఆసక్తిగా తిలకించారు. ఖైదీల నైపుణ్యంతో తయారైన ఉత్పత్తులను, జైలు అభివృద్ధి పథాన్ని వివరించే ప్రదర్శనను పరిశీలించారు. ఖైదీల్లో సత్ప్రవర్తన పెంపొందించేందుకు రూపొందించిన 'వాల్మీకి' డాక్యుమెంటరీని ఈ సందర్భంగా ప్రదర్శించారు.

**ప్రతీకారం నుంచి పరివర్తన వైపు..**

సభలో గవర్నర్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు:

* నైతిక బాధ్యత: తప్పు చేసిన వారిలో మార్పు తీసుకురావడం సమాజం యొక్క బాధ్యత. గతంలో తాను ఉత్తరప్రదేశ్ జైళ్ల శాఖ మంత్రిగా పనిచేసిన అనుభవాలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.
* కీలక అడుగు: మ్యూజియంలోని పాత సంకెళ్లు గత కఠిన వ్యవస్థకు గుర్తులైతే.. ఖైదీల నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు 'ప్రతీకారం నుంచి పరివర్తన' దిశగా సాగుతున్న మార్పుకు నిదర్శనాలని పేర్కొన్నారు.




యువతకు పాఠం: 'ఫీల్ ది జైల్' ద్వారా స్వేచ్ఛ విలువను, చట్టం పట్ల గౌరవాన్ని యువత తెలుసుకోవచ్చని, ఇది ఒక వినూత్న విద్యా కార్యక్రమమని కొనియాడారు.

**కొత్త అధ్యాయం: సౌమ్య మిశ్రా**

తెలంగాణ కారాగార శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా మాట్లాడుతూ.. రాష్ట్ర కారాగార శాఖలో ఈ ప్రయోగాత్మక కార్యక్రమాలు ఒక కొత్త అధ్యాయానికి నాంది పలుకుతాయని పేర్కొన్నారు. శిక్షతో పాటు ఖైదీల పునర్నిర్మాణానికి తమ శాఖ అత్యంత ప్రాధాన్యతనిస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిజన్స్ ఐజీ ఎన్. మురళి బాబు, డి.ఐ.జి.లు డాక్టర్ డి. శ్రీనివాస్, ఎం. సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# మలక్‌పేట నియోజకవర్గ ఓటర్ల జాబితాపై కసరత్తు

* ప్రీ-ఎస్ఐఆర్ మ్యాపింగ్‌ను వేగవంతం చేయాలి: ఎన్నికల విభాగం ఆదేశం

హైదరాబాద్ మే 12( భారతశక్తి): ఓటర్ల జాబితా ప్రత్యేక సవివర పునర్విమర్శ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా మలక్‌పేట అసెంబ్లీ నియోజకవర్గంలో క్షేత్రస్థాయి పరిశీలన ముమ్మరమైంది. జీహెచ్ఎంసీ కమిషనర్, జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి. కర్ణన్ ఆదేశాల మేరకు 58 మలక్‌పేట నియోజకవర్గ ప్రీ ఎస్ఐఆర్ మ్యాపింగ్ కార్యకలాపాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎన్నికల విభాగం సహాయ కమిషనర్ చంద్రకళ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ఈఆర్ఓలు), సహాయక అధికారులు (ఏఈఆర్ఓలు), బీఎల్ఓ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

**క్షేత్రస్థాయిలో కచ్చితత్వమే లక్ష్యం**

ఓటర్ల డేటా ధృవీకరణలో ఎటువంటి పొరపాట్లు జరగకూడదని ఈ సందర్భంగా అధికారులకు స్పష్టం చేశారు. బూత్ స్థాయి మ్యాపింగ్‌ను సమర్థవంతంగా నిర్వహించాలని, గడువులోగా అన్ని కార్యకలాపాలను పూర్తి చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో బూత్ స్థాయి అధికారుల (బీఎల్ఓ) పనితీరును నిశితంగా పర్యవేక్షించాలని, సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు.

**కీలక అంశాలు:**

* డేటా ధృవీకరణ: ఓటర్ల జాబితాలో ప్రతి వివరూ కచ్చితంగా ఉండేలా చూడాలి.
* బీఎల్ఓల పర్యవేక్షణ: క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే బీఎల్ఓలకు తగిన దిశానిర్దేశం చేయాలి.
* గడువు అమలు: ప్రీ ఎస్ఐఆర్ కార్యకలాపాలన్నింటినీ నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలి.
* నిబంధనల పాటింపు: ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను ప్రతి అడుగులోనూ పాటించడం తప్పనిసరి.

ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా చూడాలని, ఏవైనా సాంకేతిక ఇబ్బందులు ఎదురైతే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.





# వీధి కుక్కల దాడిలో గాయపడిన అద్విక్ ను పరామర్శించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్, మే 12 (భారత శక్తి): నిన్న రాత్రి వీధి కుక్కల దాడిలో అద్విక్ అనే చిన్నారి తీవ్రంగా గాయపడిన ఘటన పట్ల ఆందోళన వ్యక్తం చేసిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, సంఘటన జరిగిన అపార్ట్మెంట్ ప్రాంతాన్ని పర్యటించారు.అనంతరం స్థానిక ప్రజలతో మాట్లాడి ప్రాంతంలో పెరుగుతున్న వీధి కుక్కల సమస్యపై వివరాలు తెలుసుకున్నారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా వెంటనే చర్యలు చేపట్టాలని జీహెచ్ఎంసీ, సంబంధిత అధికారులయిన ఏఎంఓహెచ్ డాక్టర్ దీప్తి, డాక్టర్ యాదగిరి ఏంటమలాజీ ఏఈ రాంబాబులకు సూచించారు. వీధి కుక్కల నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం, ప్రమాదకర ప్రాంతాల్లో నిరంతర పర్యవేక్షణ ఏర్పాటు చేయడం, ప్రజల్లో అవగాహన కల్పించడం వంటి అంశాలపై అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.ప్రజల భద్రతే ముఖ్యమని, ముఖ్యంగా చిన్నారులు, మహిళలు,వృద్ధుల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అలాగే ఈ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వీధి కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడి కామినేని హాస్పిటల్లో చికిత్స పొందుతున్న బాలుడు అద్విక్ను, చిన్నారి తల్లిదండ్రులను దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా బాలుడి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న సుధీర్ రెడ్డి, మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి వైద్య సిబ్బందికి సూచించారు. అద్విక్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, బాలుడి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.అలాగే నియోజకవర్గంలో వీధి కుక్కల సమస్యపై సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# సబ్బండ వర్గాల సంక్షేమానికి కృషి

* ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
* పటాన్‌చెరు డివిజన్ లో 2 కోట్ల 19 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు.



పటాన్‌చెరు, మే 12(భారత శక్తి) : నియోజకవర్గ పరిధిలోని సబ్బండ వర్గాల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలో ఒక కోటి రూపాయల అంచన వ్యయంతో చేపట్టనున్న ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు మంగళవారం ఉదయం శంకుస్థాపన చేశారు. అనంతరం ఒక కోటి 19 లక్షల రూపాయలతో నిర్మించిన నాయి బ్రాహ్మణ సంఘం, ముదిరాజ్ సంఘం, ఎస్సీ సంఘం స్మశాన వాటికల ప్రహరీ గోడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, ఈఈ సురేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, డిఈ కృష్ణవేణి, బిఆర్ ఎస్ ఆర్ పార్టీ సీనియర్ నాయకులు నర్రా బిక్షపతి, రామచంద్రారెడ్డి, శ్యామ్, ఎట్టయ్య, వెంకటేష్, శంకర్, రామ్మోహన్, షకీల్, ఆయా కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# సబ్బండ వర్గాల సంక్షేమానికి కృషి

* ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
* పటాన్‌చెరు డివిజన్ లో 2 కోట్ల 19 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు.

పటాన్‌చెరు, మే 12 (భారత శక్తి) : నియోజకవర్గ పరిధిలోని సబ్బండ వర్గాల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలో ఒక కోటి రూపాయల అంచన వ్యయంతో చేపట్టనున్న ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు మంగళవారం ఉదయం శంకుస్థాపన చేశారు. అనంతరం ఒక కోటి 19 లక్షల రూపాయలతో నిర్మించిన నాయి బ్రాహ్మణ సంఘం, ముదిరాజ్ సంఘం, ఎస్సీ సంఘం స్మశాన వాటికల ప్రహరీ గోడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, ఈఈ సురేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, డిఈ కృష్ణవేణి, బి ఆర్ ఎస్ ఆర్ పార్టీ సీనియర్ నాయకులు నర్రా బిక్షపతి, రామచంద్రారెడ్డి, శ్యామ్, ఎట్టయ్య, వెంకటేష్, శంకర్, రామ్మోహన్, షకీల్, ఆయా కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అక్రమ రవాణాను ఉపేక్షించే ప్రసక్తే లేదు

- సరిహద్దు ప్రాంతాల్లో కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేయాలి.
- డయల్ 100 ఫిర్యాదులపై నిర్లక్ష్యం తగదు.
- తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేయాలి.
- వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా.
- పెద్దేముల్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ.

వికారాబాద్, మే 12 (భారత శక్తి ) : కర్ణాటక సరిహద్దు ప్రాంతం కావడంతో అక్రమ రవాణాను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించే ప్రసక్తే లేదని వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం పెద్దేముల్ పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేసి స్టేషన్ పనితీరును సమీక్షించారు.స్టేషన్ ఆవరణ, రిసెప్షన్ సెంటర్,




రికార్డులు, లాకప్ గదులు, బ్యారక్‌లను పరిశీలించిన అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... 'డైల్ 100' ద్వారా వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించి బాధితులకు భరోసా కల్పించాలని ఆదేశించారు. రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సూచించారు. పెద్దేముల్ ప్రాంతం కర్ణాటక సరిహద్దులో ఉండటంతో వరి అక్రమ రవాణా, బక్రీద్ సందర్భంగా అక్రమ పశువుల తరలింపును ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించవద్దని స్పష్టం చేశారు. అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో పటిష్ట నిఘా ఏర్పాటు చేసి అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ దొంగతనం కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, సాంకేతిక పరిజ్ఞానంతో నిందితులను త్వరగా పట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దేముల్ ఎస్సై ప్రశాంత్ వర్ధన్, హెడ్ కానిస్టేబుల్ రఫీక్, మహిళా పోలీస్ ముంతాజ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో పోలీసుల పై నమ్మకం పెంచేలా పనిచేయాలి

* జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా
* తాండూర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ
* దొంగతనాల కేసులు,
* పెండింగ్ కేసులు వెంటనే పరిష్కరించాలి..
* ఎస్పీ ఆదేశాలు

వికారాబాద్, మే 12 (భారత శక్తి) : దొంగతనాల కేసులు, పెండింగ్ ఉన్న కేసులు వెంటనే పరిష్కరించాలి వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం తాండూర్ పట్టణ పోలీస్ స్టేషన్ను జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ క్రమంలో స్టేషన్ ప్రాంగణాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ, అనంతరం పోలీస్ స్టేషన్లోని పలు కీలక రికార్డులు, క్రైమ్ రిజిస్టర్లు, పెండింగ్ కేసుల స్థితిగతులను నిశితంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ ...ప్రజల భద్రత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. ముఖ్యంగా తాండూర్ పట్టణంలో జరుగుతున్న దొంగతనాల కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, నిందితులను త్వరితగతిన గుర్తించి అరెస్టు చేయాలని అధికారులను ఆదేశించారు

రానున్న బక్రీద్ పండుగను పురస్కరించుకుని పోలీసులు పూర్తి అప్రమత్తంగా ఉండాలని సూచించిన ఎస్పీ, స్థానిక మత పెద్దలు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులతో తక్షణమే పీస్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. అలాగే కేసుల దర్యాప్తులో జాప్యం లేకుండా పెండింగ్ కేసులను వెంటనే పరిష్కరించాలని, రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి సమస్యలను వేగంగా పరిష్కరించడం ద్వారా ప్రజల్లో పోలీసు వ్యవస్థపై




విశ్వాసాన్ని మరింత పెంపొందించాలని ఎస్పీ స్నేహ మెహ్రా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరమేశ్వర్ తో పాటు స్థానిక పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేవరకద్ర గడ్డపై మార్పు సెమ్మెట.. మన పాలమూరు బిడ్డ రామకోటి ప్రస్థానం!

* **ముప్పై ఏండ్ల సంది నిస్వార్థ పోరాటం.. బడుగుల గొంతుక ఇప్పుడు అసెంబ్లీ మెట్లెక్కాలి!**
* **బీసీ బిడ్డల ఆత్మగౌరవమే అజెండాగా.. దేవరకద్ర బరిలో అల్లంపల్లి రామకోటి**

మహబూబ్ నగర్, మే 12 (భారత శక్తి) : పాలమూరు మట్టిలో పౌరుషం ఉంటది.. ఇక్కడి మనుషుల్లో నమ్మకం ఉంటది. కానీ, ఏండ్లు గడుస్తున్నా మన బతుకులు మారుతలేవని దేవరకద్ర నియోజకవర్గ ప్రజలు రగిలిపోతుండ్రు. ఈ తరుణంలో "మన బాధలు తెల్సినోడు.. మన మధ్యలో తిరిగినోడు.. మన కోసం కొట్లాడేటోడు చట్టసభకు పోవాలి" అన్న గొంతుకలు ఊరూరా వినిపిస్తున్నాయి. ఆ గొంతుకలకు ప్రతిరూపమే తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అల్లంపల్లి రామకోటి. భూత్పూర్ మండలం అన్నాసాగర్ మట్టిలో పుట్టి, ముప్పై ఏండ్లుగా ఎండనక వాననక ప్రజా క్షేత్రంలో కొట్లాడుతున్న రామకోటి, ఇప్పుడు దేవరకద్ర ఎమ్మెల్యేగా ప్రజల పక్షాన నిలబడేందుకు సిద్ధమయ్యారు.

* **పదవుల కోసం కాదు.. ప్రజల ప్రాణం కోసం!**

రామకోటి అంటే కేవలం ఒక పేరు కాదు.. అదొక నిరంతర పోరాటం. ఆర్. కృష్ణయ్య గారి అడుగుజాడల్లో నడుస్తూ, గల్లీ సంది ఢిల్లీ దాకా బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం గొంతు చించుకున్న యోధుడు ఆయన.

**నాడు ఉద్యమాల బాట:**





ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం రోడ్లెక్కినా, బీసీ బిల్లు కోసం పార్లమెంటును ముట్టడించినా.. పోలీసుల లాఠీ దెబ్బలకు వెరవని ధైర్యం ఆయనది. నేడు ప్రజా సేవకు పీట: రాజకీయాల్లో పైసలున్నవారే గెలవాలన్న అహంకారాన్ని దించి, నిజాయితీకి పట్టం కట్టాలని రామకోటి నిశ్చయించుకున్నారు.

* **దేవరకద్ర దస్తావేజు మార్చాలి.. అవినీతిని తరిమేయాలి!**

"ఓట్లప్పుడే వచ్చే నాయకులు కావాలా? లేక కష్టమొస్తే కళ్లముందుండే రామకోటి కావాలా?" అని ఇప్పుడు నియోజకవర్గం ఆలోచిస్తోంది. ఏసీ కార్లు, బంగలాలు, కబ్జాల కోసం రాజకీయాలు చేసేటోళ్లను పక్కకు నెట్టి.. పేదోడికి చదువు, వైద్యం అందించే నాయకత్వం రావాలని జనం కోరుకుంటుండ్రు. "మీ బిడ్డగా, మీ అన్నగా 30 ఏండ్లు నమ్మకంగా ఉన్నా. ఎమ్మెల్సీ కవితమ్మ ఆశీస్సులతో, బీఆర్ఎస్ పార్టీ తరపున సేవ చేసే అవకాశం వస్తే.. అన్యాయాన్ని పాతరేసి, సామాన్యుడి రాజ్యాన్ని గెలిపిస్తా!"






**అల్లంపల్లి రామకోటి**

**అల్లంపల్లి రామకోటి ఎందుకు గెలవాలి?**

1. మన బిడ్డ: బయటి వ్యక్తులు కాదు.. మన కష్టసుఖాలు తెలిసిన మన పాలమూరు బిడ్డ.
2. పోరాట పటిమ: ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల కోసం ప్రాణాలకు తెగించి కొట్లాడిన చరిత్ర.
3. నిజాయితీ: ముప్పై ఏండ్ల రాజకీయ ప్రస్థానంలో ఒక్క మచ్చ లేని మనిషి.
4. అభివృద్ధే లక్ష్యం: దేవరకద్ర నియోజకవర్గాన్ని కన్నీళ్లు లేని ప్రాంతంగా మార్చే విజన్.

**పాలమూరు గడ్డ.. రామకోటి అడ్డా!**

ఈసారి దేవరకద్ర గడ్డపై ధర్మం గెలవాలి. అన్యాయం అంతం కావాలి. ముప్పై ఏండ్ల నిస్వార్థ సేవకు అధికారం తోడైతేనే మన పిల్లల భవిష్యత్తు మారుతది. వచ్చే ఎన్నికల్లో మార్పు దిశగా అడుగులు వేద్దాం.. మన కోసం పోరాడే అల్లంపల్లి రామకోటిని నిండు మనసుతో దీవిద్దాం.



## పొద్దుతిరుగుడు కొనుగోళ్లలో జాప్యంపై రైతుల ఆందోళన

* **దున్నపోతుతో తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించిన రైతన్నలు**

సిద్దిపేట, మే 12 (భారత శక్తి): పొద్దుతిరుగుడు ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ తొగుట మండల రైతులు మంగళవారం భారీ ఆందోళన చేపట్టారు. మార్కెట్ యార్డులో ధాన్యం పోసి 40 రోజులు దాటినా కొనుగోళ్లు ప్రారంభించకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రైతులు దున్నపోతుతో తొగుట మార్కెట్ యార్డు నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్యాలయం ఎదుట పొద్దుతిరుగుడు ధాన్యాన్ని పోసి వినూత్న నిరసన తెలిపారు. రైతు చెమటకు విలువ ఇవ్వాలని, వెంటనే కొనుగోళ్లు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.ఆందోళనలో సొసైటీ చైర్మన్ కె. హరికృష్ణా రెడ్డి, బీఆర్ఎస్ తొగుట మండల అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, వైస్ చైర్మన్ కుర్మ యాదగిరి తదితరులు పాల్గొని రైతులకు మద్దతు తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు






ప్రక్రియ వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# అక్షర కోవెల.. ఇక సర్వాంగ సుందరం

* **దశాబ్దాల నిరీక్షణకు తెర: ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన భవనం సిద్ధం**
* **నేడు ప్రారంభించనున్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

ఇబ్రహీంపట్నం, మే 12(భారత శక్తి) : వేలాది మంది విద్యార్థుల ఉన్నత చదువుల కలలకు ప్రతిరూపమైన 'అక్షర కోవెల' ఎట్టకేలకు ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. దశాబ్దాలుగా సరైన వసతులు లేక, నిర్లక్ష్యపు నీడలో కొట్టుమిట్టాడిన ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఇప్పుడు అత్యాధునిక హంగులతో కొత్త రూపు సంతరించుకుంది. ఆచార్య వినోభాబావే నడయాడిన పవిత్ర భూమిలో, విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే ఈ విద్యా సౌధాన్ని బుధవారం స్థానిక శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ప్రారంభించనున్నారు.

**పద్దెనిమిదేళ్ల ప్రస్థానం.. నేటితో శుభం**

2008లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన ఈ కళాశాల, గడిచిన 18 ఏళ్లుగా అనేక ఒడిదొడుకులను ఎదుర్కొంది. సొంత భవనం లేకపోవడంతో ఇప్పటి వరకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం షిఫ్టులో తరగతులు నిర్వహించేవారు. దీంతో గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు, ముఖ్యంగా విద్యార్థినులు సాయంత్రం వేళల్లో రవాణా సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడేవారు. 2017లో వినోభానగర్‌లో నూతన భవన నిర్మాణానికి అంకురార్పణ జరిగినప్పటికీ, నిధుల కొరత, పనుల్లో జాప్యం వల్ల ఏళ్లు గడిచినా పూర్తి కాలేదు.

**ప్రత్యేక చొరవతో తుది మెరుగులు**

ప్రస్తుత ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత విద్యార్థుల కష్టాలను గుర్తించి, ఈ భవన నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించారు.







ఉన్నతాధికారులతో నిరంతరం సమీక్షలు నిర్వహించి, పెండింగ్‌లో ఉన్న నిధులను మంజూరు చేయించడమే కాకుండా, పనులను వేగవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. పనుల నాణ్యత విషయంలో రాజీ పడకుండా, గుత్తేదారులను సమన్వయం చేస్తూ ఈ విద్యా కేంద్రాన్ని సకాలంలో పూర్తి చేయించారు.

**కార్పొరేట్ స్థాయిలో వసతులు**

* సుమారు ఐదెకరాల విస్తీర్ణంలో రూపుదిద్దుకున్న ఈ కళాశాల భవనం ప్రైవేటు సంస్థలకు దీటుగా సకల వసతులతో నిర్మితమైంది.
* విశాలమైన గదులు: 12 అధునాతన తరగతి గదులు, 3 సైన్స్ ల్యాబ్‌లు.
* డిజిటల్ విద్య: విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు ప్రత్యేక డిజిటల్ ల్యాబ్స్.

**క్రీడా ప్రాంగణం:**

విద్యార్థుల శారీరక వికాసం కోసం విశాలమైన ఆట స్థలం, ఎన్.సి.సి (NCC) రూమ్, స్పోర్ట్స్ రూమ్.
భద్రత: కళాశాల స్థలం ఆక్రమణకు గురికాకుండా చుట్టూ రక్షణ గోడ (ఫెన్సింగ్) నిర్మాణం.

**హరిత వాతావరణం:**

చుట్టూ ఆహ్లాదకరమైన మొక్కలు, ప్రకృతి ఒడిలో చదువుకునే వాతావరణం.
ప్రస్తుతం ఇక్కడ బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. సుమారు 550 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తుండగా, వారికి నాణ్యమైన బోధన అందించేందుకు 20 మంది శాశ్వత అధ్యాపకులు, గెస్ట్ ఫ్యాకల్టీలు అందుబాటులో ఉన్నారు.

**"ప్రభుత్వ విద్య బలోపేతమే మా లక్ష్యం"**

"తెలంగాణ ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తోంది. ధనిక, పేద అనే తేడా లేకుండా ప్రతి విద్యార్థికి అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలన్నదే మా సంకల్పం. ఇన్నాళ్లు నిర్లక్ష్యానికి గురైన ఈ కళాశాల భవనాన్ని పూర్తి చేసి విద్యార్థులకు అంకితం చేయడం సంతోషంగా ఉంది. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి."

* **మల్ రెడ్డి రంగారెడ్డి, ఎమ్మెల్యే, ఇబ్రహీంపట్నం**



## ఆధ్యాత్మిక వాతావరణంలో
## వంగ రాజేశ్వర్ రెడ్డి కుటుంబ సమేత దర్శనం

* **హనుమాన్ జయంతి వేడుకలు**
* **పంచవటి హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు**

సిద్దిపేట, మే 12 (భరత శక్తి) : సిద్దిపేట జిల్లా రంగధాంపల్లి గ్రామంలోని పంచవటి హనుమాన్ దేవాలయంలో మంగళవారం ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. వంగ రాజేశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు పూజారులు, భక్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి ఆశీస్సులు తీసుకున్న వంగ రాజేశ్వర్ రెడ్డి కుటుంబ సమేతంగా హారతిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సుఖశాంతులతో,



ఆయురారోగ్యాలతో ఉండాలని ఆంజనేయ స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు.కార్యక్రమంలో గ్రామ ప్రజలు, హనుమాన్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

## నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను
# తుంగలో తొక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం

* **సర్కార్ పై ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి విమర్శలు**

ఎల్బీనగర్, మే 12 (భారత శక్తి): ఉద్యోగ నోటిఫికేషన్లు వెంటనే విడుదల చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, నిరుద్యోగుల ఆత్మహత్యలను అరికట్టేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా నిరుద్యోగ యువతతో కలిసి దిల్ సుఖ్ నగర్ లో వారితో కలిసి పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఖాళీ పోస్టులను భర్తీ చేసి ఉద్యోగ నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన కోరారు. మొదటి ఏడాదిలో రెండు లక్షల




ఉద్యోగాలు కల్పిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని, అయితే ఇప్పటివరకు ఆ హామీలు అమలు కాలేదని ఆయన విమర్శించారు. అలాగే జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పి ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. మెగా డీఎస్సీ నిర్వహిస్తామని ప్రకటించినప్పటికీ దానిపై స్పష్టత లేకపోవడం నిరుద్యోగులను నిరాశకు గురిచేస్తోందన్నారు. అదే విధంగా జీవో 29 మరియు జీవో 46లను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రూప్1 నియామకాల్లో చోటు చేసుకున్న అనుమానాలపై సిట్ ఎంక్వయిరీ నిర్వహించి పారదర్శకంగా విచారణ చేపట్టేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ భారాస నాయకులు బిచేనేపల్లి వెంకటేశ్వరరావు, మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, గండి సన్నీ యాదవ్, నిరుద్యోగులు ఇంద్రా నాయక్, నవీన్, శంకర్, శింబు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ మోడ్‌లో ధాన్యం సేకరించండి: సీఎం రేవంత్

హైదరాబాద్, మే 12 (భారత శక్తి) : మిషన్ మోడ్‌లో పనిచేసి రాష్ట్రంలో ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో ధాన్యం సేకరణ ప్రక్రియ, పురోగతిపై వివిధ జిల్లాల కలెక్టర్లతో మంగళవారం సీఎం క్యాంపు కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వివిధ జిల్లాల్లో కొనుగోళ్ల విషయంలో తలెత్తిన ఇబ్బందులు, సమస్యలపై కలెక్టర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని హెచ్చరించారు.

**కాంట్రాక్టర్లపై కేసులకు వెనకాడొద్దు..**

అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి కొనుగోళ్ల తీరును పరిశీలించాలని సూచించారు. గన్నీ బ్యాగులు, హమాలీల కొరత లేకుండా చూసుకోవడంతో పాటు కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు గోడౌన్స్ కు తరలించాలని ఆదేశించారు. సరిపడా లారీలను అందుబాటులో ఉంచని కాంట్రాక్టర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించొద్దని చెప్పారు. అవసరమైతే క్రిమినల్ కేసులకూ వెనకాడొద్దన్నారు. ధాన్యం తరలింపునకు అవసరమైన వాహనాలను అందుబాటులో ఉండేలా చూడాలని రవాణా శాఖ కమిషనర్‌ను ఆదేశించారు. అధికారులంతా జవాబుదారీతనంతో వ్యవహరించాల్సిందేనని స్పష్టం చేశారు. నిర్లక్ష్యం వహిస్తే కలెక్టర్లపై చర్యలకూ ప్రభుత్వం వెనకాడదని సీఎం హెచ్చరించారు. కొన్ని ప్రాంతాల్లో గోడౌన్స్ అవసరాన్నిబట్టి తాత్కాలిక ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్లకు చెప్పారు. రైతుబజార్లు, ఫంక్షన్ హాల్స్‌ను ఎంగేజ్ చేసి ధాన్యాన్ని తరలించాలని సూచించారు. వెసులుబాటు ఆధారంగా అక్కడినుంచి గోడౌన్స్‌కు తరలించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. మొక్కజొన్న పంట ఎక్కువగా వచ్చే జిల్లాల కలెక్టర్లు కొనుగోళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్లపై కలెక్టర్లు ఎప్పటికప్పుడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి రిపోర్ట్ పంపించాలని సీఎం రేవంత్ ఆదేశించారు.

**రైతుల కోసం ప్రత్యేక వ్యవస్థ..**

అకాల వర్షాలతో రైతులు నష్టపోకుండా ఉండేందుకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. టార్పాలిన్లను రైతులకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రైతులను అప్రమత్తం చేసేందుకు మండల స్థాయిలో ఒక అధికారిని నియమించాలని, వాతావరణ సూచనలను రైతులకు చేరవేసేందుకు ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. ప్రతి ఐకేపీ సెంటర్‌కు ఒక అధికారిని నియమించి కొనుగోలు కేంద్రాల వద్ద సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ప్రతి రైస్ మిల్లు దగ్గర ఒక బాధ్యతాయుతమైన అధికారిని నియమించి పర్యవేక్షించాలన్నారు. ధాన్యం లోడ్ చేసిన వెంటనే రైతులకు రశీదు అందేలా చర్యలు తీసుకోవాలని, అలా చేస్తే తాలు, తరుగు పేరుతో అక్రమాలు జరగకుండా చూడొచ్చని చెప్పారు. లారీల కొరతను అధిగమించేందుకు దగ్గరగా ఉన్న ప్రాంతాల్లో ట్రాక్టర్లు, ఇతర వాహనాలను వినియోగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు, వివిధ జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీకేజీ, రద్దు... కేంద్రంపై కేటీఆర్ తీవ్ర విమర్శలు

హైదరాబాద్, మే 12 (భారత శక్తి) : వైద్య విద్య జాతీయ అర్హత పరీక్ష (నీట్ యూజీ) 2026 పరీక్ష రద్దుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. లక్షలాదిమంది విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతోందని ధ్వజమెత్తారు. ప్రశ్నాపత్రం లీకేజీ కారణంగా పరీక్ష రద్దు పరిస్థితి రావడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యమని అన్నారు. ఇది కేంద్రానికి సిగ్గుచేటు అన్నారు. ఎన్డీయే వైఫల్యం విద్యార్థులకు శాపంగా మారిందని అన్నారు. ఏకంగా వందకు పైగా ప్రశ్నలు పరీక్షకు ముందు రోజే లీక్ అయ్యాయని ఆరోపించారు. కష్టపడి చదివిన విద్యార్థుల జీవితాలతో కేంద్రం చెలగాటమాడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2024లో కూడా ప్రశ్నాపత్రం లీకైందని గుర్తు చేశారు. ఎన్డీయే ప్రభుత్వం వైఫల్యం వల్లే మరోసారి అలాంటి పరిస్థితి వచ్చిందని దుయ్యబట్టారు. నీట్ పేపర్ లీకేజీ, పరీక్ష రద్దుపై తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి స్టాలిన్ కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. పేపర్ లీకేజీతో లక్షలాది మంది విద్యార్థులు మానసిక వేదనకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. నీట్ పరీక్ష లీకేజీతో ప్రతి దశలో మోసాలు కనబడుతున్నాయని విమర్శించారు. నీట్ పరీక్ష వ్యవస్థే పెద్ద కుంభకోణమని, ప్రతి సంవత్సరం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు. ప్లస్ టూ పరీక్షల్లో స్కోర్ ఆధారంగా ఎంబీబీఎస్ సీట్లు కేటాయించే పాత విధానం తిరిగి అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## ప్రారంభమైన 'ఔషధి ఎక్స్‌ప్రెస్'.. దేశంలోనే తొలి ఫార్మసీ రైలు!

హైదరాబాద్, మే 12 (భారత శక్తి) : భారతీయ రైల్వే మరో చారిత్రాత్మక ముందడుగు వేసింది. హైదరాబాద్ నుంచి ఔషధాలను సురక్షితంగా ఎగుమతి చేసేందుకు 'ఔషధి ఎక్స్‌ప్రెస్' పేరుతో దేశంలోనే మొట్టమొదటి ఫార్మసీ రైలును అందుబాటులోకి తెచ్చింది. ఈ ప్రత్యేక రైలు ఈ నెల 2వ తేదీన హైదరాబాద్ నుంచి ముంబైలోని జవహర్‌లాల్ నెహ్రూ పోర్టుకు తన తొలి యాత్రను విజయవంతంగా పూర్తి చేసిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఔషధాలను వాటి నాణ్యత ఏమాత్రం దెబ్బతినకుండా నిర్ణీత ఉష్ణోగ్రత వద్ద నిల్వ చేయడం అత్యంత కీలకం. ఈ అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని, ఈ రైలులో అత్యాధునిక కోల్డ్ స్టోరేజీ కంటైనర్లను ఏర్పాటు చేశారు. దీనివల్ల హైదరాబాద్‌లోని వందలాది ఫార్మా కంపెనీలు తమ ఉత్పత్తులను సురక్షితంగా, వేగంగా ముంబై పోర్టుకు చేరవేసి, అక్కడి నుంచి విదేశాలకు ఎగుమతి చేయడం సులభతరం అవుతుంది. గతంలో రోడ్డు మార్గంలో రవాణాకు ఎక్కువ సమయం పట్టడంతో పాటు ఉష్ణోగ్రతల్లో హెచ్చుతగ్గుల వల్ల మందులు పాడయ్యే ప్రమాదం ఉండేది. ఔషధి ఎక్స్‌ప్రెస్ ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపనుంది. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. పీఎం గతిశక్తి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఈ ఆవిష్కరణకు సహకరించిన ప్రధాని నరేంద్ర మోదీ, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌లకు ధన్యవాదాలు తెలిపారు. "ఇది కేవలం ఒక రైలు మాత్రమే కాదు, తెలంగాణ ఫార్మా రంగానికి ఒక లైఫ్ లైన్ వంటిది. దీనివల్ల సరైన సమయంలో, సరైన నాణ్యతతో మందులు గమ్యస్థానాలకు చేరతాయి" అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ప్రయోగం విజయవంతం కావడంతో భవిష్యత్తులో దేశంలోని ఇతర ఫార్మా కేంద్రాలకు కూడా ఇలాంటి రైళ్లను విస్తరించే యోచనలో ఉన్నట్లు కిషన్ రెడ్డి వెల్లడించారు.

## డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీకి స్పెషల్ డ్రైవ్: పొంగులేటి

హైదరాబాద్, మే 12 (భారత శక్తి) : పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్లను లబ్ధిదారులకు ఇచ్చేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ నగరంలో స్థలాలు ఉన్నవారికి ఈ నెలాఖరులోపు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ళ రెండో రెండో విడత పంపిణీ ప్రారంభిస్తామని తెలిపారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆదిలాబాద్‌లో ప్రారంభిస్తామని మంత్రి వెల్లడించారు. రెండో విడతకు సంబంధించిన విధివిధానాలను ఈ నెల 21న ఖరారు చేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ళ కోసం స్థలాలను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. హైదరాబాద్‌లో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కఠినంగా వ్యవహరిస్తామని మంత్రి తెలిపారు.

## పోక్సో కేసు: బండి భగీరథ్‌కు సిట్ నోటీసులు

హైదరాబాద్, మే 12 (భారత శక్తి) : కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌కు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నోటీసులు జారీ చేసింది. మైనర్ బాలికపై లైంగిక దాడి చేశాడనే ఆరోపణలతో అతనిపై పోక్సో కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో విచారణకు హాజరు కావాలంటూ సిట్ నోటీసులు పంపించింది. రేపు మధ్యాహ్నం రెండు గంటలకు పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరు కావాలని అందులో పేర్కొంది. బండి భగీరథ్ కేంద్ర మంత్రి కుమారుడు కావడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసును సీరియస్‌గా తీసుకుంది. కేసు విచారణ పారదర్శకంగా జరగాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డీజీపీని ఇటీవల ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ కేసు సిట్ విచారిస్తోంది. బండి భగీరథ్‌పై బాధితురాలి తల్లి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. మరోవైపు, తనను హనీట్రాప్ చేశారని బండి భగీరథ్ కరీంనగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

## రాయదుర్గంలో ప్రభుత్వ భూముల వేలం..
# ఎకరాకు కనీస ధర రూ.139 కోట్లు!

హైదరాబాద్, మే 12 (భారత శక్తి) : హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో మరో సంచలనానికి రంగం సిద్ధమైంది. నగరంలోని అత్యంత కీలకమైన ఐటీ కారిడార్‌లో ఉన్న రాయదుర్గంలో విలువైన ప్రభుత్వ భూములను వేలం వేసేందుకు తెలంగాణ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ భూములకు ఎకరాకు కనీస ధర (అప్‌సెట్ ప్రైస్) ఏకంగా రూ.139 కోట్లుగా నిర్ధారించడం విశేషం. తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన సంస్థ (టీఎస్ఐఐసీ) ఈ మేరకు మే 6న అధికారిక నోటిఫికేషన్ విడుదల చేసింది. రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, రాయదుర్గం పాన్మక్తాలోని సర్వే నెం. 83/1లో ఉన్న హైదరాబాద్ నాలెడ్జ్ సిటీలో ఈ భూములు ఉన్నాయి. మొత్తం 11.38 ఎకరాల భూమిని రెండు ప్లాట్లుగా విభజించి 'యాజ్ ఈజ్ వేర్ ఈజ్' ప్రాతిపదికన ఈవేలం వేయనున్నారు.

**వేలం వివరాలు:**

* ప్లాట్ 1A & 1F: సుమారు 6.29 ఎకరాల విస్తీర్ణం ఉన్న ఈ ప్లాటుకు మే 28, 2026న ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1:30 వరకు వేలం జరుగుతుంది.
* ప్లాట్ P4: సుమారు 5.09 ఎకరాల విస్తీర్ణం ఉన్న ఈ స్థలానికి జూన్ 1, 2026న ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1:30 వరకు వేలం నిర్వహిస్తారు.

వేలంలో పాల్గొనాలనుకునే వారు ఒక్కో ప్లాటుకు రూ.10 కోట్ల ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (ఈఎండీ) చెల్లించాల్సి ఉంటుంది. బిడ్లను ఎకరాకు కోటి రూపాయల చొప్పున పెంచుతూ వెళ్లాలి. ఆసక్తిగల డెవలపర్లు, సంస్థల కోసం మే 18న ఉదయం 11:30 గంటలకు రాయదుర్గంలోని టీహబ్‌లో ప్రీబిడ్ సమావేశం ఏర్పాటు చేశారు. ఎంఎస్ టీసీ లిమిటెడ్ ద్వారా ఈవేలం ప్రక్రియను నిర్వహించనున్నారు.

**భూముల ప్రత్యేకత:**

హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌కు సమీపంలో ఉన్న ఈ భూములు ఐటీ, వాణిజ్య కారిడార్‌లో అత్యంత కీలకంగా ఉన్నాయి. క్వాల్‌కామ్ భవనానికి ఎదురుగా, టీహబ్, టీవర్క్స్ వంటి ఆవిష్కరణ కేంద్రాలకు దగ్గరలో ఉండటం వీటి విలువను పెంచుతోంది. ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్), రాయదుర్గం మెట్రో స్టేషన్, అంతర్జాతీయ విమానాశ్రయానికి కూడా మెరుగైన కనెక్టివిటీ ఉంది. ఈ ప్లాట్లు మల్టీయూజ్ జోనింగ్‌లో ఉండటం వల్ల రెసిడెన్షియల్, కమర్షియల్, రిటైల్ లేదా హాస్పిటాలిటీ ప్రాజెక్టులు నిర్మించుకునే వెసులుబాటు ఉంటుంది. గతంలోనూ ఇదే ప్రాంతంలో జరిగిన వేలం ప్రభుత్వానికి భారీ ఆదాయాన్ని తెచ్చిపెట్టింది. 2025 అక్టోబర్‌లో ఎకరాకు రూ.101 కోట్ల కనీస ధరతో వేలం నిర్వహిస్తే, గరిష్ఠంగా రూ.177 కోట్లు పలికింది. ఆ అనుభవంతో ప్రభుత్వం ఈసారి కనీస ధరను రూ.139 కోట్లకు పెంచింది. హైదరాబాద్ ఐటీ కారిడార్‌లో బలమైన డిమాండ్ ఉన్న నేపథ్యంలో ఈ వేలంపై డెవలపర్లు, కార్పొరేట్ సంస్థలు భారీ ఆసక్తి చూపే అవకాశం ఉంది. ఈ వేలం ఫలితాలు హైదరాబాద్ ప్రీమియం రియల్ ఎస్టేట్ మార్కెట్‌కు కొత్త బెంచ్‌మార్క్‌లను నిర్దేశిస్తాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

## నీట్ పరీక్ష లీక్ వ్యవహారం.. రంగంలోకి దిగిన సీబీఐ

ఢిల్లీ, మే 12 (భారత శక్తి) : నీట్ (యూజీ) 2026 ప్రశ్నాపత్రం లీక్ వ్యవహారానికి సంబంధించి సీబీఐ కేసు నమోదు చేసింది. కేంద్ర విద్యా శాఖ ఇచ్చిన లిఖితపూర్వక ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసింది. ఈ మేరకు అధికారులు వెల్లడించారు. మే 3వ తేదీన జరిగిన ఈ పరీక్షల్లో అక్రమాలు జరిగినట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. దీంతో పరీక్షను రద్దు చేస్తున్నట్లు ఎన్టీఏ ప్రకటించింది. ఈ వ్యవహారంపై దర్యాప్తు చేయాలని కేంద్రం ఆదేశించడంతో, సీబీఐ రంగంలోకి దిగింది. నేరపూరిత కుట్ర, మోసం, ఇతర నేరాలకు సంబంధించి బీఎన్ఎస్‌లోని వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కేసును దర్యాప్తు చేస్తున్న రాజస్థాన్ పోలీసుల నుంచి సమాచారాన్ని సేకరించడానికి త్వరలో ఒక బృందాన్ని అక్కడకు పంపించనున్నారు. 2024లోని నీట్ పేపర్ లీక్ కేసులను కూడా సీబీఐ ఛేదించింది.


## పాక్కు చైనా సాయం..
# భారత్ కు ముందే తెలుసు!

ఢిల్లీ, మే 12 (భారత శక్తి) : గత సంవత్సరం భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు చైనా సాంకేతిక సాయం అందించిందన్న వార్తలపై భారత్ స్పందించింది. గతంలో తమకు తెలిసిన విషయాలనే ఈ నివేదికలు ధృవీకరిస్తున్నాయని పేర్కొంది. ఈ విషయంలో బీజింగ్ ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించింది. పాకిస్థాన్‌కు చైనా సహకరించిందనే కథనాలను తాము చూశామని, కానీ ఈ విషయం తమకు ముందే తెలుసని విదేశాంగ శాఖ తెలిపింది. బాధ్యతాయుతంగా ఉన్నామని ప్రకటించుకునే కొన్ని దేశాలు ఉగ్రవాదులకు అండగా నిలుస్తున్న దేశాలకు మద్దతు పలకడం తగదని హితవు పలికింది. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత సైన్యం ఆపరేషన్ సిందూర్‌ను విజయవంతంగా చేపట్టిందని తెలిపింది. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలను నాశనం చేయడమే ఆపరేషన్ సిందూర్ లక్ష్యమని తెలిపింది. మన సైన్యం అదే పని చేసిందని తెలిపింది. అలాంటి ఉగ్ర స్థావరాలను రక్షించేందుకు సాయం చేయడం సరైనదో కాదో ఆయా దేశాలే ఆలోచించుకోవాలని కోరింది. కాగా, గత సంవత్సరం భారత్‌తో జరిగిన యుద్ధంలో పాకిస్థాన్‌కు క్షేత్రస్థాయిలో సాంకేతిక సాయం అందించినట్లు చైనా అంగీకరించింది.

## కోర్టుకు హాజరు కావాలంటూ కవితకు నోటీసులు

- **బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌తో రైల్ రోకో**
- **కవితపై కేసు నమోదు చేసిన రైల్వే పోలీసులు**
- **విచారణకు రావాలంటూ సికింద్రాబాద్‌లోని సెకండ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు సమన్లు**

హైదరాబాద్, మే 12 (భారత శక్తి) : తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే ప్రధాన డిమాండ్‌తో కామారెడ్డిలో రైల్‌రోకో నిర్వహించిన తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవితపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారు. రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగించడం, నిబంధనలను ఉల్లంఘించడం వంటి కారణాలతో ఆమెతో పాటు మరో 12 మందిపై రైల్వే యాక్ట్‌లోని యూ/సెక్షన్ 147, 74(ఏ) కింద కేసులు నమోదయ్యాయి. ఈ కేసు విచారణలో భాగంగా సికింద్రాబాద్‌లోని సెకండ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు



కవితకు సమన్లు జారీ చేసింది. రేపు ఉదయం 10.30 గంటలకు వ్యక్తిగతంగా కోర్టుకు హాజరు

## బీఆర్ఎస్ కీలక నేతలతో కేసీఆర్ భేటీ

* **ఎర్రవెల్లి ఫాంహౌస్ లో కీలక సమావేశం నిర్వహించిన కేసీఆర్**
* **పార్టీ సంస్థాగత మార్పులు, భవిష్యత్తు కార్యాచరణపై దిశానిర్దేశం**
* **పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయడంపై ఫోకస్**

హైదరాబాద్, మే 12 (భారత శక్తి) : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన ఎర్రవెల్లి ఫాంహౌస్ లో కీలక సమావేశం జరిగింది. పార్టీ సంస్థాగత మార్పులు, భవిష్యత్తు కార్యాచరణపై ఈ భేటీలో స్పష్టమైన దిశానిర్దేశం చేసినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో, పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయడంపై కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయడం... జిల్లా, నియోజకవర్గాల వారీగా పార్టీ ఇన్‌ఛార్జుల నియామకం, అలాగే అంతర్గత కమిటీల ఏర్పాటుపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపడానికి ఈ సంస్థాగత మార్పులు దోహదపడతాయని నాయకత్వం భావిస్తోంది. ఈ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు, పార్టీ ప్రధాన కార్యదర్శులు, శాసనసభ, మండలి పక్షాల ప్రముఖ నేతలు పాల్గొన్నారు. హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, మధుసూదనాచారి, ఎల్. రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శులు తక్కెళ్లపల్లి రవీందర్ రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, బండ ప్రకాశ్ ముదిరాజ్, వి. గంగాధర్ గౌడ్, జోగినపల్లి సంతోశ్ కుమార్, నారదాసు లక్ష్మణరావు, ఆర్. శ్రవణ్ కుమార్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, టి. జీవన్ రెడ్డి, సోమా భరత్ కుమార్ గుప్తా, సత్యవతి రాథోడ్, రావుల చంద్రశేఖర్ రెడ్డి తదితరులున్నారు.

## విద్యా వారోత్సవాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) మే11: ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల తొలి రోజు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సోమవారం పాల్వంచ మండలం భవానిపేట్ తాండా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యా వారోత్సవాల సందర్భంగా నిర్వహించనున్న సమ్మర్ క్యాంప్ ఈ నెల 11వ తేదీ నుండి 25వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. కేజీబీవీ విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ప్రతిభ, నైపుణ్యాలను మరింత అభివృద్ధి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం విద్యా రంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ ప్రతిభ కనబరచాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్‌కు బలమైన పునాది వేయడంలో కీలక పాత్ర పోషించాలని అన్నారు. విద్యార్థినులు నాణ్యమైన విద్యను అందిపుచ్చుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విద్య కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా వ్యక్తిత్వ వికాసం, క్రమశిక్షణ, నైపుణ్యాభివృద్ధికి దోహదపడాలని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు, నాణ్యమైన బోధన అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు.

# అక్రమ వెంచర్లపై 'మున్సిపల్' ఉక్కుపాదం







- బాలాపూర్‌లో అనుమతులు లేని లేఅవుట్లు ధ్వంసం
- మౌలిక వసతుల తొలగింపు.. రియల్టర్లకు అధికారుల హెచ్చరిక

బడంగ్‌పేట్, మే 12 (భారత శక్తి): అనుమతులు లేకుండా వెంచర్లు వేసి సామాన్యులను మోసగించే రియల్టర్ల ఆటకట్టించేందుకు బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు రంగంలోకి దిగారు. సర్కిల్-16 పరిధిలోని బాలాపూర్ ప్రాంతంలో అక్రమంగా వెలిసిన వెంచర్లపై మంగళవారం అధికారులు మెరుపు దాడులు నిర్వహించి నిర్మాణాలను నేలమట్టం చేశారు.

**సామాన్యులే లక్ష్యంగా అక్రమ వ్యాపారం**

బాలాపూర్ పరిధిలోని సర్వే నెంబర్లు 9, 10, 11లలో ఎటువంటి అధికారిక అనుమతులు లేకుండా వ్యవసాయ భూములను ప్లాట్లుగా మార్చినట్లు గుర్తించిన అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. వెంచర్‌లో ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలు, భూగర్భ నీటి ట్యాంకులను తొలగించడంతో పాటు, అక్రమంగా వేసిన అంతర్గత రోడ్లను బుల్డోజర్లతో ధ్వంసం చేశారు.

* **అనుమతులు చూశాకే కొనుగోలు చేయండి.**

ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్ ఏసీపీ కిరణ్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వెంచర్లు వేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. "అక్రమ వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేసి ప్రజలు మోసపోవద్దు. భవిష్యత్తులో రహదారులు, డ్రైనేజీ, తాగునీరు




వంటి కనీస మౌలిక వసతుల విషయంలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ప్లాట్లు కొనే ముందు లేఅవుట్ ఆమోదం, రిజిస్ట్రేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలి."

**కిరణ్ కుమార్, టౌన్ ప్లానింగ్ ఏసీపీ**

**నిరంతర నిఘా.. ప్రత్యేక డ్రైవ్‌లు:**

బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలో అనధికార లేఅవుట్లపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. ఎక్కడైనా అనుమతులు లేని వెంచర్లు గుర్తిస్తే వెంటనే మున్సిపల్ యంత్రాంగం ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టి కూల్చివేతలు చేపడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ వి. సమ్మయ్య, టీపీఎస్ దినేష్ తదితర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



### సాహెబ్ నగర్ అంజన్న ఆలయంలో
## హనుమాన్ జయంతి వేడుకలు

* **స్వామివారిని దర్శించుకున్న మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి**

బి.ఎన్. రెడ్డి నగర్, మే 12 (భారత శక్తి) : బి.ఎన్. రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్‌లో హనుమాన్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీ త్రినేత్ర ఆంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో డివిజన్ మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న ఆయన స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు స్థానిక నేతలు పాల్గొన్నారు.

### కాకతీయ కళల జాతర పాటను
## ఆవిష్కరించిన మాజీ మేయర్ రాజేశ్వరరావు

ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)మే12 : కాకతీయ కళల జాతర సాంస్కృతిక కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన గీతాన్ని వరంగల్ మాజీ మేయర్ డాక్టర్ టి. రాజేశ్వరరావు ఆవిష్కరించారు. మంగళవారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజేశ్వరరావు మాట్లాడుతూ కాకతీయుల జీవనశైలి, జీవన విధానం సాధారణ పౌరులు లాగానే ఉండేదని, వారు ఏర్పాటు చేసిన గొలుసుకట్టు చెరువులు ఆధునిక ఇంజనీరింగ్ టెక్నాలజీని కలిగి ఉన్నాయన్నారు. కాకతీయ రాజులు సామాజిక స్పృహ కలిగినవారని, వరంగల్ ప్రాంతం అంత కూడా వర్షాధారణ ప్రాంతాలని వీటిని దృష్టిలో ఉంచుకొని గొలుసుకట్టు చెరువులు ఏర్పాటు చేశారని,ఇప్పటికి కూడా గొలుసుకట్టు చెరువులు చెక్కుచెదరకుండా ఉన్నాయన్నారు. సాండ్ బాక్స్ టెక్నాలజీని ఉపయోగించి అనేక కట్టడాలు




ఏర్పాటు చేశారన్నారు. కాకతీయు రాజుల చిహ్నం, కళాతీరణం ను కూడా విస్మరిస్తున్నారని, దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చేతనా కళా వేదిక కన్వీనర్ ఆకుల నాగేశ్వర్, కార్యక్రమ సహ నిర్వాహకులు, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు గోకారపు శ్యాం కుమార్, జూపాక శివ, రంజిత్, మచ్చ రాజు, శ్రీనివాసు, దొరి హరికృష్ణ గౌడ్, గోకారపు సుధీర్,దేవేందర్,రాజిరెడ్డి,రమేష్ వర్మ, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# నీట్ 'మాఫియా' కోరల్లో పేదల వైద్య కల!

* **వాట్సాప్ వేదికగా ప్రశ్నపత్రాల విక్రయం.. అంగడి సరుకుగా జాతీయ పరీక్ష**
* **TSTCA అధ్యక్షులు సంతోష్ కుమార్ ఆగ్రహం: 'ప్రభుత్వానిది పర్యవేక్షణా.. పలాయనమా?'**

హైదరాబాద్, మే 12 (భారతశక్తి): దేశవ్యాప్తంగా లక్షలాది మంది సామాన్య, మధ్యతరగతి విద్యార్థుల వైద్య విద్య కలలను 'ప్రైవేట్ మాఫియా' నిలువునా ముంచేస్తోంది. ప్రతిష్టాత్మక నీట్ (NEET UG2026) పరీక్షను అక్రమార్కులు అంగడి సరుకుగా మార్చేశారు. టెక్నాలజీ అండతో 'వాట్సాప్' గ్రూపుల ద్వారా ప్రశ్నపత్రాలను చేరవేస్తూ కోట్ల రూపాయల దందాకు తెరలేపారు. ఈ వ్యవహారంలో 15 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు, దీని వెనుక భారీ నెట్‌వర్క్ ఉన్నట్లు గుర్తించడం కలకలం రేపుతోంది.

**అర్ధరాత్రి దందా.. అరకోటి బేరం!**

పరీక్ష నిర్వహణలో ఎన్ని 'జాగ్రత్తలు' తీసుకున్నా అక్రమార్కులు పైచేయి సాధిస్తూనే ఉన్నారు. ప్రైవేట్ మాఫియా పేరుతో సాగుతున్న ఈ ముఠా, ఒక్కో అభ్యర్థి నుంచి రూ. 60 లక్షల వరకు వసూలు చేసినట్లు సమాచారం. 'ప్రైవేట్ మాఫియా' అనే వాట్సాప్ గ్రూపుల



ద్వారా ప్రశ్నాపత్రాలను సర్క్యులేట్ చేస్తూ, పరీక్షా వ్యవస్థలోని లొసుగులను సొమ్ము చేసుకుంటున్నారు. అరెస్ట్ అయిన వారిలో కీలక సూత్రధారులతో పాటు ఒక వైద్య విద్యార్థి కూడా ఉండటం గమనార్హం.

* **నిగ్గదీసిన సంతోష్ కుమార్: యంత్రాంగం వైఫల్యంపై ధ్వజం**

ఈ కుంభకోణంపై TSTCA అధ్యక్షులు ఎ.సంతోష్ కుమార్ ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు. అధికార యంత్రాంగం వైఫల్యాన్ని ఆయన ఘాటుగా విమర్శించారు:

ఏమైంది ఆ పకడ్బందీ?: "ఏఐ (AI) కెమెరాలు, 5జీ జామర్లు, బహుళ అంచెల భద్రత అని ప్రగల్భాలు పలికిన ఎన్.టి.ఎ (NTA) ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని సమాధానం చెబుతుంది? సాంకేతికత పెరిగింది కేవలం నిఘా కోసమేనా లేక లీకేజీల కోసమా?" అని సంతోష్ కుమార్ ప్రశ్నించారు.

అధికార యంత్రాంగం నిర్లక్ష్యం: ప్రభుత్వ యంత్రాంగం కళ్లు గప్పి ఇంతటి దందా సాగుతుంటే ఇంటెలిజెన్స్ ఏం చేస్తోందని ఆయన ధ్వజమెత్తారు. వ్యవస్థల వైఫల్యం వల్ల రాత్రింబవళ్లు కష్టపడి చదివే ప్రతిభావంతులైన విద్యార్థులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కఠిన చర్యలకు డిమాండ్: "కేవలం 15 మందిని జైలుకు పంపితే ఈ మురికి వదలదు. ఈ మాఫియా వెనుక ఉన్న రాజకీయ, అధికారిక 'పెద్దల' జాతకాలు బయటపెట్టాలి. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడితే సహించేది లేదు. తక్షణమే నిష్పక్షపాత విచారణ జరిపి, విద్యార్థులకు న్యాయం చేయాలి" అని ఆయన డిమాండ్ చేశారు.

**ఆందోళనలో 22 లక్షల కుటుంబాలు**

మరోవైపు ఎన్.టి.ఎ (NTA) ఇప్పటికీ 'అంతా సవ్యమే' అని బుకాయిస్తుండటంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పరీక్షా కేంద్రాల దగ్గర హైటెక్ నిఘా ఉన్నా, పేపర్ ఎలా బయటకు వచ్చిందనేది అంతుచిక్కని ప్రశ్నగా మారింది. దాదాపు 22 లక్షల మంది విద్యార్థుల భవితవ్యం ఇప్పుడు త్రిశంకు స్వర్గంలో పడింది. ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకోకుంటే పరీక్షా వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పోయే ప్రమాదం ఉందని విద్యావేత్తలు హెచ్చరిస్తున్నారు.

## ఇచ్చిన హామీ అమలు చేసిన రఘువర్ధన్ రెడ్డి

* **వేణుగోపాల స్వామి ఆలయానికి రూ.1 లక్షల ఆర్థిక సహాయం**
* **సేవా కార్యక్రమాలను అభినందించిన ఆలయ కమిటీ సభ్యులు**

సిద్దిపేట, మే 12 (భారత శక్తి): మాట నిలబెట్టుకునే నాయకుడిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు గాడిపల్లి రఘువర్ధన్ రెడ్డి మరోసారి గుర్తింపు పొందారు. దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని చెల్లాపూర్ వార్డులో ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ అభివృద్ధి పనుల కోసం ఆయన రూ.1 లక్షల విరాళాన్ని ఆలయ కమిటీకి అందజేశారు. ఇటీవల శ్రీరామ నవమి సందర్భంగా ఆలయాన్ని సందర్శించిన రఘువర్ధన్ రెడ్డి, ఆలయ అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు





నేడు స్వయంగా విరాళాన్ని అందించి తన నిబద్ధతను చాటుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ఆలయాల అభివృద్ధి పట్ల రఘువర్ధన్ రెడ్డి చూపుతున్న చొరవ ప్రశంసనీయమని తెలిపారు. సమాజ సేవతో పాటు ధార్మిక కార్యక్రమాలకు సహకరించడం ఆదర్శనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.